


సమాజ హితం - మా అభిమతం
www.arunaprabha.com

# అరుణ ప్రభ

ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
RNI NO. TEL TEL/2023/89778




రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 04 సంచిక : 180, పేజీలు : 12, వెల రూ. 5/- శనివారం -22 - ఆగష్టు - 2026



## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు అందుకే అనుమతి ఇవ్వలేదు.. విదేశాంగ శాఖ క్లారిటీ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శుక్రవారం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి హోదాకు, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా కార్యక్రమం లేదని భావించడంతో అమెరికా పర్యటనకు రాజకీయ అనుమతి నిరాకరించినట్లు ఎంఈఏ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖుల విదేశీ పర్యటనలకు రాజకీయ అనుమతి ఇచ్చే ముందు వారి కార్యక్రమాలను మంత్రిత్వ శాఖ పరిశీలిస్తుందని జైస్వాల్ చెప్పారు. సంబంధిత పదవికి, పర్యటన ఉద్దేశానికి తగినట్లుగా కార్యక్రమం ఉండాలని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన విషయంలో ఆ ప్రమాణానికి అనుగుణంగా కార్యక్రమం లేదని, అందుకే రాజకీయ అనుమతి ఇవ్వలేదని తెలిపారు. బ్రిటన్ పర్యటనకు మాత్రం అనుమతి ఇచ్చినట్లు గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు. అక్కడి నుంచి అమెరికా వెళ్లి ఆగస్టు 30న హైదరాబాద్ చేరుకోవాల్సి ఉంది. అయితే అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో ఆయన ముందే హైదరాబాద్ చేరుకోనున్నారు. అమెరికా పర్యటనలో ఆయన 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో కలిసి పెట్టుబడిదారులను కలవాల్సి ఉన్నట్లు తెలంగాణ సీఎంవో వెల్లడించింది. ఈ పర్యటనకు రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించడంతో పర్యటనను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని తెలిపింది.

## 'క్యూర్' పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల అర్హత జాబితా విడుదల.. మీ స్టేటస్ ఇలా చెక్ చేసుకోండి

హైదరాబాద్: 'క్యూర్' ఏరియా పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక అర్హుల జాబితాను విడుదల చేసింది. ఈ పథకం కింద మొత్తం 7,340 ఇళ్లను కేటాయించాల్సి ఉండగా, ప్రభుత్వం వద్దకు 60,720 దరఖాస్తులు అందాయి. దరఖాస్తుదారుల ఆస్తులు, వాహనాలు, సొంత ఇల్లు వంటి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు, ప్రాథమికంగా సుమారు 40,000 మందిని అర్హులుగా గుర్తించారు. దరఖాస్తుదారులు తమ స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో సులభంగా తెలుసుకోవచ్చు. దరఖాస్తుదారులు తమ స్టేటస్‌ను చెక్ చేసుకునేందుకు tghb.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలి. అక్కడ అప్లికేషన్ నంబర్, మొబైల్ నంబర్ లేదా ఆధార్ నంబర్ ఆప్షన్‌ను ఎంచుకుని, సంబంధిత వివరాలు ఎంటర్ చేసి సెర్చ్ చేయాలి. దీంతో మీ అప్లికేషన్ నంబర్, పేరు, ప్రాజెక్ట్ లొకాలిటీ, స్టేటస్ వంటి వివరాలు కనిపిస్తాయి. ఒకవేళ మీ స్టేటస్ 'అనర్హులు' అని చూపిస్తే, దాని పక్కనే ఉన్న 'రెయిజ్ క్లెయిమ్' ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఎందుకు అనర్హులుగా ప్రకటించారో కారణం అక్కడ కనిపిస్తుంది. ఆ కారణం సరైంది కాదని భావిస్తే, అక్కడే మీ అభ్యంతరాన్ని తెలిపి, దానికి సంబంధించిన ఆధారాలను అప్‌లోడ్ చేయవచ్చు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లను ఆగస్టు 23వ తేదీ సాయంత్రం లోపు సమర్పించాలి. తుది అర్హుల జాబితాను ఆగస్టు 25న ప్రకటించి, ఆగస్టు 27 నుంచి 30 వరకు లాటరీ ద్వారా ఇళ్లను కేటాయిస్తారు. ఏవైనా సందేహాలుంటే 040-24603572 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని అధికారులు తెలిపారు.


## ఈనెల 29 నుంచి సీడ్ యాక్సెస్ రోడ్డు మూడో దశ పనులు: నారాయణ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. కీలకమైన సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులపై మంత్రి నారాయణ ప్రకటన చేశారు. ఈ నెల 29వ తేదీన మూడో దశ పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. గుంటూరు జిల్లా తుళ్లూరులోని వందల ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ బాలకోటేశ్వర స్వామి ఆలయాల పునఃప్రతిష్ఠ మహోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో రాజధాని రైతులు అమరావతి పరిరక్షణ కోసం చేపట్టిన 'న్యాయస్థానం టు దేవస్థానం' పాదయాత్ర ఇదే తుళ్లూరు ఆలయం నుంచే ప్రారంభమై విజయవంతమైందని మంత్రి గుర్తుచేశారు. రైతుల త్యాగాల పునాదులపైనే అమరావతి మళ్లీ పునర్నిర్మాణం అవుతోందన్నారు. రాజధాని నిర్మాణంలో భాగమైన ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ పనులపై ప్రస్తుతం ప్రధానంగా దృష్టి సారించామని, ఆ తర్వాత విమానాశ్రయం నిర్మాణ అంశంపై తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అమరావతి పరిపాలనా నగరంలో టవర్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తూ ప్రతినెలా ఒక్కో టవర్ నిర్మాణాన్ని పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. అలాగే, రాజధాని రైతుల రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధి పనులకు సంబంధించి ఈ నెల 27న టెండర్లు ఓపెన్ చేస్తున్నామని, ప్రక్రియ పూర్తి కాగానే క్షేత్రస్థాయిలో పనులు వేగంగా మొదలుపెడతామని మంత్రి స్పష్టం చేశారు.

## దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ.. కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా సమీక్ష

ఢిల్లీ: దేశంలో స్వైన్ ఫ్లూ (హెచ్1ఎన్1) కేసులు నమోదవుతున్న నేపథ్యంలో, జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలు పటిష్ఠంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఢిల్లీతో పాటు ఇతర ప్రధాన ప్రాంతాల్లోని ఆసుపత్రులలో బెడ్ల లభ్యత, ఐసోలేషన్ వార్డుల ఏర్పాటుతో పాటు అవసరమైన మందులు, టీకాల లభ్యతపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, హెల్త్ సెక్రటరీలతో కూడిన బృందానికి నిరంతరం కేసులను పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ముందస్తుగా గుర్తించడం, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం.. ప్రజల్లో పరిశుభ్రత, అవగాహన పెంపొందించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలు, మారుమూల జిల్లాల్లో కూడా అవసరమైన ఫ్లూ నిరోధక మందుల కొరత లేకుండా చూడాలని అన్ని రాష్ట్రాల ఆరోగ్య శాఖలను కోరారు.

## ప్రణయ్ తేజ్ ఘటన నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నాను: నారా లోకేశ్



అమరావతి: పాఠశాల విద్యార్థి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, క్రమశిక్షణ పేరుతో చిన్నారులపై హింసకు పాల్పడటాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. "ఒక తండ్రిగా, విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్‌కు జరిగిన ఘటన గురించి నేను ఇంకా తేరుకోలేకపోతున్నాను. అతని తల్లిదండ్రులు అనుభవిస్తున్న బాధను ఊహించుకోలేను. మన పాఠశాలల్లో శారీరక దండనలకు ఏమాత్రం చోటు లేదు. క్రమశిక్షణ పేరుతో ఏ బిడ్డపైనా హింస జరగకూడదు" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ దురదృష్టకర ఘటనపై ఇప్పటికే పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ తీవ్రమైన దుఃఖ సమయంలో ప్రణయ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇండియా టుడేలో ప్రచురితమైన కథనాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ లోకేశ్ ఈ విధంగా స్పందించారు. మంత్రి ఆదేశాలతో విద్యాశాఖ అధికారులు ఈ ఘటనపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## ఎమ్మెల్యేలకు ఫ్రీగా కార్లు ఇస్తామన్న సీఎం విజయ్.. వద్దన్న ఉదయనిధి స్టాలిన్



తమిళనాడు: తమిళనాడులో అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే మధ్య వాహనాల కేటాయింపు వ్యవహారం రాజకీయ దుమారానికి దారితీసింది. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలందరికీ ప్రభుత్వ ఖర్చుతో కార్లు అందజేస్తామని ముఖ్యమంత్రి విజయ్ చేసిన ప్రకటనను డీఎంకే తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ ప్రతిపాదనను తమ పార్టీ తిరస్కరిస్తున్నట్లు ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి విజయ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 234 మంది ఎమ్మెల్యేలకు నియోజకవర్గ పనుల నిమిత్తం ప్రభుత్వ వాహనాలు సమకూర్చుతామని ప్రకటించారు. వీటితో పాటు డ్రైవర్, ఇంధనం, నిర్వహణ ఖర్చుల కోసం నెలకు రూ. 75,000 అలవెన్స్ కూడా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆర్థిక నేపథ్యం లేని కొత్త ఎమ్మెల్యేలకు ఇది ఎంతో ఊరటనిస్తుందని, పారదర్శకమైన, అవినీతిరహిత పాలనకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం పేర్కొంది. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై డీఎంకే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్రం అప్పుల్లో ఉందని పదేపదే చెబుతున్న టీవీకే ప్రభుత్వం, ఇప్పుడు ఎమ్మెల్యేలకు కార్లు పంపిణీ చేయడమేమిటని ఉదయనిధి స్టాలిన్ ప్రశ్నించారు. తమ పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు ఈ కార్లను తీసుకోబోరని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల ఎన్నికల అఫిడవిట్లను పరిశీలించి, సొంత వాహనాలు లేని వారికి మాత్రమే ఈ సౌకర్యం కల్పించాలని ఆయన సూచించారు. డీఎంకే విమర్శలపై మంత్రి ఆధవ్ అర్జున ఘాటుగా స్పందించారు. ఈ పథకం కింద సొంతంగా కారు లేని ఎమ్మెల్యేలకు మాత్రమే వాహనాలు కేటాయిస్తామని ఆయన స్పష్టతనిచ్చారు. ఇది విలాసం కాదని, ప్రజాసేవకు అవసరమైన కనీస సదుపాయమని వ్యాఖ్యానించారు. అనేక బంగ్లాలు ఉన్నప్పటికీ ఉదయనిధి స్టాలిన్ ప్రభుత్వ క్వార్టర్స్‌లో ఎందుకు నివసిస్తున్నారని ఆయన నిలదీశారు. ముఖ్యంగా చిన్న పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలకు ఈ వాహనాలు ఎంతో అవసరమని ప్రభుత్వం తన నిర్ణయాన్ని సమర్థించుకుంది.

## పోలీస్ స్టేషన్ ముందు రాహుల్ గాంధీ ధర్నా.. పెల్లెట్ గన్ బాధితుడితో కలిసి ఎఫ్ఐఆర్ కోసం డిమాండ్

ఢిల్లీ: పెల్లెట్ గన్ గాయాల వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం ఢిల్లీలో ఆందోళనకు దిగారు. జులై 20న జరిగిన జెన్-జీ విద్యార్థుల నిరసనల్లో పెల్లెట్ గన్ గాయాలయ్యాయని ఆరోపిస్తున్న సాహిల్ లోచాబ్‌ను వెంటబెట్టుకుని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అనంతరం సీనియర్ పోలీస్ అధికారి కార్యాలయం బయట బాధితుడితో కలిసి ధర్నాకు కూర్చున్నారు. జులై 20న పరీక్షల పేపర్ లీక్‌లకు నిరసనగా వందలాది మంది విద్యార్థులు పార్లమెంట్ వైపు మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. 'ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్' (ఆర్ఏఎఫ్) సిబ్బంది పెల్లెట్ గన్స్ ఉపయోగించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ ఘటనలో గాయపడినట్లు పలువురు నిరసనకారులు చెప్పడంతో పాటు వైద్య నివేదికలు కూడా ఉన్నాయని కాంగ్రెస్ పేర్కొంది. అయితే జులై 20న పెల్లెట్ గన్స్ ఉపయోగించలేదని ఢిల్లీ పోలీసులు పలుసార్లు తెలిపారు. ఈ అంశంపై సీఆర్‌పీఎఫ్ మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు. మరోవైపు, గాయపడిన నిరసనకారుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు పెల్లెట్ గన్స్ వాడలేదన్న వాదనపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని కాంగ్రెస్ పేర్కొంది.

## సౌదీపై హౌతీల డ్రోన్ దాడులు.. ఎయిర్‌పోర్ట్, చమురు కేంద్రం టార్గెట్

ఢిల్లీ: సౌదీ అరేబియాలోని దక్షిణ నజ్రాన్ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకుని రెండు డ్రోన్ దాడులు నిర్వహించినట్లు యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు గురువారం ప్రకటించారు. ఈ దాడుల్లో నజ్రాన్ విమానాశ్రయం, ప్రభుత్వరంగ చమురు సంస్థ అరామ్కోకు చెందిన ఒక కేంద్రాన్ని టార్గెట్ చేశామని తెలిపారు. హౌతీ సైనిక ప్రతినిధి యాహ్యా సరీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ఈ విషయాన్ని వెల్లడించారు. నజ్రాన్ ఎయిర్‌పోర్ట్‌లోని ఒక సున్నితమైన లక్ష్యంతో పాటు, అరామ్‌కో కేంద్రాన్ని డ్రోన్లతో విజయవంతంగా ఛేదించామని పేర్కొన్నారు. అయితే, ఈ దాడుల వల్ల జరిగిన నష్టం లేదా ప్రాణనష్టం వివరాలను ఆయన వెల్లడించలేదు. తమ అధీనంలోని సాదా ప్రావిన్స్ గగనతలంలోకి సౌదీ డ్రోన్లు చొరబడినందుకు ప్రతీకారంగానే ఈ దాడులు చేసినట్లు హౌతీలు వివరించారు. హౌతీల ప్రకటనపై సౌదీ అధికారులు గానీ, అరామ్కో సంస్థ గానీ ఇప్పటివరకు స్పందించలేదు. మరోవైపు, గత 24 గంటల్లో హౌతీ స్థావరాలపై 81 సైనిక చర్యలు చేపట్టినట్లు యెమెన్ ప్రభుత్వ దళాలు ప్రకటించాయి. ఈ దాడుల్లో పలువురు హౌతీ సభ్యులు, కమాండర్లు మరణించారని లేదా గాయపడ్డారని ప్రభుత్వ దళాల ప్రతినిధి తెలిపారు. 2014 నుంచి యెమెన్‌లో అంతర్యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. హౌతీలు రాజధాని సనాతో సహా ఉత్తర యెమెన్‌ను ఆక్రమించడంతో, 2015లో యెమెన్ ప్రభుత్వానికి మద్దతుగా సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు రంగంలోకి దిగాయి. ఇటీవలి కాలంలో ఇరువర్గాల మధ్య దాడులు, ప్రతిదాడులతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి.

## కీలక జలమార్గాలపై త్వరలో పూర్తి నియంత్రణ సాధిస్తాం.. ట్రంప్ సంచలన ప్రకటన

ఢిల్లీ: ఇరాన్‌కు చెందిన కీలక జలమార్గాలపై అమెరికా ఇప్పటికే గణనీయమైన నియంత్రణ సాధించిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. త్వరలో పూర్తి నియంత్రణ తమ చేతికి వస్తుందని అన్నారు. అదే సమయంలో ఇరాన్ అణ్వాయుధాన్ని తయారు చేయనివ్వబోమని మరోసారి స్పష్టం చేశారు. మాజీ వ్యక్తిగత న్యాయవాది మైఖేల్ కోహెన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏ జలమార్గాల గురించి మాట్లాడుతున్నారన్నది మాత్రం ఆయన స్పష్టంగా చెప్పలేదు. ఇరాన్‌పై సైనిక చర్యల కారణంగా అమెరికన్లకు పెట్రోల్, ఇంధన ధరలు కొంత పెరగవచ్చని కూడా అంగీకరించారు. అయినా ఇరాన్‌ను అణ్వాయుధం తయారు చేయకుండా అడ్డుకోవడం మరింత ముఖ్యమని చెప్పారు. ఇరాన్ నౌకాదళం, వైమానిక దళం తీవ్రంగా బలహీనపడ్డాయని ట్రంప్ పేర్కొన్నారు. అక్కడి కీలక నాయకులు కూడా లేకపోవడంతో చర్చల ద్వారా ఒప్పందం కుదుర్చుకోవడం కష్టంగా మారిందన్నారు. ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల తయారీ సామర్థ్యం భారీగా దెబ్బతిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ఒత్తిడి ఉందన్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, కరెన్సీ విలువ పడిపోవడం వంటి అంశాలను ప్రస్తావించారు. ఇరాన్ అణ్వాయుధం తయారుచేసే దశకు కేవలం రెండు వారాల దూరంలో ఉందని తమకు సమాచారం ఉందని ట్రంప్ చెప్పారు. అందుకే ఇరాన్ అణు కేంద్రాలపై బీ-2 బాంబర్లతో దాడి చేశామని తెలిపారు. ప్రతి బాంబు లక్ష్యాన్ని ఛేదించిందని పేర్కొన్నారు. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉంటే ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియా దేశాలకు భారీ ముప్పు ఉండేదని ట్రంప్ అన్నారు. ఇజ్రాయెల్ భద్రతలో తన పాత్ర కీలకమని కూడా వ్యాఖ్యానించారు.

## కామెరూన్ సరిహద్దులో ఘోరం.. కుప్పకూలిన బంగారు గని, 100 మందికి పైగా మృతి!



ఢిల్లీ: ఆఫ్రికాలో పెను విషాదం చోటుచేసుకుంది. కామెరూన్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ (సీఏఆర్) సరిహద్దులో ఉన్న ఓ బంగారు గని కుప్పకూలడంతో 100 మందికి పైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో జంబోయే గ్రామంలో ఈ ఘోర దుర్ఘటన జరిగినట్లు అధికారులు వెల్లడించారు. కామెరూన్ ఈస్ట్ రీజియన్ గవర్నర్ గ్రెగోయిర్ వోంగో మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన గని సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ భూభాగంలో ఉందని తెలిపారు. ఈ ఘటనలో సుమారు ముగ్గురి నుంచి ఐదుగురు కామెరూన్ జాతీయులు మరణించి ఉంటారని అంచనా వేశారు. బాధితులను రక్షించేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. అయితే, కామెరూన్ ప్రభుత్వ మీడియా సంస్థ సీఆర్‌టీవీ మాత్రం మృతుల సంఖ్య 100 దాటిందని పేర్కొంది. ఇతర స్థానిక మీడియా సంస్థల కథనాల ప్రకారం, ఇప్పటికే శిథిలాల నుంచి 107 మృతదేహాలను వెలికితీశారు. ఈ నేపథ్యంలో, ప్రమాద స్థలాన్ని సందర్శించిన సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ గనులు, భూగర్భ శాఖ మంత్రి రుఫిన్ బెనామ్-బెల్టొంగో అధికారిక ప్రకటన చేశారు. ఈ దుర్ఘటనలో మొత్తం 49 మంది మరణించినట్లు ఆయన ధ్రువీకరించారు. మృతుల్లో 34 మంది సీఏఆర్ జాతీయులు, 13 మంది కామెరూన్ వాసులు, ఇద్దరు చాద్ దేశస్థులు ఉన్నారని మంత్రి వివరించారు. కార్మికుల క్రమశిక్షణారాహిత్యం కూడా ప్రమాదానికి ఒక కారణమని కొందరు అధికారులు తన దృష్టికి తెచ్చారని ఆయన పేర్కొన్నారు. తక్షణమే గని కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రమాదంతో స్థానిక సమాజం తీవ్ర దిగ్భ్రాంతికి గురైందని, కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయని సమీప నివాసి ఒరిజెన్ డోక్నా ఆవేదన వ్యక్తం చేశారు. శిథిలాల కింద ఇంకా ఎవరైనా చిక్కుకుని ఉండవచ్చనే అనుమానంతో సహాయక బృందాలు గాలింపు చర్యలను కొనసాగిస్తున్నాయి. ఆఫ్రికాలో గనుల భద్రతపై ఆందోళనలు పెరుగుతున్న తరుణంలో ఈ ప్రమాదం జరిగింది. కాగా, గత జులైలో కెన్యాలోని నరోక్ కౌంటీలో ఓ బంగారు గని కూలి ఐదుగురు కార్మికులు మరణించారు.

## పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవు

మొదటి పేజి తరువాయి



పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఏమాత్రం సహించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఢిల్లీ పర్యటన నుంచే ముఖ్య నేతలకు ఆయన గట్టి హెచ్చరికలు పంపినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మూడు రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పరకాలలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తద్వారా రేవూరి అభ్యర్థిత్వాన్ని దాదాపు ఖరారు చేస్తూ స్పష్టమైన సంకేతాలిచ్చారు. అయితే, ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేసేలా.. ఆ మరుసటి రోజే మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ పరకాల నియోజకవర్గంలో సభ నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా, వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి తానే పోటీ చేస్తానని ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. సీఎం పర్యటనకు స్థానిక మంత్రిగా ఉన్న కొండా సురేఖ గైర్హాజరు కావడం, ఆ వెంటనే ఆమె కుమార్తె ఈ వ్యాఖ్యలు చేయడం ఒక ప్రణాళిక ప్రకారమే జరిగిందని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఈ పరిణామాలపై ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్.. అక్కడే కొందరు ముఖ్య నేతల వద్ద తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మరికొందరు సీనియర్ మంత్రులతో ఫోన్‌లో మాట్లాడి, ఈ వ్యవహారంపై సీరియస్‌గా ఉన్నట్లు చెప్పారని సమాచారం. సీఎం ఆదేశాల మేరకు పీసీసీ క్రమశిక్షణా కమిటీ వెంటనే రంగంలోకి దిగింది. మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కుమార్తె చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలని కోరింది. అయితే, "కుమార్తె చేసిన వ్యాఖ్యలకు నేనెలా బాధ్యురాలిని అవుతాను?" అని మంత్రి సురేఖ సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఈ విషయంపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పందిస్తూ.. "సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఎవరికి వారు పోటీ చేస్తామని ప్రకటించుకోవడం సరికాదు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవు. మంత్రి సురేఖ వివరణను పరిశీలించాక తదుపరి చర్యలపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది" అని స్పష్టం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

మొదటి పేజి తరువాయి



ఆ వ్యూహం ఆ ఎన్నికలకే పరిమితం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాంతాల వారీగా అక్కడి రాజకీయ, సామాజిక పరిస్థితులను బట్టి వ్యూహాలు ఉంటాయి. అందుకు తగ్గట్టు స్థానిక ఎన్నికల్లో జనసేన ప్రభావశీలంగా, మెరుగైన స్థాయిలో నిలబడుతుంది' అని ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకే పరిమితం కాకుండా వారి ప్రాంతాల్లో జనసేన బలాబలాలను బేరీజు వేసుకుని పోటీ చేసేందుకు తగిన స్థానాలను గుర్తించి పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. శాసనసభ ప్రాంగణంలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో పవన్‌కల్యాణ్ అధ్యక్షతన జనసేన శాసనసభాపక్ష సమావేశం జరిగింది. మున్సిపల్, పంచాయతీరాజ్ ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. 'స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున అనుసరించాల్సిన విధివిధానాల రూపకల్పన, క్షేత్రస్థాయిలోని పార్టీ శ్రేణుల ఆలోచనలను ముందుకు తీసుకెళ్లేందుకు 9-11 మంది ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులతో ప్రత్యేక కమిటీ నియమిస్తాం' అని అన్నారు. ప్రజాప్రతినిధులు చెప్పిన అంశాలు నోట్ చేసుకున్న పవన్‌కల్యాణ్ ఎన్నికల సంసిద్ధతపై వారికి దిశా నిర్దేశం చేశారు. దాడులకు ఎదురొడ్డిన వారి స్ఫూర్తికి విలువ ఇచ్చేలా నిలబడతాం..: 'జనసైనికులు, వీర మహిళల పోరాట స్ఫూర్తిని కొనసాగించేలా, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నాటి పాలకులు ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను నామినేషన్ కూడా వేయనివ్వకుండా అడ్డుకున్నారు. జనసేన నాయకులు ఆ దాడులు, ఒత్తిళ్లకు ఎదురొడ్డి ధైర్యంగా నిలబడి పోటీ చేశారు. వారి స్ఫూర్తికి విలువ ఇచ్చేలా ఈసారి జనసేన నిలబడుతుంది. రాబోయే స్థానిక ఎన్నికల్లో జనసేన ఎంత బలంగా నిలబడితే అంత మెరుగైన ఫలితం ఉంటుంది. 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన శ్రేణులు ధైర్యంగా నిలబడ్డాయి. ఆ స్ఫూర్తి 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి దోహదపడింది' అని పవన్‌కల్యాణ్ అన్నారు. కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు కూటమి ధర్మానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు: 'జనసేన పార్టీ ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు కూటమి ధర్మానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. దీనివల్ల పార్టీ శ్రేణుల్లో అసహనం నెలకొంది' అని పలువురు ఎమ్మెల్యేలు అధినేత దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశాలు తన దృష్టికి వచ్చాయని.. పార్టీ శ్రేణుల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామని పవన్‌కల్యాణ్ అన్నారు. రాజకీయంగా వారిని బలోపేతం చేసేలా ముందుకు వెళ్దామని, వారికి మెరుగైన అవకాశాలు కల్పిద్దామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఏపీ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్‌నాగబాబు, రాజ్యసభ సభ్యుడు లింగమనేని రమేష్, ప్రభుత్వ విప్‌లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## కబ్జాకోరులకు మల్కాజ్‌గిరి మహిళా సీపీ షాక్.. వృద్ధురాలికి దక్కిన రూ.40 కోట్ల భూమి!



హైదరాబాద్: హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో 80 ఏళ్ల ఓ వృద్ధురాలు భూకబ్జాదారుల చెర నుంచి తన రూ. 40 కోట్ల విలువైన ఆస్తిని దక్కించుకున్నారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ (సీపీ) సుమతి చొరవతో ఆమెకు సకాలంలో న్యాయం చేకూరింది. రాజకీయ ఒత్తిళ్లను సైతం లెక్కచేయకుండా నిందితులపై కఠినంగా వ్యవహరించి, వృద్ధురాలికి బాసటగా నిలిచిన సీపీపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. మల్కాజ్‌గిరి ప్రాంతానికి చెందిన సదరు మహిళకు సుమారు రూ. 40 కోట్ల విలువైన ఖాళీ స్థలం ఉంది. దశాబ్దాలుగా ఆ భూమి ఆమె స్వాధీనంలోనే ఉన్నప్పటికీ, ఇటీవల కొందరు భూకబ్జాదారులు ఆ ఆస్తిపై కన్నేశారు. అక్రమంగా స్థలంలోకి చొరబడి, అది తమదేనంటూ సదరు వృద్ధురాలిని భయభ్రాంతులకు గురిచేశారు. ఈ క్రమంలో బాధిత మహిళ ధైర్యంతో మల్కాజ్‌గిరి సీపీ సుమతిని ఆశ్రయించారు. తన భూమికి సంబంధించిన అన్ని దస్తావేజులను సమర్పించి, న్యాయం చేయాలని ఆమెను అభ్యర్థించారు. వృద్ధురాలి ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన సీపీ సుమతి, సమగ్ర విచారణకు ఆదేశించారు. రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, ఆ భూమి బాధితురాలిదేనని ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే, ఈ వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధుల ద్వారా కబ్జాదారులు ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. అయినప్పటికీ సీపీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా, ఆ స్థలం తమదేనని వాదిస్తున్న వారిని పిలిపించి ఆధారాలు సమర్పించాలని ఆదేశించారు. వారు సరైన పత్రాలను చూపలేకపోవడంతో, ఆ భూమి వృద్ధురాలిదేనని అధికారులు తుది నిర్ధారణకు వచ్చారు. కోట్లాది రూపాయల విలువైన తన ఆస్తి తిరిగి దక్కడంతో ఆ వృద్ధురాలు హర్షం వ్యక్తం చేశారు. సీపీ సుమతి ప్రదర్శించిన చొరవను, వృత్తిపరమైన నిబద్ధతను స్థానికులు కొనియాడుతున్నారు. భూకబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## యువతే టార్గెట్.. రాహుల్ గాంధీ రాజకీయ వ్యూహంలో కొత్త మార్పు!



ఢిల్లీ: పెద్ద సభలు.. భారీ ప్రసంగాలు.. రాజకీయ నినాదాలు. ఇలాంటి సంప్రదాయ ప్రచారానికి భిన్నంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పుడు యువతతో నేరుగా మాట్లాడుతున్నారు. ముఖ్యంగా జనరేషన్-జెడ్ (జెన్-జీ), యువతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారితో ముఖాముఖి చర్చిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ అదే తరహా సంభాషణకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

విద్యార్థుల సమస్యల నుంచి..

యువతను చేరుకునే ఈ ప్రయత్నం 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంతో మరింత ఊపందుకుంది. పోటీ పరీక్షల ఒత్తిడి, పేపర్ లీకులు, విద్యా వ్యవస్థలో జాప్యం వంటి సమస్యలపై ఇందులో చర్చలు జరిగాయి. కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్ వంటి కేంద్రాల్లో మొదలైన ఈ కార్యక్రమం క్రమంగా విస్తరించింది.

యువతులపై ప్రత్యేక దృష్టి

ఇటీవల పూణెలో జరిగిన కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ యువతుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. కెరీర్‌లో ఎదురయ్యే అడ్డంకులు, భద్రత, ఉద్యోగ ప్రదేశాల్లో పరిస్థితులు, కుటుంబం, సమాజం విధించే ఆంక్షలపై వారితో మాట్లాడారు.

సమాజం తమను ఎలా చూస్తోంది? భయాన్ని ఎలా ఉపయోగిస్తున్నారు? ఎలాంటి హింసను ఎదుర్కొంటున్నారు? అది ఎక్కడ జరుగుతోంది? వంటి అంశాలపై యువతులు తమ అనుభవాలను పంచుకోవాలని రాహుల్ కోరారు.

వ్యక్తిగత అనుభవాలే చర్చకు బాట

మహిళా సహచరులు పంచుకున్న వ్యక్తిగత అనుభవాలను కూడా రాహుల్ గాంధీ చర్చకు తీసుకొచ్చారు. శ్రద్ధ పేరుతో నియంత్రణ, చిన్న వయసులో పెళ్లి, పితృస్వామ్య భావజాలం, నైతిక పోలిసింగ్, భద్రత, వైద్య సదుపాయాల కొరత, వ్యక్తిగత నిర్ణయాలపై ఆంక్షల వంటి అంశాలు చర్చకు వచ్చాయి.

సోషల్ మీడియాలో కొత్త పంథా

డిజిటల్ వేదికల్లోనూ ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశ్నలు-సమాధానాలు, రీల్స్ వంటి సులభమైన ఫార్మాట్లతో యువతను చేరుకుంటున్నారు. గిగ్ ఎకానమీలో ఉద్యోగ భద్రత, మానసిక ఆరోగ్యం వంటి ఆధునిక సమస్యలపై మాట్లాడుతున్నారు. రాహుల్ గాంధీ వ్యూహంలో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అన్నారు. భారీ ప్రసంగాల నుంచి నేరుగా సంభాషణ వైపు ఆయన అడుగులు వేస్తున్నారు. యువత ఏం ఆలోచిస్తోంది? ఏ సమస్యలను ఎదుర్కొంటోంది? తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయ సంభాషణను ఏకపక్ష ప్రసంగం నుంచి రెండు వైపుల చర్చగా మార్చడమే ఈ వ్యూహం లక్ష్యంగా కనిపిస్తోంది.






సమాజ హితం – మా అభిమతం

www.arunaprabha.com

# అరుణ ప్రభ

ARUNAPRABHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

RNI NO. TEL TEL/2023/89778








రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 04 సంచిక : 180, పేజిలు : 12, వెల రూ. 5/- శనివారం -22 - ఆగష్టు - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD CHITTOR, VISHAKAPATANAM, SRIKAKULAM, ELLURU, ONGOL, VIJAYAWADA, SPSR NELLORE, PRAKASHM, GUNTUR, KURNOOL, KADAPA


## పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా

# క్రమశిక్షణ చర్యలు తప్పవు

### కొండా ఫ్యామిలీపై రేవంత్ రెడ్డి సీరియస్.. చర్యలు తప్పవని హెచ్చరిక!

- ★ క్రమశిక్షణ ఉల్లంఘనగా పరిగణించిన కాంగ్రెస్ అధిష్ఠానం
- ★ కఠిన చర్యలు తప్పవని పార్టీ ముఖ్య నేతలకు స్పష్టం చేసిన సీఎం
- ★ మంత్రి సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన పీసీసీ
- ★ సీఎంపై విమర్శలు చేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని గట్టి సంకేతాలు



హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఏమాత్రం సహించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఢిల్లీ పర్యటన నుంచే ముఖ్య నేతలకు ఆయన గట్టి హెచ్చరికలు పంపినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మూడు రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పరకాలలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. మిగతా 2 లో



### 'క్యూర్' పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల అర్హత జాబితా విడుదల.. మీ స్టేటస్ ఇలా చెక్ చేసుకోండి

- క్యూర్ ఇందిరమ్మ ఇళ్ల ప్రాథమిక అర్హుల జాబితా విడుదల
- మొత్తం 7,340 ఇళ్లకు 60,720 దరఖాస్తులు
- అర్హత, అనర్హత స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో చూసుకునే వీలు
- అభ్యంతరాల స్వీకరణకు ఆగస్టు 23 సాయంత్రం వరకు గడువు

### కీలక జలమార్గాలపై త్వరలో పూర్తి నియంత్రణ సాధిస్తాం.. ట్రంప్ సంచలన ప్రకటన



- ఇరాన్‌కు అణ్వాయుధం దక్కనివ్వబోమని స్పష్టీకరణ
- యుద్ధ ప్రభావంతో ఇంధన ధరలు పెరగవచ్చని అంగీకారం
- ఇరాన్ నౌకా, వైమానిక శక్తి బలహీనపడిందని వ్యాఖ్య




### సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు అందుకే అనుమతి ఇవ్వలేదు.. విదేశాంగ శాఖ క్లారిటీ

- రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు ఎంఈఏ అనుమతి నిరాకరణ
- పర్యటన కార్యక్రమం పోదాకు, ఉద్దేశానికి తగినట్లు లేదని కేంద్రం స్పష్టీకరణ
- విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి
- అమెరికా పర్యటనను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని సీఎంవో ప్రకటన

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో విదేశీ వ్యవహారాల



### ప్రణయ్ తేజ్ ఘటన నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నాను: నారా లోకేశ్

- విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర ఆవేదన
- ఒక తండ్రిగా ఆ తల్లిదండ్రుల బాధను ఊహించలేకపోతున్నానని వ్యాఖ్య
- పాఠశాలల్లో శారీరక దండనలకు చోటులేదని స్పష్టీకరణ
- ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం

అమరావతి: పాఠశాల విద్యార్థి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి,

### పోలీస్ స్టేషన్ ముందు రాహుల్ గాంధీ ధర్నా..

## పెల్లెట్ గన్ బాధితుడితో కలిసి ఎఫ్ఐఆర్ కోసం డిమాండ్



- పెల్లెట్ గన్ బాధితుడితో పోలీస్ స్టేషన్‌కు రాహుల్ గాంధీ
- ఎఫ్ఐఆర్ కోసం సీనియర్ పోలీస్ అధికారి కార్యాలయం ముందు ధర్నా
- జులై 20 నిరసనల్లో పెల్లెట్లు తగిలాయని యువకుడి ఆరోపణ
- పెల్లెట్ గన్స్ వాడలేదని ఢిల్లీ పోలీసుల వాదన

## స్థానిక సంస్థల ఎన్నికలకు

# సన్నద్ధం కావాలి

### స్థానిక ఎన్నికల్లో భిన్నమైన వ్యూహంతో.. అనుసరించాల్సిన విధివిధానాల రూపకల్పనకు కమిటీ

- ★ మెరుగైన స్థాయిలో జనసేన పోటీ
- ★ తగిన స్థానాలను ఎమ్మెల్యేలు గుర్తించాలి
- ★ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాంతాల వారీగా అక్కడి రాజకీయ, సామాజిక పరిస్థితులను బట్టి వ్యూహాలు ఉంటాయి



అమరావతి: 'వైకాపా దాష్టీక పాలనకు చరమగీతం పాడాలనే సంకల్పంతోనే గత శాసనసభ ఎన్నికల్లో జనసేన పార్టీ 21 స్థానాలకే పరిమితమై పోటీ చేసింది. ఆ వ్యూహం ఆ ఎన్నికలకే పరిమితం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాంతాల వారీగా అక్కడి రాజకీయ, సామాజిక పరిస్థితులను బట్టి మిగతా 2 లో



### ఈనెల 29 నుంచి సీడ్ యాక్సెస్ రోడ్డు మూడో దశ పనులు: నారాయణ

- ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ పనులపై దృష్టి సారించామన్న నారాయణ
- ఆ తర్వాత విమానాశ్రయం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడి
- ఇకపై ప్రతినెలా ఒక టవర్ పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించామన్న మంత్రి

### సౌదీపై హౌతీల డ్రోన్ దాడులు.. ఎయిర్‌పోర్ట్, చమురు కేంద్రం టార్గెట్



- సౌదీలోని నజ్రాన్ ఎయిర్‌పోర్ట్, చమురు కేంద్రంపై డ్రోన్ దాడులు
- తామే ఈ దాడులు చేశామని ప్రకటించిన యెమెన్ హౌతీ గ్రూప్

## దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ.. కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా సమీక్ష

### జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై నడ్డా సమీక్ష

- నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలను సమీక్షించిన నడ్డా
- వ్యాధి లక్షణాలున్నవారిని ముందస్తుగా గుర్తించడం కీలకమన్న కేంద్ర మంత్రి



ఢిల్లీ: దేశంలో స్వైన్ ఫ్లూ (ఎ1చీ1) కేసులు నమోదవుతున్న నేపథ్యంలో, జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలు పటిష్ఠంగా మిగతా 2 లో



### కామెరూన్ సరిహద్దులో ఘోరం.. కుప్పకూలిన బంగారు గని, 100 మందికి పైగా మృతి!

- కామెరూన్-సీఏఆర్ సరిహద్దులోని బంగారు గనిలో భారీ ప్రమాదం
- 49 మంది చనిపోయినట్లు సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ ప్రభుత్వం ధ్రువీకరణ
- కార్మికుల క్రమశిక్షణారాహిత్యమే కారణమని మంత్రి వెల్లడి
- శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం కొనసాగుతున్న సహాయక చర్యలు

## ఎమ్మెల్యేలకు ఫ్రీగా కార్లు ఇస్తామన్న సీఎం విజయ్..

### సొంతంగా కారు లేని వారికే ఈ పథకమన్న ప్రభుత్వం

- వద్దన్న ఉదయనిధి స్టాలిన్
- తమిళనాడులో ఎమ్మెల్యేలందరికీ ఉచిత కార్లు ఇస్తామన్న సీఎం విజయ్
- డ్రైవర్, ఇంధనం కోసం నెలకు రూ. 75,000 అలవెన్స్ ప్రకటన
- ప్రభుత్వ ఆఫర్‌ను తిరస్కరించిన ప్రతిపక్ష డీఎంకే



తమిళనాడు: తమిళనాడులో అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే మధ్య వాహనాల కేటాయింపు వ్యవహారం రాజకీయ దుమారానికి దారితీసింది. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలందరికీ ప్రభుత్వ ఖర్చుతో మిగతా 2 లో

## ఎత్తైన ధర్మ ధ్వజాన్ని ప్రతిష్టించడం చారిత్రాత్మకం

ఖిల్లా రామాలయ ఆవరణలో భూమి పూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్....



ఇందూరు: చారిత్రాత్మకమైన ఖిల్లా రామాలయంలో ఎత్తయిన ధర్మ ధ్వజాన్ని ప్రతిష్టించడం చారిత్రాత్మకమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని హిందూ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర కూట రాజులు నిర్మించి, చత్రపతి శివాజీ మహారాజ్ గురువు సమర్ధ రామదాసు అభివృద్ధి చేసిన ఖిల్లా రామాలయంలో 101 అడుగుల ధర్మ ధ్వజాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. ధర్మ కార్యానికి హిందువులంతా ఏకమవ్వాలన్నారు. నగరవాసులందరికీ కనపడేలా ఎత్తైన ధ్వజాన్ని ప్రతిష్టించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గురుప్రసాద్, కార్యదర్శి మారయ్య గౌడ్, మాజీ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా, కోశాధికారి వాసు, గంట లింగం, హిందూ సంస్థల ప్రతినిధులు నరేష్, ప్రవీణ్, సూరి, సంతోష్, సాయిరాం, సాయి, సందీప్, బీజేపీ కార్పొరేటర్లు, వీహెచ్ పీ, భజరంగ్ దళ్, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

## సస్పెన్షన్ ఉత్తర్వుల రద్దు మరియు ప్రాథమిక సభ్యత్వ పునరుద్ధరణ.

1.వరదాబట్టు వేణు రాజ్ (మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)

2.పుంద్ర సాయి కిరణ్ (48వ డివిజన్ మాజీ అధ్యక్షుడు)

3.నరేన్ దీప్ (చింటూ) (మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి)



కిసాన్ న్యాయ్ సత్యాగ్రహ కార్యక్రమంలో జరిగిన క్రమశిక్షణా రాహిత్యం కారణంగా 08/04/2026 న జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులకు సంబంధించి, విషయాన్ని పునఃపరిశీలించి, సమగ్రంగా చర్చించిన మీదట, సస్పెన్షన్ మరియు ప్రాథమిక సభ్యత్వ రద్దు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిర్ణయించింది.వరదాబట్టు వేణు రాజ్, పుంద్ర సాయి కిరణ్, మరియు నరేన్ దీప్ (చింటూ) ల కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం తక్షణమే పునరుద్ధరించబడుతోంది.పైన పేర్కొన్న ముగ్గురు నాయకులతో పార్టీ నాయకులు లేదా కార్యకర్తలు సంబంధాలు కలిగి ఉండకూడదనే నిబంధనలు పూర్తిగా రద్దు చేయబడ్డాయి.సదరు నాయకులు ఇకపై పార్టీ క్రమశిక్షణను కాపాడుతూ, మరియు అధిష్టానం సూచనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించడమైనది. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## వివాహా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ జాలే నరసింహారెడ్డి గారు..!!



నేడు చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీ రావుల లక్ష్మీదేవి వెంకటేశ్వర్లు గార్ల కుమారుడు (ఆంజనేయులు, శైలజ) ల పోలేపల్లి క్రాస్ రోడ్డు లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహా మహోత్సవ కార్యక్రమంలో వారి సతీమణి చందంపేట మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీమతి జాలే ప్రేమలతరెడ్డి గారితో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మన ప్రియతమ నాయకులు గౌరవ శ్రీ జాలే నరసింహారెడ్డి ౣూజూ చైర్మన్ గారు..!!ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, మాజీ సర్పంచ్ అంజయ్య, ఇప్ప తిరుపతి రెడ్డి, బందెల తిరుపతయ్య, వెంకులు, చిన అంజన్ గౌడ్, ఎరుకల అంతయ్య, డీలర్ శంకర్, డీలర్ ఆంజనేయులు, అఖిల్ , శ్రీను, రామస్వామి, సైదులు, మరియు తదితరులు పాల్గొన్నారు..!!

## విద్యార్థుల సామాజిక భాధ్యత దేశ ప్రగతికి కీలకం - కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అపర్ణ




తెలంగాణ యూనివర్సిటీలో చీూా యూనిట్- ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీూా వాలంటీర్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె. అపర్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె. అపర్ణ మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్లో భాగస్వామ్యం కావడం ద్వారా విద్యార్థుల్లో



సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, సేవా భావం పెంపొందుతాయని పేర్కొన్నారు. సమాజ సేవలో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలని, "నాట్ మీ బట్ యు " అనే ఎన్ఎస్ఎస్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా చేరిన విద్యార్థులకు వివిధ సామాజిక అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, సేవా కార్యక్రమాలు, నాయకత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆమె తెలియజేసారు.ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్-- ప్రోగ్రామ్ ఆఫీసర్ జష్ఠ. నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమీర్, అజయ్, అనిల్, లెనిన్ తదితరులు పాల్గొని ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను నిర్వహిశీచారు.ఈ ఎన్రోల్మెంట్ డ్రైవ్ ఆగస్టు 21 నుంచి 23 వరకు కొనసాగుతుందని కావున తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఎన్ఎస్ఎస్లో చేరి సమాజ సేవలో భాగస్వాములు కావాలని ప్రోగ్రాం ఆఫీసర్ నర్సయ్య పేర్కొన్నారు."సేవ చేయండి -- స్ఫూర్తినివ్వండి -- సమాజంపై సానుకూల ప్రభావం చూపండి" అనే సందేశంతో ఈ ఎన్రోల్మెంట్ డ్రైవ్ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రణాళికతో చదివితేనే లక్ష్యాలను సాధిస్తారు -- వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య యం.యాదగిరి



తెలంగాణ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మొదటి సంవత్సర విద్యార్థులకు ఈరోజు నిర్వహించిన ఇండక్షన్ ప్రోగ్రాం కు ముఖ్యఅతిథిగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య యం.యాదగిరి హాజరైనారు. ఈ సందర్భంగా



ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివితే విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలు తప్పకుండా చేరుకుంటారని తెలిపారు. విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవాటుగా అలవర్చుకుంటే తద్వారా మంచి ఫలితాలు సాధించి వారికి, వారి కుటుంబానికి, మరియు దేశానికి దోహదపడగలరని ఆయన పేర్కొన్నారు. తె.యూ. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆరతి మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను మారుతున్న టెక్నాలజీని దృష్టిలో ఉంచుకొని నిర్దేశించుకోవాలని మరియు వాటి సాధనకు శ్రమించాలని హితవుపలికారు. కార్యక్రమంలో బి . టెక్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు మరియు వివిధ విభాగాల అధ్యాపకులు బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

## గోద్రేజ్ యమ్మీస్ వర్షాకాలపు ?100 లోపు ఫ్రోజన్ స్నాక్స్




ఈ సీజన్లో గోద్రేజ్ యమ్మీస్ తన నాలుగు రకాల పాపులర్ ఫ్రోజన్ స్నాక్స్ ను స్విగ్గీలో ?100 లోపు ధరలకే అందిస్తూ, రోజువారీ స్నాకింగ్ను మరింత సులభతరం చేస్తోంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా చికెన్ నగ్గెట్స్ ?99, చీజ్ కార్న్ నగ్గెట్స్ ?89, పొటాటో బైట్స్ ?89 లకే లభిస్తున్నాయి. కేవలం నిమిషాల్లోనే తయారు చేసుకోగలిగే ఈ స్నాక్స్ శ్రేణి, వర్షాకాలపు రోజువారీ సందర్భాలైన- వర్క్-ఫ్రమ్-హోమ్ బ్రేక్స్, ఆఫీస్ స్నాకింగ్, సాయంత్రం చాయ్-టైమ్, హాయిగా మూవీ చూసే సమయాలకు... సౌకర్యాన్ని, తక్కువ ధరను మరియు విభిన్న రుచులను ఒకేచోట అందిస్తుంది.గోద్రేజ్ యమ్మీస్ ౣుజువీ రిపోర్ట్ 2.0' ప్రకారం, 72% మంది భారతీయులు తమ ఫ్రోజన్ స్నాక్స్ ఎంపికలు మూడ్పై ఆధారపడి ఉంటాయని అంగీకరించారు. ఈ పాపులర్ ఫ్రోజన్ స్నాక్స్తో పాటు, స్విగ్గీలో ?100 లోపు లభించే మరిన్ని సులభమైన స్నాక్స్ కేటగిరీలో నూడుల్స్, సూప్స్, పాస్తా వంటి రకాలు కూడా ఉన్నాయి. ఇది, అందుబాటులో ఉండే తక్కువ ధరలు మన రోజువారీ ఆహార ఎంపికలలో ఎంత ముఖ్యమైన భాగంగా మారుతున్నాయో తెలియజేస్తుంది. అమ్మకపు ధరలు ప్లాట్ఫారమ్లో యాక్టివ్గా ఉన్న ప్రమోషనల్ ఆఫర్లను బట్టి ప్రాంతాన్ని అనుసరించి మారవచ్చు.

## కెమెరాతో సమాజానికి అద్దం.. దత్రపు దేవాకు మరో అవార్డు!



ఆగస్టు 21, అరుణ ప్రభ....ఫోటో జర్నలిస్టుగా గత 15 ఏళ్లుగా ఫోటో జర్నలిస్టుగా సేవలందిస్తున్న ఈనాడు జర్నలిస్టు దత్రపు దేవాకు మరో ప్రతిష్ఠాత్మక గౌరవం దక్కింది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం--2026 సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డిపార్ట్మెంట్ ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు అవార్డు అందజేశారు.యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్, కార్యక్రమ కన్వీనర్ డా. చెల్లి జనార్దన్రావు చేతుల మీదుగా దత్రపు దేవా అవార్డును అందుకున్నారు. యూనివర్సిటీ నుంచి ఆయనకు అవార్డు రావడం ఇది రెండోసారి.ప్రజా సమస్యలు, సామాజిక అన్యాయాలను తన కెమెరా ద్వారా వెలుగులోకి తీసుకువస్తూ దత్రపు దేవా ఫోటో జర్నలిజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న ఆయనకు మరోసారి అవార్డు దక్కడంపై జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు అభినందనలు తెలిపారు."

## గొల్లపల్లి బస్టాండ్ సమీపంలోనిఫ్రెండ్లీ సూపర్ మార్కెట్లో చోరీ.



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్. ఆగస్టు 21:ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ సమీపంలో ఉన్న ఫ్రెండ్లీ సూపర్ మార్కెట్లో గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. షాపు షట్టర్ తాళాలను పగలగొట్టి లోపలికి చొరబడిన దొంగలు సబ్బులు, బిస్కెట్లతో పాటు పలు నిత్యావసర వస్తువులను అపహరించినట్లు తెలుస్తోంది. అయితే దొంగతనం చేసిన దొంగలు సబ్బులు, బిస్కెట్లు ఉన్న ఓ చేతి సంచిని షాపు ముందే వదిలిపెట్టి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.షాపులోకి చొరబడిన సమయంలో దొంగలు ఎంతమంది ఉన్నారు? ముందుగా రెక్కీ నిర్వహించి చోరీకి పాల్పడ్డారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చోరీకి ముందు షాపు వద్ద ఉన్న సీసీ కెమెరాను కిందికి వంచడంతో, దుండగులు సీసీ కెమెరాలపై అవగాహన ఉన్నవారే అయి ఉండవచ్చనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.షాపు నిర్వాహకుడు పాతూరి రాజేశ్వర్రెడ్డి గురువారం రాత్రి ఎప్పటిలాగే దుకాణాన్ని మూసివేసి ఇంటికి వెళ్లారు. రాత్రి సుమారు 1.30 గంటల సమయంలో దుండగులు షట్టర్ తాళాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించినట్లు తెలుస్తోంది. శుక్రవారం తెల్లవారుజామున సుమారు 4 గంటలకు పక్కనే ఉన్న టిఫిన్ సెంటర్ యజమాని హోటల్ తెరవడానికి రాగా షాపు షట్టర్ తెరిచి, తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించి షాపు యజమాని రాజేశ్వర్రెడ్డికి సమాచారం అందించారు.వెంటనే షాపు వద్దకు చేరుకున్న యజమాని పోలీసులకు సమాచారం అందించారు. ఎల్లారెడ్డి పేట సి ఐ ఓ.వెంకటేష్ , ఎస్ ఐ ఎన్.రమేష్ గౌడ్ తన పోలీసుల బృందంతో సంఘటనా స్థలానికి చేరుకొని షాపును పరిశీలించి సీసీ కెమెరా ఫుటేజీని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. షాపులోని 15 వేల రూపాయల నగదు,5 వేల విలువ గలనిత్యావసర వస్తువులు దొంగిలించారని సూపర్ మార్కెట్ యజమాని పోలీసులకు తెలిపారు. చేతి సంచి వదిలివెళ్లడంపై ఆసక్తికర చర్చ.దొంగలు షాపులో నుంచి సబ్బులు, బిస్కెట్లు తదితర వస్తువులను చేతి సంచిలో పెట్టుకుని బయటకు తీసుకెళ్లే ప్రయత్నం చేసినప్పటికీ, ఆ సంచిని షాపు ముందే వదిలిపెట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏదైనా కారణంతో హడావుడిగా అక్కడి నుంచి వెళ్లిపోయారా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేయాల్సి ఉంది.దొంగలు చిల్లర దొంగతనాలకు పాల్పడే వారా, లేక ముందస్తు ప్రణాళికతో చోరీకి వచ్చిన వారా అనే విషయాన్ని కూడా పోలీసులు తేల్చాల్సి ఉంది. ఈ ప్రాంతంలో ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కొందరు గతంలో దొంగతనాలకు పాల్పడిన ఘటనలు ఉన్న నేపథ్యంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేయాలని స్థానికులు కోరుతున్నారు.చోరీ ఘటనతో రాచర్ల గొల్లపల్లి గ్రామంలో వ్యాపారులు, ప్రజల్లో ఆందోళన నెలకొంది. దొంగలు ఎంతమంది అన్నది, షాపులోని నగదు, నిత్యావసర సరుకుల్లో ఎంత మేరకు అపహరణకు గురైందన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.దొంగతనానికి పాల్పడ్డ వారి ఆచూకీ తెలుసుకొనుటకు పోలీసులు క్లూస్ టీమ్ ను,డాగ్ స్క్వాడ్ బృందాలను రప్పించారు.దొంగతనం జరిగిన సూపర్ మార్కెట్ లోపల,బయట పడేసిన చేతి సంచి లోని వస్తువుల వేలి ముద్రలను సేకరించారు.డాగ్ స్క్వాడ్ బృందాలు కూడా షాపు లోన,బయట వస్తువులను తమ వెంట తెచ్చిన పోలీస్ డాగ్ తో వాసన చూపించి గ్రామంలో పలు ప్రాంతాలలో త్రిప్పారు.చోరీ విషయం తెలుసుకున్న గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్గౌడ్,తిమ్మాపూర్ పి ఏ సి ఎస్ వైస్ చైర్మెన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మలు ఫ్రెండ్లీ సూపర్ మార్కెట్ యజమాని పాతూరి రాజేశ్వర్రెడ్డిని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఆయనతో పాటు పలువురు గ్రామస్థులు షాపు వద్దకు చేరుకుని సంఘటనపై ఆరా తీశారు.

# వయోవృద్ధులు పోషణ సంరక్షణ చట్టం (సీనియర్ సిటిజన్స్ చట్టం) అమలుకు

ప్రత్యేక అధికారిని నియమించాలి

ఆగస్టు 21 సీనియర్ సిటిజన్స్ దినోత్సవం సందర్భంగా)

నేదునూరి కనకయ్య రాష్ట్ర అధ్యక్షులు

తెలంగాణ ఎకానమిక్ ఫోరం



కొడుకుల 'బిడ్డల నిరాదరణకు గురౌతున్న వారి కోసం కేంద్ర ప్రభుత్వం 2007 లో తల్లి తండ్రుల వయోవృద్ధుల పోషణ' సంరక్షణ చట్టాన్ని తీసుకొచ్చింది. ప్రతి డివిజన్ స్థాయిలో ఒక ట్రిబ్యునల్ కమిటీ ఏర్పాటుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వృద్ధుల సమస్యల పరిష్కారం' సంక్షేమం 'హక్కుల రక్షణ కొరకు నియమావళిని రూపొందించారు. కమిటీకి "చైర్మెన్ గా" రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారి వ్యవహరిస్తారు జిల్లా వికలాంగుల సహాయ సంచాలకులు 'వయోవృద్ధులు శాఖ సహాయ సంచాలకులు కన్వీనర్లుగా స్వచ్ఛంద సంస్థల నుండి ఒకరు లేదా ఇద్దరు ప్రతినిధులు వుంటారు .ఈ కమిటీకి కోర్టుకు వుండే అధికారాలు వుంటాయి. కమిటీ తల్లి తండ్రుల కేసులు విచారించి 90 రోజుల్లో తీర్పులు ఇస్తాయి. కాని క్షేత్ర స్థాయిలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం ఆశించిన విధంగా జరగడం లేదు. రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారి తన రెగ్యులర్ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం వల్ల సమయం లేక పోవడం వల్ల వయోవృద్ధుల సమస్యలు పరిష్కారానికి నోచుకోని స్థితి.

దాపురించింది. రాష్ట్రంలో వృద్ధులను బెదిరించి వారి ఆస్తులను తమ పేరు మీద రాయించుకోవడం రిజిస్ట్రేషన్ చేయించుకోవడం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఒంటరి వృద్ధులు ఆస్తులు కోల్పోయి బజారున పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్లు ఒంటరి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పలు పథకాలు ప్రవేశ పెట్టడం అభినందనీయం కానీ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరక్షరాస్యులైన వయోవృద్ధుల సంక్షేమం వారి హక్కుల రక్షణకు సమగ్రమైన చర్యలు చేపట్టాలి.వయోవృద్ధుల ఆస్తులు రాయించుకొని వారిని ఇంటి నుండి బైటకు గెంటి వేస్తున్నారు. వృద్ధాశ్రమల్లో చేర్పిస్తు న్నారు. బలవంతంగా వృద్ధుల చేత ఆస్తులు రాయించుకున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆస్తి విక్రయానికి సంబంధించిన సొమ్ము వృద్ధుని ఖాతాలో జమ అయినా విషయం రూడి చేసుకుని అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వృద్ధులు నిరక్షరాస్యులు వారికి బ్యాంక్ ఖాతాలు ఉండవు. డివిజన్ స్థాయి అధికారులు తమ రెగ్యులర్ ఉద్యోగ బాధ్యతల్లో తీరిక లేకుండా వుండం వల్ల.వయోవృద్ధుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు.మండల స్థాయిలో సీనియర్ సిటిజన్స్ చట్టం అమలుకుప్రత్యేక అధికారిని నియమించాలి. ప్రభుత్వం ప్రతి మండల స్థాయిలో వయోవృద్ధులు సమస్యలు పరిష్కారం సంక్షేమం హక్కుల రక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి.గ్రామసభ ' సీనియర్ సిటిజన్స్ చట్టం పట్ల అవగాహన కల్పించాలి గ్రామ పంచాయితీ కార్యదర్శిగ్రామంలోని వృదుల సంఖ్య పై సర్వే నిర్వహించాలి. గ్రామసభలో వయోవృద్ధుల పోషణ 'సంక్షేమం 'హక్కుల రక్షణ' సీనియర్ సిటిజన్స్ చట్టం పట్ల అవగాహన చైతన్యం కలిగించాలి.వృద్ధుల ఆరోగ్యం సంక్షేమం అభివృద్ధి పథకాల మీధచర్చ జరగాలి. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వయోవృద్ధుల జనాభా సేకరించి ప్రతి నెల వృద్ధుల కొరకు ఉచిత విధ్య ఆరోగ్య శిబిరంనిర్వహించాలి. ప్రతి గ్రామములో మహిళా సంఘాలు 'తల్లుల కమిటీలు మాదిరి వయోవృద్ధుల కమిటీ ఏర్పాటు చేయాలి. వయోవృద్ధులు సంక్షేమం కమిటీలుగా ఏర్పడాలి.. సీనియర్ సిటిజన్స్బి చట్టాలు బిమీడియా ప్రచారం చెయ్యాలికేంద్రం వయోవృద్ధులు సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన టోల్ ఫ్రీ నెంబర్14567 మీధ విస్తృత ప్రచారం చెయ్యాలి .మీడియా 'ప్రసార మాధ్యమాలు 'ఎలక్ట్రానిక్ మీడియా క్రియాశీల పాత్ర పోషించాలి.కేంద్ర ప్రభుత్వం 2007 లో ప్రవేశ పెట్టిన తల్లి తండ్రుల వయోవృద్ధులు పోషణ సంక్షేమం సంరక్షణ చట్టం మీధ వృద్ధులకు అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రామాల్లో వయో వృద్ధులను బెధిరించి ఆస్తిని అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై 1977 చట్టాన్ని అమలు చేసి కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు జరిమానాలు విధించి తిరిగి వయోవృద్ధుల ఆస్తిని వారి పేరు మీద రిజిస్టర్ చెయ్యాలి.సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొనే సమస్యలు జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికార్లకు నివేదించాలి. వృద్ధులను మానవ వనరుల అభివృద్ధికి సారథులుగా సమాజం ప్రభుత్వం గుర్తించాలి.నేదునూరి కనకయ్యఅధ్యక్షులుతెలంగాణ ఎకనామిక్ ఫోరంసమాజ ఆర్థిక అధ్యయన వేదిక గ్రామం ' కల్లెపల్లి 'మండలం' బెజ్జంకి జిల్లా' సిద్ధిపేట 9440245771

## కరెంట్ షాక్‌కు గురైన కార్మికుడికి రూ.4.30 లక్షల సాయం

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవి




హైదరాబాద్ ఆగస్టు 22 (అరుణ ప్రభ)భవన నిర్మాణ పనులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన కార్మికుడికి ఆర్థిక సాయం అందించేందుకు బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ముందుకొచ్చారు. బోరబండకు చెందిన ఇస్మాయిల్ గోకుల్ ప్లాట్స్‌లో భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆయన సికింద్రాబాద్‌లోని విజయ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ ఘటన గురించి తెలిసిన తోటి కార్మికులు కార్మిక నాయకుడు రవిని సంప్రదించి బాధితుడికి న్యాయం చేయాలని కోరారు. సమాచారం అందుకున్న వెంటనే రవి విజయ్ ఆస్పత్రికి చేరుకుని ఇస్మాయిల్‌ను పరామర్శించారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు.అనంతరం ప్రమాదానికి సంబంధించిన వివరాలను భవన నిర్మాణ కాంట్రాక్టర్, ఇంటి యజమాని వద్ద నుంచి తెలుసుకున్నారు. బాధిత కార్మికుడికి తగిన న్యాయం చేయాలని వారితో చర్చించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ ఇప్పటివరకు ఆస్పత్రి చికిత్స ఖర్చుల కోసం రూ.2.50 లక్షలు చెల్లించినట్లు తెలిపారు. అదేవిధంగా ఇంటి యజమాని బాధిత కుటుంబానికి రూ.1.80 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. మొత్తంగా ఆస్పత్రి ఖర్చులు, కుటుంబ సహాయం కలిపి రూ.4.30 లక్షలు ఇప్పటివరకు అందించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం ఎప్పుడూ వారి వెన్నంటి ఉంటానని అన్నారు. ఏ కార్మికుడికి అన్యాయం జరిగినా సహించబోనని, బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాడుతానని స్పష్టం చేశారు. ప్రతి కార్మికుడికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఇస్మాయిల్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు న్యాయం జరిగేలా కృషి చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐలు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు




అరుణప్రభ న్యూస్, ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 21:రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పలువురు ఎస్ఐలు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితేను మర్యాదపూర్వకంగా కలిశారు.తంగళ్లపల్లి ఎస్ఐగా అశోక్, ఇల్లంతకుంట ఎస్ఐగా ఉపేంద్రచారి, వేములవాడ రూరల్ ఎస్ఐగా ప్రశాంత్ రెడ్డి, కొనరావుపేట ఎస్ఐగా రామ్మోహన్ ఆయా పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితేను కలిసి మొక్కలను అందించారు.ఈ సందర్భంగా నూతన ఎస్ఐలకు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.

### సింగసముద్రాన్ని సందర్శించిన సర్పంచ్

### పూర్తిస్థాయిలో చెరువు నిండాలని మైసమ్మ తల్లిని వేడుకున్న సర్పంచ్



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్, ఆగస్టు 21:ల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ ఎలగందుల నర్సింలు శుక్రవారం సింగసముద్రం చెరువును సందర్శించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో సింగసముద్రం చెరువులోకి భారీగా నీరు చేరుతున్న పరిస్థితిని ఆయన పరిశీలించారు.సింగసముద్రం చెరువు పూర్తి స్థాయి నీటిమట్టం 26 అడుగులు కాగా, ప్రస్తుతం 22 అడుగుల మేర నీరు చేరినట్లు సర్పంచ్ తెలిపారు. మరో నాలుగు అడుగుల నీరు చేరితే చెరువు పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉందన్నారు.ఈసారి సమృద్ధిగా వర్షాలు కురిసి సింగసముద్రం చెరువు పూర్తిస్థాయిలో నిండాలని, తద్వారా రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ సింగసముద్రం మైసమ్మ తల్లిని సర్పంచ్ ఎలగందుల నర్సింలు ప్రత్యేకంగా వేడుకున్నారు.చెరువు పూర్తిగా నిండితే పరిసర ప్రాంతాల రైతులకు సాగునీటి భరోసా కలగడంతో పాటు భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.సర్పంచ్ వెంట వార్డు సభ్యులు అంతర్పుల గోపాల్, అంగూరు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఆందోళన బాటలో ఉద్యోగులు

## పిఆర్సి డిఏలు ఓపిఎస్ పునరుద్ధరణకు డిమాండ్.

27న కలెక్టర్ ఎదుట ధర్న

సెప్టెంబర్ 1 నా హైదరాబాదులో మహాధర్నా.



అరుణ ప్రభ ప్రతినిధి 21 ఇబ్రహీంపట్నంఉద్యోగులు, ఉపాధ్యాయులు ,పెన్షనర్లు ,కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలకు ఉద్యోగ సంఘాలు సిద్ధమవుతున్నాయి. పి ఆర్ సి ని వెంటనే అమలు చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న ఆరు లను విడుదల చేయాలని, కంట్రిబ్యూటరీ పెన్సిల్ స్కీమ్ సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ (ఓ పి ఎస్) విధానం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యోగుల, ఉపాధ్యాయ, పెన్షనర్ రా పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని హెల్త్ కార్డులు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతున్నాయి ..ఉద్యోగులు బదిలీలు, పదోన్నతలు వెంటనే చేపట్టాలని జీవో నెంబర్ 25 ను సవరించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాయి ..జీవో నెంబర్ 90 అమలు చేయడంలో పాటు ఉద్యోగుల ,ఉపాధ్యాయుల పెన్షనర్, కార్మికులకు సంబంధిత ఇతర పెండింగ్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాయి. దశలవారీగా వారిగా ఆందోళన కార్యక్రమాలు.సమస్యల పరిష్కారానికి టీజీఈ జెఎసి ప్రకటించిన కార్యాచరణ లో భాగంగా ఈనెల 27న రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ధర్నా నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 1న పెన్షనర్ విద్రువ దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు.సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ పేరుతో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఉద్యోగ సంఘ నాయకులు తెలిపారు. పిఆర్సి అమలు చేయాలి..ఊటు యశ్వంత్ జిల్లా టిజిఈ జేఏసీ చైర్మన్.. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్న పిఆర్సి అమలు కాకపోవడం ఆరు డిఏలు పెండింగ్లో ఉండటం ఉద్యోగులు తీవ్ర అసంతృప్తికి కారణం అవుతుంది సిపిఎస్ రద్దు ఓ పి ఎస్ పునరుద్ధరణ పై ఇచ్చిన హామీలు అమలులో జాప్యం జరుగుతుందని ఉద్యోగుల పెండింగ్ బిల్లులు ,ఆరోగ్యపతకం సమస్యలు వెంటనే పరిష్కరించి ఆర్థిక ఇబ్బందులు తొలగించాలి .లేకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు..ఉద్యోగుల హక్కు లను గుర్తించాలి...డాక్టర్ కే.రామరావు టి జి ఈ జె ఏసి జిల్లా కన్వీనర్..ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన పెండింగ్ డిఏలు ,పిఆర్సి వివిధ బిల్లులు వెంటనే చెల్లించి ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించాలి. కుటుంబ ఉద్యోగ బాధ్యతలతో రతమతమవుతున్న ఉద్యోగులపై అధికారులు వేధింపులు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వం ఇకనైనా స్పందించకపోతే ఉద్యోగుల ఐక్యశక్తిని ప్రజాస్వామ్యం పద్ధతిలో చూపిస్తాం..

## బొప్పాపూర్ శివ పరాశక్తి పీఠంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

మండలవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు.. ఆలయాల్లో ప్రత్యేక పూజలు.



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్ .ఎల్లారెడ్డిపేట మండలంలో శ్రావణ మాసంలోని పవిత్ర శుక్రవారాన్ని పురస్కరించుకుని మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆలయాలు, ఇళ్లలో మహిళలు లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామ శివ పరాశక్తి పీఠంలో వరలక్ష్మీ వ్రత వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే పీఠానికి ముత్తైదువలు, మహిళలు విశేష సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకున్న మహిళలు సామూహికంగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించి, ప్రత్యేక కుంకుమార్చనలు, పూజలు చేశారు.ఈ సందర్భంగా ముత్తైదువలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి వాయనాలు సమర్పించడంతో పాటు పరస్పరం వాయనాలు ఇచ్చిపుచ్చుకుని సౌభాగ్యాన్ని కాంక్షించారు. మహిళల కుంకుమార్చనలు, మంగళహారతులతో పీఠం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వరలక్ష్మీదేవి అనుగ్రహంతో తమ కుటుంబాలు సుఖశాంతులతో వర్ధిల్లాలని మహిళలు ప్రార్థించారు.అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లోనూ వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉదయాన్నే పూజా సామగ్రితో ఆలయాలకు చేరుకుని లక్ష్మీదేవికి ప్రత్యేక అలంకరణలు చేసి, పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. పలుచోట్ల సామూహికంగా వ్రతాలు నిర్వహించడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.వ్రత, పూజా కార్యక్రమాల అనంతరం మహిళలు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలను స్వీకరించారు. శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత పవిత్రంగా భావించే మహిళలు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, వాయనాలు సమర్పించుకోవడం ద్వారా సౌభాగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. శివ పరాశక్తి పీఠం నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.శివ పరాశక్తి పీఠంలో నిర్వహించిన వరలక్ష్మి వ్రతం లో గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి తన బంధువులతో,గ్రామ మహిళలతో కలిసి పాల్గొని పూజలు చేశారు.

## సూపర్ మార్కెట్లో చోరీ.. కేసు నమోదు




ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్ । ఆగస్టు 21:గొల్లపల్లి గ్రామ బస్టాండ్ సమీపంలోని ఫ్రెండ్లీ సూపర్ మార్కెట్లో చోరీ జరిగిన ఘటనపై ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూపర్ మార్కెట్ నిర్వాహకుడు పాతూరి రాజేశ్వర్‌రెడ్డి (36) గురువారం రాత్రి 9.30 గంటలకు షాపును మూసివేసి ఇంటికి వెళ్లారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో షాపు పక్కన ఉన్న హోటల్ నిర్వాహకుడు ముద్రకోల తిరుపతి ఫోన్ చేసి షాపు తెరిచి ఉందని సమాచారం అందించాడు.దీంతో వెంటనే షాపు వద్దకు వెళ్లి పరిశీలించగా గుర్తుతెలియని దుండగులు షాపు తాళాలు తెరిచి లోపలికి ప్రవేశించినట్లు గుర్తించారు. క్యాష్ కౌంటర్‌లో ఉన్న సుమారు రూ.15 వేల నగదును దొంగిలించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.రాజేశ్వర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట ఎస్ఐ ఎన్. రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## నీట్ (పీజీ) పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి కలెక్టర్ భవేష్ మిశ్రా




నిజామాబాద్, ఆగస్టు 21 : ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీట్(పీ.జీ) పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. ఈ నెల 30న జరుగనున్న నీట్ (పీజీ)-2026 పరీక్షను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిలాలో నీట్(పీ.జీ) పరీక్షకు 265 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అర్సపల్లిలోని ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ లో 175 మంది, మల్లారంలోని షిఫ్ట్ టెక్నాలజీస్ సెంటర్ లో 90 మంది పరీక్షకు హాజరవుతారని కలెక్టర్ వివరించారు. ఉదయం 9.00 గంటల నుండి మద్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని, అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.కాగా, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని నీట్(పీ.జీ) పరీక్ష నిర్వహణలోనూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియను కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది



## శ్రావణమాసం రెండో శుక్రవారం.. భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్ । ఆగస్టు 21:శ్రావణమాసం రెండో శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ముఖ్యంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని, అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఉదయం నుంచే ఆలయానికి చేరుకున్న భక్తులు శ్రీ భీమేశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహించి కోడె మొక్కులు సమర్పించారు. అనంతరం శ్రీ మాత మాణిక్యాంబ అమ్మవారు, శ్రీ గాయత్రీ మాత, శ్రీ మహాలక్ష్మీదేవికి ఒడిబియ్యం, గాజులు, చీరలు, సారెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం ఈవో రమాదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీరు, పరిశుభ్రత, భద్రత, ప్రసాదాల పంపిణీ, పార్కింగ్‌తో పాటు మహిళా భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.ఆలయంలో భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సులభంగా దర్శనం చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఈవో రమాదేవి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించగా, డీఈఓ నవీన్ కుమార్, ఏఈఓ జయకుమారి, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు పాల్గొన్నారు. ఈ వివరాలను ఆలయ పీఆర్ఓ పెరిక శ్రీనివాస్ వెల్లడించారు.

## ఎల్లారెడ్డిపేటలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు



ఎల్లారెడ్డిపేట, అరుణప్రభ న్యూస్, ఆగస్టు 21:శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలంలో వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉదయం నుంచే ఇళ్లను శుభ్రపరిచి, మామిడి తోరణాలు, పుష్పాలతో అలంకరించి లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేకంగా జర్నలిస్ట్ బండారి బాల్ రెడ్డి ఇంటిలో కుటుంబ సభ్యులు, బంధువులు, మహిళలు కలిసి వరలక్ష్మీ వ్రతాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, పూలతో అలంకరణ చేసి, నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయనాలు ఇచ్చిపుచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కుటుంబానికి సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలుగుతాయని మహిళలు విశ్వసిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని పలు ఇళ్లలో కూడా వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా జరిగాయి.

## విద్యాసంస్థలకు రక్షణ కల్పించాలి
## రూపా రెడ్డి మేడం హత్య బాధాకరం
## ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదు

జిల్లా ట్రస్మా అధ్యక్షుడు యాకాంతం గౌడ్





అరుణప్రభ 21 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ నల్గొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్యను ఖండిస్తూ మానుకోట జిల్లా కేంద్రంలో జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ శబరిష్ కి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ల గార్లకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా ట్రస్మా అధ్యక్షుడు యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై దాడులు చేయడం అమానుషమన్నారు. తల్లిదండ్రుల తర్వాత గురువులకే అత్యున్నత స్థానం ఉందని, అలాంటి గురువులను సమాజంలో చిన్నచూపు చూడటం బాధాకరమని అన్నారుఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యాబోధన చేసే పరిస్థితులు కల్పించాలని, విద్యాసంస్థలకు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలని కోరారు. రూపా రెడ్డి మేడం హత్య ఘటన అత్యంత బాధాకరమని, ఇది చివరి ఘటన కావాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారువిద్యార్థుల భవిష్యత్తు, సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే ఉపాధ్యాయులను గౌరవించే సంస్కారాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పించాలని సూచించారు. గురువులపై గౌరవం, విద్యాసంస్థల్లో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారుఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శిజె.ఎన్. రెడ్డి, ట్రస్మా గౌరవ సలహాదారు జయప్రకాశ్ రెడ్డి, మానుకోట మండల అధ్యక్షులు కమ్మగాని కృష్ణమూర్తి, ట్రస్మా సభ్యులు భూపాల్ రెడ్డి, మల్లారెడ్డి, సాబీర్, రామకృష్ణ, అనుదీప్, రవి తదితరులు పాల్గొన్నారు.

## క్రిమినల్ కేసుల రాజీయే శాంతి స్థాపనకు మార్గం

జిల్లా జడ్జి మురళీమోహన్




అరుణప్రభ 21 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ జిల్లాలోని ఆయా కోర్టులలో పెండింగ్ లో ఉన్న క్రిమినల్ కేసులలో రాజీ పడదగిన వాటిని గుర్తించి ఇరు పార్టీలను ఒప్పించడం ద్వారా లోక్ అదాలత్ లో రాజీ చేసినట్లయితే సమాజంలో శాంతి పరిఢవిల్లుతుందని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మురళీమోహన్ అన్నారు. శుక్రవారం న్యాయమూర్తి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ శబరీష్ తో కలసి జాతీయ లోక్ అదాలత్ సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పోలీసు అధికారులు మరియు న్యాయమూర్తులు పాల్గొన్న సమావేశంలో న్యాయమూర్తి రాజీ పడదగిన క్రిమినల్ కేసుల పరిష్కారాన్ని అధికారులతో చర్చించారు. ఎక్సైజ్ కేసులు మరియు సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారాన్ని చర్చించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయలోక్ అదాలత్ వస్తుంది అనే అలసత్వాన్ని విడనాడి ఎప్పటి కేసులను అప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలని అన్నారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 12 జాతీయ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించేలా పోలీస్ శాఖ ద్వారా కృషి చేస్తామన్నారు. పెట్టి కేసులు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు శాలిని షాకెళ్ళి, స్వాతి మురారి, ఏ. కృష్ణ తేజ్, ఎక్సైజ్ మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్
## మహబూబాబాద్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక





అరుణప్రభ 21 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ పి ఆర్ టి యు టి ఎస్ మహబూబాద్ మండల నూతన కార్యవర్గ ఎన్నికలలో మండల అధ్యక్షురాలుగా కాపరబోయిన సుజాత, మండల ప్రధాన కార్యదర్శిగా కొప్పుల నాగరాజు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా రాపోలు యాకయ్య ఎన్నికల అధికారులుగా జి శ్రీధర్, వి.సీతారాములు, జనార్దన్ రెడ్డి, ప్రభుదాస్ యుగంధర్ రెడ్డి, భాస్కర్లు ఎన్నికలు నిర్వహించారు. ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో సుజాత, నాగరాజు తో పాటు వారి నూతన కార్యవర్గం ఎన్నికైంది. మండల అసోసియేట్ అధ్యక్షులుగా సత్యనారాయణరెడ్డి, మధు మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా బి కౌసల్య, సుశీల ఉపాధ్యక్షులుగా కే. వెంకటేశ్వర్లు,చంద్రశేఖర్ మహిళా ఉపాధ్యక్షులుగా రజనీ,విజయ కార్యదర్శులుగా కృష్ణయ్య, విజయ్ కుమార్, పర్వతాలు మహిళా కార్యదర్శులుగా మౌనిక, ఝాన్సీ రాణి, నవీనలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మిర్యాల సతీష్ రెడ్డి చాగర్లమూడి శ్రీధర్ ఎ ఐ ఎఫ్ టి ఓ జాతీయ ఉపాధ్యక్షులు నూకల గీతారెడ్డి గారు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుగులోతు హాల్యా నాయక్, వెంకట్ రెడ్డి కనకయ్య లక్ష్మారెడ్డి, శ్రీధర్ వెంకన్న వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు

## డిండిలో యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పాదయాత్ర.




అరుణ ప్రభ, డిండి ,ఆగస్టు 21 ,దిండి మండలంలో రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ, గోనకొల్లు గ్రామం నుండి దిండి మండల కేంద్రం వరకు అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు.నాలుగు కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించి, దిండి పోలీస్ స్టేషన్ చౌరస్తాలో బయటాయించి గంటపాటు నిరసన తెలియజేశార.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎనమల నవీన్ మాట్లాడుతూ ,రెండున్నర సంవత్సరాల క్రితం డిండి మండల కేంద్రంలో శిలాఫలకం వేసి ఇప్పటివరకు మరమ్మత్తులు చేపట్టలేదని, రోడ్డు గుంతల మయం అయ్యి ప్రయాణికులకు అసౌకర్యంగా ఉందని, ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని అన్నారు.డిండి మండలంలోని తవకలాపూర్ నుండి నగర దుబ్బ తండ వరకు, రామంతాపూర్ నుండి గదరాళ్ల తండా వరకు, బ్రాహ్మణపల్లి తండా వరకు, అనేక రోడ్లు గుంతల మయంగా మారి ప్రయాణాలకు అనుకూలంగా లేవని ఆయన అన్నారు .వెంటనే ఈ రోడ్ల నిర్మాణం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ గారిని కోరుతున్నామని తెలియజేశారు .ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ మద్దతు ప్రకటిస్తుందని మండల కార్యదర్శి కనకాచారి అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి శైలేష్, దిండి మండల కోశాధికారి నాయక్ మధుకర్, ఉపాధ్యక్షులు భూపాల్, జంగిలికొండలు, బాలే పీరు ,నక్క వెంకటేష్, నూతన గంటి హనుమంతు, ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, వినయ్, కళ్యాణ్, సిద్దు వంకేశ్వరం చక్రి ,భూష్పాక గోవర్ధన్ ,ఎండి బాబర్ తదితర 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురువులను కాపాడుకోవడం సమాజ బాధ్యత

### ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్యకు నిరసనగా మానుకోటలో

### ప్రైవేట్ స్కూల్ మేనేజ్‌మెంట్స్, టీచర్ల భారీ ర్యాలీ



అరుణప్రభ 21 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ మానుకోట ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్యను ఖండిస్తూ మానుకోట పట్టణంలో ప్రైవేట్ స్కూల్ మేనేజ్‌మెంట్స్, ప్రైవేట్ టీచర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్మా మానుకోట మండల అధ్యక్షులు కమ్మగాని కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఒక ప్రిన్సిపల్‌ను విద్యార్థి హత్య చేసే స్థాయికి పరిస్థితులు చేరుకోవడం సమాజంలో క్రమశిక్షణ లోపానికి



నిదర్శనమన్నారు. విద్యార్థుల్లో గురువుల పట్ల గౌరవం, క్రమశిక్షణ పెంపొందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంపై ఉందన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనించాలని, సెల్‌ఫోన్ వినియోగాన్ని నియంత్రించాలని సూచించారు. మార్కెట్లో విచ్చలవిడిగా లభిస్తున్న మాదకద్రవ్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు గురువులను గౌరవించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.రూపా రెడ్డి హత్య జరిగి 11 రోజులు గడిచినా ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రభుత్వం పటిష్టమైన చట్టాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. మెరుగైన సమాజ నిర్మాణంలో గురువు పాత్ర ఎంతో కీలకమని, గురువులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా సభ్యులు తక్కలపల్లి ప్రభాకర్, మల్లిరెడ్డి సుధా, ఖలీద్, మల్లారెడ్డి, భూపాల్ రెడ్డి, రామకృష్ణ, సాబీర్, వెంకటేశ్వర్లు, పూర్ణచందర్, అనుదీప్, బిక్కి వెంకటేశ్వర్లు తదితరులు, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్కారు దూరదృష్టి...
## రాయదుర్గంలో భూముల ధర రికార్డు బ్రేక్

### ప్లాట్ పీ1కు ఎకరాకు రూ.264 కోట్ల భారీ ధర

### ఇటీవల కాలంలో హైదరాబాద్‌లోనే అత్యధిక ధర ఇది

హైదరాబాద్ । ఆగస్టు 21, 2026రాయదుర్గంలోని భూముల ధరలు మరోసారి రికార్డు సృష్టించాయి. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) నిర్వహించిన ఈ-వేలంలో ప్లాట్ నంబర్ పీ1 ఎకరా రూ.264 కోట్ల రికార్డు ధర పలికింది. హైదరాబాద్‌లో ఇప్పటివరకు ప్రభుత్వ సంస్థ నిర్వహించిన భూముల వేలంలో ఇదే అత్యధిక ధరగా నిలిచింది. మొత్తం 5.25 ఎకరాల భూమి విక్రయం ద్వారా టీజీఐఐసీకి రూ.1,386 కోట్ల ఆదాయం సమకూరింది.రాయదుర్గంలోని పీ1 ప్లాట్‌కు ఎకరాకు రూ.175 కోట్ల రిజర్వ్ ధర నిర్ణయించారు. అయితే, పోటాపోటీగా సాగిన వేలంలో చివరకు ఎకరాకు రూ.264 కోట్ల ధర పలికింది. ఇది రిజర్వ్ ధర కంటే దాదాపు 51 శాతం అధికమని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్‌పై ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలు, జాతీయ స్థాయి డెవలపర్ల విశ్వాసం ఎంతగా పెరిగిందో ఈ వేలం ఫలితం స్పష్టం చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. రాయదుర్గంలో భూముల విలువ వేగంగా పెరుగుతున్నదానికి ఈ వేలం మరో ఉదాహరణగా నిలిచిందని స్పష్టం చేస్తున్నారు. ఇదే ప్రాంతంలో టీజీఐఐసీ గత మేలో నిర్వహించిన వేలంలో ఎకరాకు రూ.237 కోట్లు పలికింది. కేవలం మూడు నెలల్లోనే ఆ రికార్డును అధిగమిస్తూ ఇప్పుడు పీ1 ప్లాట్‌కు ఎకరాకు రూ.264 కోట్ల ధర రావడం విశేషం. హైదరాబాద్‌లోని కీలక వ్యాపార ప్రాంతాలు, మౌలిక సదుపాయాలపై పెట్టుబడిదారుల ఆసక్తి మరింత పెరుగుతున్నదానికి ఇది నిదర్శనమని భావిస్తున్నారు.ఎంఎస్‌టీసీ ఈ-ఆక్షన్ వేదిక ద్వారా పూర్తి పారదర్శకంగా వేలం నిర్వహించారు. ప్రముఖ అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ జేఎల్ఎల్ ప్రత్యేక ట్రాన్సాక్షన్ అడ్వైజర్‌గా వ్యవహరించింది. జాతీయ స్థాయి ప్రముఖ డెవలపర్లు పోటీలో పాల్గొనడంతో వేలం అత్యంత పోటీతత్వంతో సాగింది. ఈ సందర్భంగా టీజీఐఐసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. శశాంక ఐఏఎస్ మాట్లాడుతూ.. పీ1 ప్లాట్ వేలం విజయవంతం కావడం తెలంగాణ భవిష్యత్తుపై డెవలపర్లకున్న విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఇది కేవలం భూమికి మంచి ధర రావడం మాత్రమే కాదని, పారదర్శకత, అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్న తెలంగాణ అభివృద్ధి విధానానికి లభించిన గుర్తింపు అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి వ్యాపార, పెట్టుబడుల కేంద్రంగా వేగంగా ఎదుగుతున్నదని ఈ వేలం మరోసారి నిరూపించిందన్నారు. ఈ విజయానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు అందిస్తున్న దూరదృష్టితో కూడిన నాయకత్వమే కారణమని టీజీఐఐసీ కృతజ్ఞతలు తెలిపింది. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొంది. ఈ ఫలితాలతో హైదరాబాద్ దేశంలోని అగ్రశ్రేణి పెట్టుబడి కేంద్రాల సరసన మరింత బలంగా నిలిచిందని తెలిపింది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు



నారాయణఖేడ్ నియోజకవర్గంటేక్మల్ మండలం కోరంపల్లి గ్రామ ఆప్తులు నారాయణఖేడ్ మండల గిర్ధవర్ రెవెన్యూ ఇన్ స్పెక్టర్ మాధవ్ రెడ్డి గారి కుమార్తె యొక్క వివాహ వేడుకలు సంగారెడ్డి పట్టణంలోని జీ= గార్డెన్ వేదికగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు ఈ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే గారితో పాటు రమేష్ చౌహాన్, మధుసూదన్ రెడ్డిా= ణజు, చందర్ నాయక్ సర్పంచ్, శంకర్ నాయక్,శ్రీను,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జీఎస్ఐ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా ఎర్ర వినోద్ రెడ్డి.



ఎల్బీనగర్:అరుణ ప్రభ.ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఏర్పడిన జీఎస్ఐ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ఎర్ర వినోద్ రెడ్డి నియమితులయ్యారు. డివిజన్ల పునర్విభజనలో భాగంగా జీఎస్ఐ డివిజన్ నూతనంగా ఏర్పడగా, పార్టీ అధిష్టానం ఆయనకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది.ఎర్ర వినోద్ రెడ్డి రాక్‌టౌన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతూ పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ స్థానికంగా తనదైన గుర్తింపు పొందారు. సామాజిక సేవలతో పాటు బీజేపీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహరించారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం జీఎస్ఐ డివిజన్ అధ్యక్షుడిగా నియమించింది.ఈ సందర్భంగా ఎర్ర వినోద్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పిస్తానన్నారు. డివిజన్‌లో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సామ రంగా రెడ్డి, చింతల సురేందర్ యాదవ్తో పాటు ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ఎర్ర వినోద్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తుంది

### పిల్లలు ఆంగ్లంలో అనార్గళంగా మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు తయారు చేయాలి

### విద్యాధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్



అరుణప్రభ 21 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ విద్యాశాఖ పై సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో పిల్లల అడ్మిషన్లను పెంచాలని సూచించారు, విద్యాశాఖ బలోపేతం కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాథమిక కల్పిస్తుందని తద్వారా పూర్తిస్థాయిలో కేజీవీబీలు, మోడల్ స్కూల్స్, జిల్లా పరిషత్, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పిల్లల అడ్మిషన్లను పెంచి వారికి నాణ్యమైన విద్యను అందించాలని, సూచించారు"లీప్ -- లెర్న్ ఇంగ్లీష్ త్రు ఆక్టివ్ పార్టిసిపేషన్ " పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో రూపొందించిన "లీప్ -- లెర్న్ ఇంగ్లీష్ త్రు ఆక్టివ్ పార్టిసిపేషన్ " పుస్తకాన్ని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శుక్రవారం జరిగిన ఎమ్ ఇ ఓ ల సమీక్షా సమావేశంలో ఆవిష్కరించారువిద్యార్థులు ఆంగ్ల భాషను కేవలం పాఠ్యాంశంగా కాకుండా వినడం (లిసనింగ్ ), మాట్లాడటం (స్పీకింగ్ ), చదవడం (రీడింగ్ ), రాయడం (రైటింగ్ ), చురుకైన భాగస్వామ్యం (పార్టిసిపేషన్ ) ద్వారా ఆచరణాత్మకంగా నేర్చుకునేలా ఈ పుస్తకాన్ని రూపొందించారు. తరగతి గదిలో విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని పెంచుతూ, ఆంగ్లంలో మాట్లాడే ధైర్యాన్ని మరియు రోజువారీ కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ, "ఆంగ్ల భాషలో నైపుణ్యం విద్యార్థులకు ఉన్నత విద్య, ఉపాధి మరియు భవిష్యత్ అవకాశాలకు మరిన్ని ద్వారాలు తెరుస్తుంది. ప్రతి విద్యార్థి ఆంగ్లంలో ఆత్మవిశ్వాసంతో మాట్లాడేలా పాఠశాల స్థాయిలో నిరంతర సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలి" అని సూచించారుజిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేసి, విద్యార్థుల్లో ఆంగ్ల కమ్యూనికేషన్ సామర్థ్యాలను పెంపొందించేందుకు మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ మూర్తి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ , ఏసీజిఇ రాములు, డి ఎస్ ఓ అప్పారావు, కోఆర్డినేటర్లు పూర్ణచందర్, సురేష్, వెంకటేశ్వర్లు, గాయత్రి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు"బెటర్ ఇంగ్లీష్ -- బెటర్ ఫ్యూచర్ -- స్ట్రాంగర్ కమ్యూనిటీస్ " అనే లక్ష్యంతో లీప్ కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు

## కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్ గారు..!



కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండలం, చిన్నఅడిశర్లపల్లి స్టేజీ వద్ద దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ వడ్త్య దేవేందర్ నాయక్ గారు నూతనంగా ఏర్పాటు చేసిన ఎణచీ ాూ/జ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత గార్లతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు ముఖ్య అతిథిగా హాజరై కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీ వడ్త్య దేవేందర్ నాయక్ గారికి ఎమ్మెల్యే బాలు నాయక్ గారు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలతో కన్వెన్షన్ హాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ నూతన వేదిక ప్రజలకు వివాహాలు, శుభకార్యాలు, ఇతర సామాజిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగకరంగా ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, దేవరకొండ మునిసిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, దేవరకొండ నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు, మండలాల ముఖ్య నాయకులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి క్రీడాకారులు గర్వకారణం

### కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం



ఎల్లారెడ్డిపేట, అరుణప్రభ న్యూస్.కొత్తపల్లి గ్రామానికి చెందిన మహిళా క్రీడాకారులు త్రోబాల్ క్రీడలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి గ్రామానికి, సిరిసిల్ల నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం కొత్తపల్లి గ్రామంలో రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో విజయం సాధించిన మహిళా క్రీడాకారులను మహేందర్‌రెడ్డి సన్మానించి అభినందించారు. వారికి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, ఉద్యోగాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. క్రీడాకారులను ఓ అన్నగా అండగా నిలిచి, వారికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.క్రీడల్లో గ్రామీణ ప్రాంతాల యువత, మహిళలు మరింతగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు హమీద్, నాయకులు రాజనర్సింహారెడ్డి, ఎలుక రాజు, గంగి స్వామి, అజం, రాజం, రాజారాం రెడ్డి, గోపాల్‌రెడ్డి, గణేష్, దేవగౌడ్, రాజయ్య, శ్రీనివాస్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.
ుబుల్ అబ్దుల్ నాయక్, అరుణ, భరోసా సిబ్బంది మౌనిక, బేబీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్ ఇంటర్ అడ్మిషన్లకు ఆహ్వానం

అరుణప్రభ 21 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహబూబాబాద్ లో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదవాలనుకునే అభ్యర్థులు కు ప్రవేశాలు కల్పిస్తున్నట్టు కోఆర్డినేటర్ భూక్య సిరి నాయక్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కేదాసు వాసుదేవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31 వ తారీకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని చెప్పారు. వివరాలకు 9490124479 నెంబర్ కు సంప్రదించాలని కో ఆర్డినేటర్ కేదాసు వాసుదేవ్ ఒక ప్రకటనలో తెలిపారు

## గ్లోబల్ స్థాయిలో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణ

### -సిఎస్ సంజయ్ జాజు



హైదరాబాద్,ఆగస్టు 21: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ -- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ -- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎస్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్ నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. దేశంలోని వివిధ దేశాల రాయబారులు, హైకమిషనర్లకు ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, ఆయా దేశాల్లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను కూడా సమ్మిట్‌కు



ఆహ్వానించాలని సీఎస్ సూచించారు. అదేవిధంగా, దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థలు, శాస్త్ర--సాంకేతిక, వైద్య, విద్య, మౌలిక వసతులు తదితర రంగాల ప్రముఖులను సమ్మిట్‌లో పాల్గొనేలా ముందుగానే ఆహ్వానాలు పంపాలని ఆదేశించారు. సమ్మిట్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రతి కమిటీకి స్పష్టమైన బాధ్యతలను అప్పగించి సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలోని వివిధ రంగాల సామర్థ్యాన్ని, పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా వివిధ రంగాలకు సంబంధించిన ఎక్స్ పో (జుఞజూశీం)లను ఏర్పాటు చేయాలని, వాటిలో ప్రముఖ కంపెనీలు, సంస్థలు భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు.అలాగే, తెలంగాణ రైజింగ్ -- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు మార్గదర్శకత్వం అందించేందుకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నిపుణులతో కూడిన సలహా మండలి (ూాఎజఱంశీతీఎ జశీబఅఎఱశ్రీ)ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమ్మిట్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించి, తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మరింతగా ప్రతిష్ఠించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ చే జారీ చేయనైనది.

## స్థానిక సంస్థల ఎన్నికల కమిటీలో చిలకం మధుసూదన్ రెడ్డి



ధర్మవరం, ఆగస్టు 21; (అరుణ ప్రభ న్యూస్)స్థానిక సంస్థల ఎన్నికల విధివిధానాల రూపకల్పన కోసం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఏర్పాటు చేసిన కమిటీలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మవరం వాసి చిలకం మధుసూదన్ రెడ్డి సభ్యుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. చిలకం ఎంపికపై జనసేన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## ఓటరు జాబితాను పరిశీలించుకోండి



ధర్మవరం, ఆగస్టు 21; (అరుణ ప్రభ న్యూస్)ఆగస్టు 22, 23, 29, 30 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ సహాయ ఓటరు నమోదు అధికారి, తహసీల్దార్ దేవరాజ్ తెలిపారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారన్నారు.ఓటర్లు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. కొత్తగా పేరు నమోదు, తొలగింపు, మార్పులు, సవరణల కోసం ఫారం-6, 7, 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ముఖ్యంగా 18, 19 ఏళ్ల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.

## మేడిపల్లిలో ఘనంగా త్రిద కిచెన్ ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న తుంగతుర్తి రవి, కొత్త రవి గౌడ్





ఆగస్టు 21,అరుణ ప్రభ... మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ వరంగల్ ప్రధాన రహదారిలో త్రిద కిచెన్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్ తదితరులు పాల్గొని త్రిద కిచెన్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందిస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. మేడిపల్లి ప్రాంతంలో కొత్త వ్యాపారాలు తమకు నచ్చిన సంస్థలు ప్రారంభం కావడం స్థానికంగా ఉపాధి అవకాశాలకు కూడా దోహదపడుతుందని, ముఖ్యంగా యువత వ్యాపార రంగంలోకి ప్రవేశించి తమ యొక్క ప్రత్యేకతను చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిద కిచెన్ నిర్వాహకులు, పవన్ గౌడ్, సోమయ్య, సాయిరాం గౌడ్, స్థానిక నాయకులు, వివిధ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

## వైభవంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు

### వాసవి దేవాలయంలో కన్నుల పండుగగా వరలక్ష్మీ నోములు



అరుణప్రభ 21 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని స్థానిక వాసవి దేవాలయంలో శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మి వ్రతాలు శ్రీ వాసవి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో



అర్చకులు తాటిపాముల నరసింహమూర్తి తాటిపాముల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో చాలా ఘనంగా జరిగాయి ఉదయమే వేకో జామున అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాలతో అభిషేకించి విశిష్ట అలంకరణ అనంతరం వరలక్ష్మి మాత అలంకరణలో వాసవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో చౌడవరపు మంజువాని, యిమ్మడి గీతారాణి , చౌడవరపు ఉష రాణి ,చౌడవరపు సుజాత. శ్రీరంగం సుభాషిని మరియు భక్తులు పాల్గొన్నారు

## నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి ఐక్య వేదిక

రాజ బహదూర్ వెంకట్రామిరెడ్డి గారి జయంతి వేడుకలులిఘనంగా నిర్వహించాలిరెడ్డి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రేపు అనగా 23/08/2026 శనివారం రోజునరాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ రెడ్డి సంఘాల్లో మరియు మండల జిల్లా రాష్ట్రస్థాయిలో రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి గారి జన్మదిన పురస్కరించుకొని వారి సేవలను స్మరించుకొని భవిష్యత్ తరాలకు రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి గారి యొక్క సేవలు వారు చేసినటువంటి గొప్ప గొప్ప సంస్కరణలను తెలియజేసే విధంగా వారిని స్మరించుకుంటూ రేపు అందరూ కూడా జన్మదిన వేడుకలనీ జరుపుకొని వారికి ఘన నివాళులు అర్పించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నాం నల్లవెల్లి కరుణాకర్ రెడ్డిస్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్రెడ్డి సంఘాల ఐక్య వేదిక

## పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

### రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**జిల్లా కలెక్టర్లు, నీటి పారుదల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ మంత్రి సమీక్ష**



నిజామాబాద్, ఆగస్టు 21 :రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, నీటి పారుదల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో



ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. నిర్వాసితులకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ భవేష్ మిశ్రా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయాల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 21, అరుణప్రభ న్యూస్:శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతానికి అధిక సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, శ్రీ మహాలక్ష్మి ఆలయాల్లో పోలీసులు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే, ఐపీఎస్ ఆదేశాల మేరకు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఆలయంలోని ప్రవేశ ద్వారాలు, పరిసర ప్రాంతాలు, భక్తులు సంచరించే ప్రదేశాలను పరిశీలించారు.తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని పోలీసులు తెలిపారు. భక్తులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా అన్ని భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## నాంపల్లిగుట్టపై సుందరీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విమానం ఏర్పాటు, ఇతర పనులను గడువులోగా పూర్తి చేయాలని సూచనలు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 21 (అరుణప్రభ న్యూస్): వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిగుట్టపై వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు.నాంపల్లిగుట్టపై పర్యాటకులను ఆకర్షించే విధంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విమానాన్ని ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే విమానాన్ని అక్కడికి తరలించారు. విమానం ఏర్పాటు పనులతో పాటు ఇతర సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పనులను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. విమానం ఏర్పాటు, సుందరీకరణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి భక్తులు, పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలునాంపల్లిగుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు కలెక్టర్‌కు స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, తహసీల్దార్ జయంత్ కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సినారె కళామందిరం సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### సినారె కళామందిరాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 21 (అరుణప్రభ న్యూస్):వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరం సుందరీకరణ పనులకు సంబంధించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం వేములవాడలోని సినారె కళామందిరం భవనం, పరిసరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కళామందిరం భవనానికి సుందరీకరణ పనులు చేపట్టడంతో పాటు మెరుగైన లైటింగ్, సీటింగ్, సౌండ్ సిస్టం, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన పనులను గుర్తించి పూర్తి స్థాయి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు.కళామందిరాన్ని ప్రజలకు మరింత సౌకర్యవంతంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, ఎంపీడీఓ, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

**భూసేకరణ కోసం రూ.2,800 కోట్లు విడుదలకు ఆమోదం: మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**




ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 21 (అరుణప్రభ న్యూస్): రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులపై సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తికావాలంటే పెండింగ్ భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్ల నిధుల విడుదలకు ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా భూసేకరణతో పాటు పునరావాస పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని సూచించారు.భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి ప్రాజెక్టుల పనులకు ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. నిర్వాసితులకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించాలని సూచించారు.జిల్లాలో పెండింగ్ పనులు పూర్తి చేయాలిరాజన్న సిరిసిల్ల జిల్లాలో శ్రీపాద ఎల్లంపల్లి, మధ్య మానేరు, కాళేశ్వరం ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం స్పష్టమైన ప్రణాళిక రూపొందించి, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే.ఎస్.బీ. కుమారి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి దయాకర్, ఎస్‌డీసీ శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారి ప్రశాంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం మహాధర్నా



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్, ఆగస్టు 21:పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జి.ఓ. నం.97తో పాటు “శక్తి (హ్రస్వునీఅ) స్కీమ్‌ను కూడా వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల వద్ద ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ, పాలిటెక్నిక్



విద్యార్థులకు ఇబ్బందులు కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి అరుణ్, సయ్యద్ జుబేర్, జిల్లా నాయకులు అనిల్, మనోజ్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భద్రతపై అవగాహనతో పాటు సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణాపై అప్రమత్తత అవసరం

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

అరుణప్రభ 21 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో బాలికల భద్రత, సైబర్ నేరాల నివారణ, మానవ అక్రమ రవాణా, భరోసా కేంద్రం సేవలు మరియు మహిళా భద్రతపై షీ టీం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారుమహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. పి. శబరీష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని షీ టీం ఎస్ఐ కుమారి. సునంద మరియు సైబర్ క్రైమ్ ఎస్ఐ కరుణాకర్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం, సైబర్ క్రైమ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. షీ టీం సేవలు -- బాలికలకు భద్రతపై అవగాహన షీ టీం ఎస్ఐ సునంద షీ టీం విధులు, బాధ్యతలు, షీ టీంను ఏ విధంగా సంప్రదించాలి, షీ టీం సిబ్బంది నిర్వహించే



నేరాలపై అప్రమత్తత అవసరం సైబర్ క్రైమ్ ఎస్ఐ కరుణాకర్ గారు




విధులు, మహిళలు మరియు బాలికల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించి, గోప్యతతో ఎలా పరిష్కరిస్తారనే అంశాలను వివరించారు. అలాగే పోక్సో యాక్ట్ ప్రాముఖ్యత, బాలికల రక్షణకు చట్టపరమైన భద్రత, టి సేఫ్ యాప్ వినియోగం గురించి అవగాహన కల్పించారువిద్యార్థినులు తమ లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణతో, శ్రద్ధగా చదువుకోవాలని, తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సునంద సూచించారు. సైబర్ వివిధ రకాల సైబర్ నేరాల గురించి విద్యార్థినులకు వివరించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులు, సందేశాలు, ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ లు వంటి సమాచారాన్ని ఎవరికీ వెల్లడించకూడదని, సైబర్ నేరానికి గురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు భరోసా కేంద్రం సేవలపై అవగాహన భరోసా కేంద్రం సిబ్బంది భరోసా కేంద్రం అందించే సేవలు, విధులు మరియు బాధ్యతల గురించి విద్యార్థినులకు వివరించారు. మహిళలు, బాలికలు ఏవైనా వేధింపులు, హింస లేదా ఇతర సమస్యలకు గురైనప్పుడు భరోసా కేంద్రం ద్వారా పొందగల సహాయం, కౌన్సెలింగ్ మరియు ఇతర సేవల గురించి అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సిబ్బంది మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి, అది ఏ విధంగా జరుగుతుంది, అక్రమ రవాణాకు గురయ్యే పరిస్థితులు ఏమిటి, దాని బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారుఅనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు..బాలికలు చట్టాలపై అవగాహన కలిగి, సైబర్ నేరాలు మరియు ఇతర ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, తమ భద్రతతో పాటు సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పోలీస్ అధికారులు పిలుపునిచ్చారుముఖ్యమైన హెల్ప్ లైన్ నెంబర్లు: అత్యవసర సహాయం: 112 ,మహబూబాబాద్ షీ టీం నెంబర్: 8712656935 ,సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్: 1930 ,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్: 1098 మహిళ హెల్ప్ లైన్ నెంబర్: 181 ,600 మంది విద్యార్థినులకు అవగాహనఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి అధ్యాపక సిబ్బంది మరియు సుమారు 600 మంది విద్యార్థినులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి, సుధారాణి, ప్రియాంక, ఏ హెచ్ టి యు సిబ్బంది హెడ్ కానిసే

## పర్యావరణహిత ప్యాకేజింగ్‌పై అవగాహన



ధర్మవరం, ఆగస్టు 21; (అరుణ ప్రభ న్యూస్)పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో భారతీయ ప్యాకేజింగ్ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హరిత ప్యాకేజింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సంస్థ రాష్ట్ర శాఖ నిర్వాహకులు డాక్టర్ మదన్ ఎం. మణిపట్టి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన ప్యాకేజింగ్, పర్యావరణ పరిరక్షణపై డాక్టర్ మదన్ అవగాహన కల్పించారు. సమకాలీన సమస్యలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలకు ఇబ్బందులు తప్పవని డాక్టర్ నరసింహులు అన్నారు. కార్యక్రమంలో చలపతి, నరేందర్ రెడ్డి, శివయ్య, నారాయణమూర్తి, బాలసుందరి తదితరులు పాల్గొన్నారు. మదన్ మణిపట్టిని స్వచ్ఛంద సేవకులు ఘనంగా సన్మానించారు.

## వరలక్ష్మీ వేడుకల్లో ఆలయాల్లో భక్తుల సందడి





ధర్మవరం, ఆగస్టు 21; (అరుణ ప్రభ న్యూస్)వరలక్ష్మీ పండుగ సందర్భంగా పట్టణంలోని గాయత్రీ దేవాలయం, సాలేవీధిలోని పెద్దమ్మతల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బ్రాహ్మణవీధిలోని గాయత్రీ దేవాలయంలో అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పట్టు వస్త్రాలు, పూలమాలలు, పంచలోహాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.పెద్దమ్మతల్లి ఆలయంలో పురోహితులు వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని లలితా సహస్రనామ పారాయణం చేశారు.

## కుస్తీలో ధర్మవరం విద్యార్థినికి స్వర్ణ పతకం



ధర్మవరం, ఆగస్టు 21; (అరుణ ప్రభ న్యూస్)అనకాపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో ధర్మవరం పి.ఆర్.టి. వీధికి చెందిన గుంజేపల్లి కిరణ్మయి స్వర్ణ పతకం సాధించింది. 49 కిలోల విభాగంలో ఆమె ఈ ఘనత సాధించింది.కిరణ్మయి ధర్మవరంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి, స్పోర్ట్స్ కోటాలో తిరుపతిలోని పద్మావతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. కుస్తీతో పాటు బాస్కెట్‌బాల్‌లోనూ ప్రతిభ కనబరిచి పలు రాష్ట్రాల్లో పోటీల్లో పాల్గొంది.కిరణ్మయి విజయంపై తల్లిదండ్రులు కవిత, వెంకటనారాయణ, బంధుమిత్రులు, క్రీడాకారులు అభినందనలు తెలిపారు. ధర్మవరం పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టడం గర్వంగా ఉందని కిరణ్మయి తెలిపింది.

## జాతీయ కరాటే పోటీలకు ధర్మవరం క్రీడాకారులు



ధర్మవరం, ఆగస్టు 21; (అరుణ ప్రభ న్యూస్)బెంగళూరులో ఆగస్టు 22, 23 తేదీల్లో నిర్వహించనున్న 9వ అఖిల భారత ఓపెన్ క్యోకుషిన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026లో సిరిపి వెంకటేష్ కరాటే అకాడమీ క్రీడాకారులు పాల్గొననున్నారు.అంతర్జాతీయ బుడో కరాటే సంస్థ ఆధ్వర్యంలో బెంగళూరులోని మోడ్రన్ ఇంగ్లీష్ నర్సరీ ప్రైమరీ హైస్కూల్‌లో ఈ పోటీలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా క్రీడాకారులు పాల్గొనే ఈ పోటీల్లో ధర్మవరం క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు.క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో రాణించి ధర్మవరం పేరును నిలబెట్టడమే తమ లక్ష్యమని అకాడమీ నిర్వాహకులు తెలిపారు.

## ఆర్డీటీ మైదానంలో హోరాహోరీ క్రికెట్ సమరం



ధర్మవరం, ఆగస్టు 21; (అరుణ ప్రభ న్యూస్): ధర్మవరం ఆర్డీటీ మైదానంలో జరుగుతున్న అటల్ బిహారీ వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్--3లో రెండో రోజు మూడు మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి. ఆరు జట్లు తలపడగా మోటుమర్ల, శివంపల్లి, జికేపి వారియర్స్ జట్లు విజయం సాధించాయి.తొలి మ్యాచ్‌లో తూమచర్ల ×× లయన్స్‌పై మోటుమర్ల జట్టు 7 వికెట్ల తేడాతో గెలిచింది. 89/8 పరుగులు చేసిన తూమచర్ల జట్టును, మోటుమర్ల 90/3తో అధిగమించింది. రాజుకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.రెండో మ్యాచ్‌లో దంపెట్ల యూత్‌పై శివంపల్లి 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దంపెట్ల 55/9 పరుగులు చేయగా, శివంపల్లి 58/2తో లక్ష్యాన్ని ఛేదించింది. కిరణ్ విరాట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు.మూడో మ్యాచ్‌లో అర్జున్ వారియర్స్‌పై జికేపి వారియర్స్ 9 వికెట్ల తేడాతో గెలిచింది. అర్జున్ వారియర్స్ 77/9 పరుగులు చేయగా, జికేపి వారియర్స్ 79/1తో విజయాన్ని అందుకుంది. ప్రతాప్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.మ్యాచ్‌లను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, బీజేపీ నాయకులు, సీనియర్ క్రికెట్ క్రీడాకారులు ప్రారంభించారు. విజేతలకు అవార్డులు అందజేసి అభినందించారు.

## బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్..

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, ఆగస్టు 22(రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 97ను రద్దుచేసి జీఓ 90 అమలు చేయాలని బీఆర్ఎస్ వి జిల్లా శాఖ అధ్యక్షుడు ధరణి రాజేష్(దీ=ాం ణఱర్‌తీఱష్ ్రాతీవంఱంవత్ ణష్టుతీఱఅ =ుంవంష్ట్ర) డిమాండ్ చేశారు. గురువారం ఉట్నూర్ లో జీవో 97 ను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆదేశల మేరకు +ా నెంబర్ 97ను రద్దు చేసి 90 ని అమలు పరచాలని లాల్ టెక్డి పాల్ టెక్నిక్ కలశాల ఆవరణలో బీఆర్ఎస్ వి నాయకులు కళాశాల విద్యార్థులతో కలిసి బిఆర్ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ధరణి రాజేష్ బి.ఆర్.ఎస్.వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 'శక్తి' పథకం, పాలిటెక్నిక్ కళాశాలల పునర్వ్యవస్థీకరణపై విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంటుందని విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే ఇలాంటి నిర్ణయాలను ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడడం ప్రభుత్వానికి అలవాటైందని పాలిటెక్నిక్ విద్యార్థులకు దీ.ఎవఎష్ట్ర సహా ఉన్నత విద్యకు ఉన్న అవకాశాలు ఎట్టి పరిస్థితుల్లోనూ దెబ్బతినకూడదని జి.ఓ. నం.97 వల్ల పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ పై విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే విధంగా ప్రభుత్వం కంకణం కట్టుకుందని విమర్శించారు. ఈ శక్తి పథకాన్ని అదేవిధంగా జీవో నెంబర్ 97 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 90 ని అమలులోకి తేవాలని కోరుతూ లేని ఎడల బిఆర్ఎస్వి తరఫున పెద్ద మొత్తంలో ఆందోళన చేస్తామని ధరణి రాజేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బొడ్డు నరేష్ రాథోడ్ అన్వేష్ కుమ్ర కోటేష్ కేంద్రే అశోక్ మదసు దినేష్ పవర్ రామ్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన యువత ఓటు హక్కు పొందాలి

**స్వయంగా ఫారం--6 నింపిన ఎమ్మెల్యే బొజ్జు**

**రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ . ప్రక్రియలో యువత భాగస్వామ్యం కావాలి**

**డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

ఉట్నూర్, ఆగస్టు 21: భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. యువతకు ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశంతో 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేలా రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. యువతే దేశ భవిష్యత్తు అని నమ్మిన రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభమైన ప్రక్రియలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ఒక యువకుడికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ స్వయంగా ఫారం--6 దరఖాస్తును నింపి, ఓటు హక్కు నమోదుకు శ్రీకారం చుట్టారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. బూత్ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమ పరిధిలోని 18 సంవత్సరాలు నిండిన యువతకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఫారం--6 దరఖాస్తు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తూనే.. నియోజకవర్గంలో విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేస్తూ.. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చేసిన అభివృద్ధి పనులతోనే టీఆర్ఎస్లో చేరికలు

**బోథ్ మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ రాష్ట్ర అబ్జర్వర్ రాథోడ్ బాపురావ్**

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 21 గత తొమ్మిది సంవత్సరాలు బోథ్ ఎమ్మెల్యేగా పనిచేసిన బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చేసిన అభివృ ద్ధితోనే ఇటీవల టిఆర్ఎస్ గ్రేట్ అబ్జర్వర్ గా ఎన్నికై టిఆర్ఎస్లో చేరిన సంద ర్భంగా పలు గ్రామాల క్యాడర్ నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్లో చేరు తున్నారు. వరుసగా గత నెల రోజుల నుండి బోథ్ నియోజక వర్గంలోని బోథ్ , ఇచ్చోడ, తలమడుగు, తాంసి తదితర మండలాల నుండి మహిళలు, కార్యకర్త లు భారీగా చేరి బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మద్దతు పలుకు తున్నారు. తొమ్మిద సంవత్సరాలు నిర్విరామంగా బోథ్ నియోజక వర్గం అన్ని గ్రామాల్లో పార్టీలకు అతీతంగా అభి వృద్ధి చేస్తూ ఆదర్శంగా నిలిచారు. ఆయ న పాత క్యాడర్ చెక్కు చెదరకుండా మళ్లీ తనవైపు తిప్పుకునేందుకు బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగం గానే బోథ్ నియోజక వర్గం లోని ఇచ్చోడ, నేరడిగొండ మండలాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు రాథోడ్ బాపు రావ్ సమక్షంలో టిఆడ్ఎస్ లో చేరి తమ సంఘీభావం ప్రకటించారు. గతంలో తె లంగాణ సాధన కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణె ధ్యేయంగా గతంలోకెసీఆర్ ప్రభుత్వం బి ఆర్ఎస్లో చేరి రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా గెలుపొంది బోథ్ నియోజక వర్గంలోని గిరిజన గ్రామాలు, గిరిజన తండాలు మంచినీటి సమస్య, సాగునీటి సమస్య, సీసీరోడ్లు, బిటి రోడ్లు, గ్రామ పంచాయతీ బిల్డింగ్లు, అంగన్వాడీ బిల్డింగ్లు, పాఠశాల భవనాల నిర్మాణాలు, చెరువులు, కుంటలు ఇలా ఒకటి కాదు రెండు కాదు కోట్లాది రూపాయల నిధులతో బోథ్ నియోజక వర్గ గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. ఆ యన చేసిన అభివృద్ధి పనులతోనే రోజురోజుకు ఆయన సమక్షంలో మహిళలు, మద్దతు దారులు పెద్దసంఖ్యలో టీఆర్ఎ స్లో చేరి రాథోడ్ బాపురావ్కు జేజేలు పలుకుతున్నారు. మళ్లీ ఎమ్మెల్యేగా గెలి పిస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బాపురావన్ను గెలిపిస్తామని శపథం చేస్తూ రాథోడ్ బాపురావ్ సమక్షంలోపా ర్టీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరు తున్నారు. తాను తనకు టికెట్రకున్న ప్పటికి అధైర్యపడకుండా మళ్లీ ప్రజల్లో తిరుగుతూ టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. టిఆర్ఎస్ స్ట్రే ట్ అబ్జర్వర్గా ఉన్న రాథోడ్ బాపురావ్ ప్ర జల సమస్యలపై నిరంతరంగా కృషి చేస్తూ వారికి అండగా నిలుస్తూ గ్రామాస్థాయిలో పార్టీ అభివద్దె ధ్యేయంగా తిరుగుతూ ముందుకు పోతున్నా రు. బోథ్ నియోజక వర్గంలో టిఆర్ఎస్ రోజురోజుకు పార్టీ పా అభివృద్ధి చెందడంతో టిఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపినట్లవుతుంది. మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ తొమ్మిదేళ్లు వెనుబడిన బోథ్ నియోజక వర్గాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిచారు. అ దేవిధంగా కుప్టి ప్రాజెక్టు మంజూరు కో సం కెసీరు ఎన్నోసార్లు విన్నవించారు. దీని అనుగుణంగానే అప్పుడే కుపి ప్రా జెక్టుకు మంజూరు చేయాలని విన్నవిం చారు. అదేతరహాలోనే మళ్లీ ప్రస్తుతంకు పి ప్రాజెక్టు తెరపైకి వస్తున్నట్లుతెలుస్తుం ది. ఏది ఏమైనప్పటికి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ గ్రామాల్లో తిరుగు తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో బాపురావ్ మద్దతుదారుల్లో టిఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపినట్ల వుతుంది. ఇప్పటి నుంచే వచ్చే అసెంబ్లీ ఎ న్నికల కోసం ఇప్పటి నుండే పకడ్బం దీగా రాథోడ్ బాపురావ్ తమ ప్రచారం చే స్తూ ప్రజల మన్ననలు కూడగట్టుకునేం దుకు కృషి చేస్తూ ముందుకు

## ,జాబితాలో ఓటుంది.. అనామలీస్లో చోటుంది

అదిలాబాద్ ఆగస్టు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ముసాయిదా విడుదలై నాలుగు రోజులు అవుతున్నా ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభం కాకపోవడం గందరగోళానికి దారితీస్తోంది. జిల్లాలో ఏకంగా 1,50,562 మందిని అనుమానిత(అనామలీస్), మ్యాపింగ్కాని ఓటర్ల జాబితాలో చేర్చారు. ముసాయిదా జాబితాలో వీరిని ప్రత్యేకంగా గుర్తించకుండా సాధారణ ఓటర్ల మాదిరి పేర్లను ప్రచురించారు. ఫలితంగా ఎవరికి నోటీసు వస్తుందో ఎవరికి రాదో తెలియని అయోమయం నెలకొంది.ఆదిలాబాద్ పట్టణం డైట్ కళాశాలలోని 266, 267, 2 పోలింగ్ కేంద్రాలు ఇవి. సర్ ప్రక్రియకు ముందు వీటి నంబర్లు 263, 264, 265 ఉండగా.. ఇప్పుడు నంబర్ల మార్పుతో ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. కలెక్టర్ రాజర్షిషా ఇక్కడి సముదాయంలోనే ఓటుహక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ బీఎల్ ఓలు తప్పా ఓటర్లు రాక కేంద్రాలు వెలవెలబోతున్నాయి.సర్ ప్రక్రియకు ముందు జిల్లాలో 4,66,784మంది ఓటర్లు ఉండగా.. ముసాయిదా జాబితాలో 4,03,625 మందికి చోటు దక్కింది. ఏకంగా 63,159 మందిని తొలగించారు.ఇప్పుడున్న ఓటర్లలో 1,32,833 మందిని అనుమానిత, 17,729 మంది మ్యాపింగ్కాని వారిగా గుర్తించి బీఎల్ఏ ల ద్వారా నోటీసులు అందించాల్సి ఉండగా.. నోటీసులు ఇవ్వకపోయినా ఆ ఓట్లు తుది జాబితాలో కనిపించవనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.బేల మండలం పార్డి-బి, దహేగాం, బేలలో ఇచ్చోడ మండలం అడెగాం-కె, బోథ్ మండలం న్యాకరత్వాడలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పడ్డాయి.జిల్లాలో 595 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. ఇప్పుడు 600కు చేరింది. వీటి పెరుగుదలతో పోలింగ్ కేంద్రాల నంబర్లలో మార్పు జరగడం ప్రధానంగా ఆదిలాబాద్ పట్టణ ఓటర్లను తికమక పెడుతోంది. అధికారిక వెబ్సైటులో పాత నంబరుతో వెతికితే పేరు కనిపించక ఇబ్బందులకు గురవుతున్నారు.నోటీసులు ఓటర్లకు చేరడంలో బీఎల్డీ, బీఎల్ఎల పాత్ర కీలకం కానుంది. ఈ విషయమై కలెక్టర్ రాజకీయ పార్టీలతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఇంటర్ విద్య...... కంప్యూటర్ బోధన

### గరి ఖర్చుల కోసం నిధులు

అదిలాబాద్ ఆగస్టు:ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు కంప్యూటర్ బోధనను చేరువ చేసేందుకు భారత ప్రభుత్వం, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, పాఠశాల విద్యా- అక్షరాస్యత చర్యలు తీసుకుంది. అవసరమైన నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్రశిక్షా కింద మంజూరు చేసింది. ఇప్పటికే తెర పద్ధతిన పాఠాలు బోధించేందుకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (ఐఎఫ్పీ)లను సమకూర్చిన విషయం తెలిసిందే. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రయోగ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర మాధ్యమిక విద్యాశాఖ ఉన్నతాధికారులు మార్గనిర్దేశం చేశారు. ప్రయోగాలకు అవసరమైన సామగ్రి, రసాయనాలు తదితర వాటి కోసం విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిధులు మంజూరు చేసింది. ఇలా పలు సంస్కరణలు తీసుకురావడంతో ప్రవేశాల సంఖ్య గత ఏడాదితో పోల్చుకుంటే ప్రస్తుతం పెరుగుతున్నాయి.

## నూతన మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,వేం నరేందర్ రెడ్డిని సన్మానించారు.

మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా - వేం నరేందర్ రెడ్డిను కలిసిన నూతన మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,ఎదళ్ల యాదవరెడ్డి,బైరు అశోక్ గౌడ్... - అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా...కేసముద్రం మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్.మహబూబాబాద్ జిల్లాలో కేసముద్రం, నెల్లికుదురు,ఇనుగుర్తి మండలాలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన చిలువేరు సమ్మయ్య గౌడ్,ఎదళ్ల యాదవరెడ్డి, బైరు అశోక్ గౌడ్ లు రాజ్యసభ సభ్యులు ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అందుకున్నారు. ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వేం మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేసి మానుకోట గడ్డను కాంగ్రెస్ అడ్డగా మార్చాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానుకోట జిల్లాకు వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి కనీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి పరుస్తున్నారని తెలిపారు. వాటిని ప్రజలకు వివరించాలని సంక్షేమ పథకాలను తెలియపరచాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహించవద్దని అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు నడవాలని సూచించారు. ఎవరైనా పార్టీని బలహీనపరచడానికి కుట్రలు పన్నిన తనకు తెలియపరచాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలోని ఎమ్మెల్యే,ఎంపీ, భూక్య ఉమా, భరత్ చందర్ రెడ్డి ల సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకు నడవాలన్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీని మానుకోటలో ఇతర ఏ పార్టీలు కూడా అందుకోలేనంత కార్యకర్తల బలంతో ఎదగాలన్నారు. అనంతరం నూతన మండల అధ్యక్షులు అయిన కేసముద్రం మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ను, ఇనుగుర్తి మండల అధ్యక్షులు బైరు అశోక గౌడ్, నెల్లికుదురు మండల అధ్యక్షుడు ఏదళ్ల యాదవరెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షులు వేం నరేందర్ రెడ్డిని సన్మానించారు.చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తానని చిలువేరు సమ్మె గౌడ్ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా బాధ్యతలను అప్పగించినందుకు ఎంపీ వేం నరేందర్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ కు, స్థానిక ఎంపీ బలరాం నాయక్ కు ఎమ్మెల్యే మురళి నాయక్ కు, జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమా కు, భరత్ చందర్ రెడ్డి కి,చైర్మన్ గంట సంజీవరెడ్డికి,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తన పై బాధ్యతను మరింత పెంచిందని ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, తనకు అప్పగించిన బాధ్యత లక్ష్యంగా పని చేస్తానని ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ తెలిపారు.అలాగే మరో పది రోజులలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.పాత అధ్యక్ష కార్యదర్శులు అందరు కలిసిరావాలని పిలుపునిచ్చారు.మండలంలో అభివృద్ధి ఎంత నాణ్యతగా జరుగుతుందో అలాగే వేం నరేందర్ రెడ్డికి రిటర్న్ గిఫ్ట్ గా జరగబోయే ఎన్నికలలో సత్తాచాటి ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ తెలిపారు.

## కాటమయ్య రక్ష కవచం పంపిణీ.

తెలంగాణ . ఆగస్టు 21. మునుగోడు. గుట్ట కింది అన్నారం గ్రామంలో సర్పంచ్ ఎమ్. మల్లికార్జున్ రెడ్డి. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న ఆధ్వర్యంలో కాటమయ్య రక్ష కవచం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న పాల్గొని మాట్లాడుతూ, గీత కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న రక్షణ పరికరాలను సంఘంలోని ప్రతి సభ్యుడికి అందించాలని కోరారు. గీత కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించేలా సేఫ్టీ పరికరాలు, రక్షణ కవచాలు ప్రతి కల్లుగీత కార్మికులకు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడువేముల సత్తయ్య రమేష్, వెంకన్న, శంకర్, శివరాం, నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## మీ ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణం వంటిది

**ప్రత్యేక నూతన ఓటరు ముసాయిదాలో మీ పేరు ఉందా లేదా ఒక్కసారి సరిచేసుకోండి**

**కొందుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి**

21 కొందుర్గ్..ఇటీవల తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో సమగ్ర ఓటరు ప్రత్యేక పరిశీలన.. సర్.. పూర్తి అయినందున భారత ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటరు మ ముసాయిదాను విడుదల చేసింది ఈ ఓటరు ముసాయిదా మీ గ్రామ బూత్ లెవెల్ అధికారి దగ్గర మీ గ్రామ పంచాయతీ కార్యదర్శి దగ్గర మీ గ్రామపంచాయతీ కార్యాయం లో ప్రచురితం చేసి ఉన్నారు కాబట్టి మీరు మీ ఓటరు జాబితాలో నమోదై ఉన్నారా అలాగే మీ కుటుంబ సభ్యులు మీ బంధు మిత్రుల పేర్లు నమోదు అయ్యాయా లేదా ఒకవేళ మీ పేర్లు నమోదు కాకుంటే మీకు అర్హత ఉంటే ఓటరు నమోదు దరఖాస్తు ఫారం 6 ద్వారా మీరు వెంటనే మీ ఆధార్ కార్డు జతచేసి మీ బి ఎల్ ఓ కు నేడే సమర్పించండి ఓటరుగా నమోదు కాండీ మీ ఓటుమీ హక్కు అని కొందుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి మండల ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు..

## రూపారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం.

- నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలి.

- తాండూర్ ప్రైవేట్ టీచర్స్ ఫోరం

తాండూర్: నల్గొండ జిల్లాలో ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని తాండూర్ ప్రైవేట్ టీచర్స్ ఫోరం అన్నారు. శుక్రవారం(టీపిటీఎఫ్) వికారాబాద్ జిల్లా, తాండూర్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద సంతాప సభ నిర్వహించారు. ఈ క్రమంలో రూపారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రూపారెడ్డి హత్య అత్యంత బాధాకరమైన ఘటన అని, దీనిపై ఉపాధ్యాయ సమాజం తీవ్రంగా కలత చెందిందన్నారు. నిందితులను గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, విద్యాసంస్థల సిబ్బందికి ప్రభుత్వం పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించడంతో పాటు డ్రగ్స్, గంజాయి, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రూపారెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరి రాజ్‌కుమార్, సోమశంకర్, పరియాద రామకృష్ణ, మోహన్ కృష్ణ గౌడ్, వెంకటేష్, శ్రీనివాస్, అశోక్, శివకుమార్, కీర్తి శర్మతో పాటు పలువురు టీపిటీఎఫ్ ఉపాధ్యాయులు, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా వెంటనే రాజీనామా చేయాలి.

### నల్లగొండ జిల్లా కోర్టు మందు ఐలు ఆధ్వర్యంలో నిరసన.

### ఆలిండియా లాయర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య.

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా అనుస రిస్తున్న ఏకపక్ష, అప్రజాస్వామిక, రాజకీయ పక్షపాత వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయన వెంటనే బీసీఐ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం నల్లగొండ జిల్లా కోర్టు మందు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చెయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ మనన్ కుమార్ మిశ్రా పద్నాలుగు సంవత్సరాలకు పైగా బీసీఐ చైర్మన్ గా కొనసాగుతూ, చట్టబద్ధమైన ప్రజాస్వామిక సంస్థలో అధికారాన్ని వ్యక్తిగతంగా కేంద్రీకరించడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏ రాజకీయ పార్టీకి లేదా ప్రభుత్వానికి అనుబంధ సంస్థ కాదని, దేశంలోని న్యాయవాదులందరికీ ప్రాతినిధ్యం వహించాల్సిన స్వతంత్ర చట్టబద్ధ సంస్థ అని తెలిపారు. బీసీఐ అధికారిక పదవి, లెటర్హెడ్ను రాజకీయ ప్రకటనలకు ఉపయోగించడం సంస్థ స్వతంత్రతను, విశ్వసనీయతను దెబ్బతీస్తుందని విమర్శించారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 2026 బ్యాచ్ పట్టభద్రులను న్యాయవాదులుగా నమోదు చేయవద్దని రాష్ట్ర బార్ కౌన్సిళ్లకు ఆదేశాలు జారీ చేయడం పూర్తిగా ఏకపక్షమైన,చట్టవిరుద్ధమైన చర్యగా పేర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు శాంతియుతంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినందుకు మొత్తం బ్యాచ్ను శిక్షించడం రాజ్యాంగ విలువలకు, న్యాయవాదుల చట్టం-1961 నిబంధనలకు విరుద్ధమన్నారు.అనంతరం ఆదేశాల ను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పినప్పటికీ, విద్యార్థుల వృత్తిపరమైన భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన బాధ్యత నుంచి చైర్మన్ తప్పించుకోలేరని స్పష్టం చేశారు.ప్రజాస్వామికంగా ఎన్నికైన రాష్ట్ర బార్ కౌన్సిళ్ల స్వతంత్రతలో జోక్యం చేసుకోవడం, ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తులను నామినేషన్ల ద్వారా అధికారస్థానాల్లో నియమించడం, ఎన్నికల ఫలితాల తర్వాత సభ్యుల సంఖ్యను పెంచి ఓడిపోయిన అభ్యర్థులను కౌన్సిళ్లలో కి తీసుకురావడానికి ప్రయత్నించడం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమన్నారు. న్యాయవిద్య ప్రమాణాలు, న్యాయ కళాశాలల తనిఖీలు, అనుమతులు, విరాళాల సేకరణకు సంబంధించి వస్తున్న తీవ్రమైన ఆరోపణలపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీసీఐ ప్రజాస్వామిక, స్వతంత్ర, చట్టబద్ధ స్వభావాన్ని పరిరక్షించేందుకు, మనన్ కుమార్ మిశ్రా రాజకీయ పక్షపాత-అప్రజాస్వామిక వ్యవహారశైలికి నిరసన వ్యక్తం చేయడం జరిగింది అని అన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కోల్పోయిన గౌరవం, విశ్వసనీయత, ప్రజాస్వామిక స్వభావాన్ని పునరుద్ధరించేందుకు మనన్ కుమార్ మిశ్రా వెంటనే బీసీఐ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పందెనపల్లి బ్రహ్మచారి జిల్లా నాయకులు డి నర్సాజి, భీమగాని గణేష్, ఎన్ రాములు, పి శేఖర్, దుర్గాప్రసాద్, మురళీకృష్ణ, నాగరాజు, స్వామినాథ్, సతీష్, నితీష్, రతన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై టీడీపీ నేత హర్షం



ఏలూరు జిల్లా, చింతలపూడి, ఆగస్టు 21 స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం పట్ల చింతలపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బీసీ నాయకులు చింతం విష్ణుమూర్తి హర్షం వ్యక్తం చేశారు.క్యాబినెట్ నిర్ణయానికి ఆమోదం ప్రకటిస్తూ ఆయన ప్రకటన చేయడం బీసీ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం మరింత పెరిగేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమైనదని ఆయన అన్నారు.బీసీల సంక్షేమం, అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రివర్గానికి చింతం విష్ణుమూర్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో బోల్తా.. మొరెపల్లి గ్రామ మహిళా కూలీ దుర్మరణం



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 21 పొట్టకూటి కోసం రోజు మాదిరిగానే కూలి పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా మండలంలోని కామక్కపల్లి వద్ద ఆటో బోల్తాపడి జ్యోతి (32) అనే మహిళా కూలీ దుర్మరణం చెందగా మరి కొందరికి గాయాలయ్యాయి. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.కళ్యాణదుర్గం మండలం మోరేపల్లికి చెందిన 14 మంది కూలీలు కంబదూరు మండలం ములకనూరుకు పనుల నిమిత్తం ఉదయం వెళ్లారు. సాయంత్రం ఆటోలో తిరిగి వస్తుండగా కామక్కపల్లి వద్ద ఆటో అదుపుతప్పి రోడ్డు పైనే బోల్తాపడింది. ప్రమాదంలో జ్యోతిపై ఆటో పడగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. రాములమ్మ, తిప్పమ్మ,చిత్రక్క, పార్వతమ్మ, రుద్రమ్మ, రామలక్ష్మి, డ్రైవర్ గురుస్వామితోపాటు మరో ఆరుగురికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వస్పత్రికి తరలించారు. మృతురాలికి భర్త, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆమె మృతితో వారు కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకొన్న గ్రామీణ సీఐ గంగాధర సిబ్బందితో సంఘటనా స్థలం చేరుకుని వివరాలు ఆరా తీసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పరామర్శకి వెళ్లిన ఏలూరు జిల్లా టిడిపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ జగ్గవరపు ముత్తారెడ్డి

ఏలూరు జిల్లా, లింగపాలెం, ఆగస్టు 21)ఏలూరు జిల్లా లింగపాలెం మండలం మఠంగూడెం గ్రామంలో



అకాల మరణం చెందిన టిడిపి పార్టీ సీనియర్ నాయకులు గంట సాయి కృష్ణ, కుటుంబాన్ని పరామర్శించిన ఏలూరు జిల్లా టిడిపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ జగ్గవరపు ముత్తారెడ్డి, మఠంగూడెం గ్రామపార్టీ అధ్యక్షులు తూంపాటి కిషోర్, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు అన్నప్పనేని వెంకన్న బాబు, ఇసుక శ్రీను, చినబాబు, సోంబాబు, జాస్తి శ్రీను,రాయంకుల సిటీ, తదితర నాయకులు పాల్గొని గంటా సాయి కృష్ణ ఫొటో కి నివాళు లర్పించారు.

## ఏలూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ 82వ జన్మదినోత్సవం వేడుకలు



ఏలూరు జిల్లా, ఏలూరు, ఆగస్టు 21 )ఏలూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ 82 వ జన్మ దినోత్సవ ఏలూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ 82 వ జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాజనాల రామ్మోహన్ రావు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్ మోహన్ రావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఈ దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేశారని ఢిల్లీ నుంచి నేరుగా గ్రామస్థాయికి పంచాయితీకి నిధులు కేటాయించారని , నగర పాలక బిల్లు ప్రవేశపెట్టి మహిళలకు బీసీలకు స్థానిక సంస్థలలో 33% రిజర్వేషన్ కల్పించారని యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి భాగస్వామ్యం చేసిన ఘనత రాజీవ్ గాంధీ కి దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు కొనియాడారు జిల్లా రాజీవ్ గాంధీ అభియాన్ అధ్యక్షులు మంతెన నరసింహారావు ఏలూరు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ ఏలూరు సిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బురదగుంట లివిన్ క్రిస్టియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండు బోయిన చంద్రశేఖర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనుకోజు శ్రీనివాసరావు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌడు రంగబాబు కొమ్మన సాంబశివరావు బురదగుంట క్రాంతి దాసరి రాంప్రసాద్ పులి మార్కండేయులు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పెద్దిరెడ్డి పద్మ సేవాదళ్ సుబ్బారావు సుమారుగా 100 మంది కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం స్వీట్లు పంచి పెట్టినారు.స్ అధ్యక్షులు శ్రీ రాజనాల రామ్మోహన్ రావు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్ మోహన్ రావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఈ దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేశారని ఢిల్లీ నుంచి నేరుగా గ్రామస్థాయికి పంచాయితీకి నిధులు కేటాయించారని , నగర పాలక బిల్లు ప్రవేశపెట్టి మహిళలకు బీసీలకు స్థానిక సంస్థలలో 33% రిజర్వేషన్ కల్పించారని యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి భాగస్వామ్యం చేసిన ఘనత రాజీవ్ గాంధీ కి దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు కొనియాడారు జిల్లా రాజీవ్ గాంధీ అభియాన్ అధ్యక్షులు మంతెన నరసింహారావు ఏలూరు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ ఏలూరు సిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బురదగుంట లివిన్ క్రిస్టియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండు బోయిన చంద్రశేఖర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనుకోజు శ్రీనివాసరావు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌడు రంగబాబు కొమ్మన సాంబశివరావు బురదగుంట క్రాంతి దాసరి రాంప్రసాద్ పులి మార్కండేయులు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పెద్దిరెడ్డి పద్మ సేవాదళ్ సుబ్బారావు సుమారుగా 100 మంది కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం స్వీట్లు పంచి పెట్టినారు.

## రాజీవ్ గాంధీ 83వ జయంతి వేడుకలు



ఏలూరు జిల్లా, ఏలూరు, ఆగస్టు 21)ఏలూరు: మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 83వ జయంతి సందర్భంగా ఏలూరు సిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బురదగుంట లెవిన్ క్రిస్టియన్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రోగులను పరామర్శించి, వారికి పండ్లు పంపిణీ చేశారు. రాజీవ్ గాంధీ సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలకు, ముఖ్యంగా అవసరంలో ఉన్నవారికి సేవ చేయడం తమ బాధ్యత అని యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలూరు సిటీ యూత్ కాంగ్రెస్ సభ్యులు కప్పల చిన్నబాబు, వుట్టల సునీల్, ఇసాపురి కిరణ్, బురదగుంట హేమంత్ తదితరులు పాల్గొన్నారు.




## భారత ఉపరాష్ట్రపతి ఈనెల 24వ తేదీన ముసునూరు మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న దృష్ట్యా ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు.



ఏలూరు జిల్లా, ముసునూరు, ఆగస్టు 21)ఏలూరు/ ముసునూరు, ఆగష్టు, భారత ఉప రాష్ట్రపతి ఈనెల వ తేదీన ముసునూరు మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్న దృష్ట్యా ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను ఏలూరు ఐజిపి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ లతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిపాడ్ ఏర్పాటు చేసే ప్రదేశం, బహిరంగ సభాస్థలి, వాహనాల కాన్వాయ్ రూట్లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గౌర్మెట్ పాప్‌కార్నికా సంస్థ ఆవరణలో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ భారత ఉప రాష్ట్రపతి శ్రీ సి.పి . రాధాకృష్ణన్ ఈనెల 24వ తేదీ నూజివీడు నియోజకవర్గం ముసునూరు లోని గౌర్మెట్ పాప్‌కార్నికా సంస్థ ఆధ్వర్యంలో నూతన పాప్‌కార్న్ సీడ్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ లు పాల్గొనే అవకాశం ఉందన్నారు. వీరితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా పాప్‌కార్న్ ఉత్పత్తికి కృషిచేస్తున్న రైతులు, భాగస్వాములను ఉప రాష్ట్రపతి సన్మానిస్తారన్నారు. ఉప రాష్ట్రపతి విచ్చేసే హెలిపాడ్ పనులను , రోడ్ల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉప రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలలో పూర్తి పారిశుద్ధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యంత ప్రముఖుల పర్యటన సందర్భంగా గౌర్మెట్ పాప్‌కార్నికా సంస్థ ప్రతినిధులతో సమన్వయము చేసుకుని ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉప రాష్ట్రపతి పర్యటించే పర్యటన లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం గౌర్మెట్ పాప్‌కార్నికా ఫ్యాక్టరీ లో వివిధ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి హబీబ్ భాషా, డిపిఓ మల్లికార్జునరావు, ఆర్ అండ్ బి ఎస్ఈ విజయరత్నం, డిఎంహెచ్ఓ డా.శోభ, డిసిహెచ్ఎస్ బేబీ కమల, ట్రాన్స్కో ఎస్ఈ అంబేద్కర్ , ఎస్సి కార్పొరేషన్ ఈడి ఎం. ముక్కంటి, గౌర్మెట్ పాప్‌కార్నికా సంస్థ సీఈఓ వై. యుగంధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## దశాబ్దాల రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే మద్దిపాటి



గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 21 ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం నుంచి, వీరిశెట్టిగూడెం అడ్డరోడ్డు వరకు, సుమారు 7 కిలోమీటర్లు రహదారి పూర్తిగా ధ్వంసమై, ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్న సందర్భంలో, ప్రజల కష్టాలను, ప్రత్యక్షంగా చూసిన, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గారు సీసీ మరియు బీటీ రోడ్ నిర్మాణానికి 3కోట్ల 50లక్షల రూపాయల శాస్కి నిధులు మంజూరు చేయించారు, శుక్రవారం తిమ్మాపురం. గ్రామం లోభూమి పూజ చేసి రోడ్ పనులు ప్రారంభించిన, ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాస్ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోపాలపురం నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి, అహర్నిశలు కృషి చేస్తున్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు కి, నియోజకవర్గ ప్రజలందరూ అండగా ఉండాలని, ఆయన అన్నారు, రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి నా శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు కి ద్వారకాతిరుమల మండలం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ, ఏపూరి దాలయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంటా శ్రీనివాస రావు ఎంపీటీసీ సభ్యులు,కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ మాజీ ఎంపీటీసీ లు ఘంటా చంద్రశేఖర్ పెండ్లి నాగరాజు కూచింపూడి శ్రీను మండల ఐటీడీపి అధ్యక్షులు ఏపూరి కిషోర్ క్లస్టర్ ఇంచార్జి పాకలపాటి మధు గ్రామ పార్టీ నాయకులు, కాను మిల్లి విష్ణు మల్లాది రాము యాలబాకు రాంబాబు గరిమెళ్ళ నరసింహ రావు గారు తదితరులు పాల్గొన్నారు



## బూదగవి యాత్రకు బయలుదేరిన సవిత్ర వ్రత దీక్షాపరులు

ప్రతినిధి ఆగస్టు 21 భీమవరందక్షిణాయణ పుణ్యకాల సవిత్ర వ్రత దీక్ష(రిషి మాల ధారణ) 16 రాత్రుల




నియమావళిని పూర్తి చేసుకున్న రిష్యులు, దీక్షా విరమణ కార్యక్రమం నిమిత్తం నేడు దక్షిణాభిముఖంగా ఉన్న అతి ప్రాచీన ఏకైక సూర్య దేవాలయమైన బూదగవి శ్రీ సూర్యనారయణ స్వామి క్షేత్రానిక బయలుదేరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన రిష్యులు ఈ యాత్రకు శ్రీకారం చుట్టారు.సూర్య మానస పుత్రులు, శ్రీ అర్కరిషి మహగురువుగారి ఆధ్వర్యంలో 2024లో ప్రపంచానికి అందించబడిన మహాయోగమైన ఈ సవిత్ర వ్రత దీక్ష, ఈ ఆరో పర్యాయంలో అనేక మంది సాధకులు (దీక్షాపరులు) బూదగవి క్షేత్రంలో సూర్య భగవానుని సన్నిధిలో, శ్రీ అర్కరిషి మహగురువుగారి సమక్షంలో, దీక్షా విరమణ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ అర్కరిషి మహాగురువుగారు దీక్షాపరులకు, భక్తులకు లోక కళ్యాణార్థం శుభాశీస్సులు అందించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఎస్ఐ వీరబాబు కఠిన చర్యలు మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు



అల్లూరి జిల్లా చింతపల్లి, ఆగస్టు 21: మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చింతపల్లి పోలీసులు కొరడా ఝళిపిస్తున్నారు. చింతపల్లి ఎస్ఐ జి. వీరబాబు ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల క్షణాల్లోనే ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని వాహనదారులకు సూచించారు. “మద్యం సేవిస్తే వాహనం నడపొద్దు.. కుటుంబాన్ని, మీ ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టొద్దు” అంటూ అవగాహన కల్పించారు.ఎస్ఐ వీరబాబు సూచనలుమద్యం సేవించిన తర్వాత వాహనం నడపకూడదు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్ వినియోగించకూడదు.వేగం కంటే ప్రాణం ముఖ్యమని గుర్తుంచుకోవాలి.రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి.రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలి.“ఇంట్లో మన కోసం ఎదురు చూసే కుటుంబ సభ్యులను గుర్తు చేసుకుని వాహనం నడపండి. ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం బాధను మిగిల్చవచ్చు” అని ఎస్ఐ వీరబాబు వాహనదారులకు సూచించారు.మద్యం సేవించి వాహనం నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజల భద్రతే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్ఐ జి. వీరబాబు తెలిపారు.



## డ్రైనేజీ కాలువకు విముక్తి.. ముందుండి పనులు చేయించిన మాజీ సర్పంచ్ ముత్తరెడ్డి



కోసిగి మండలం, ఆగష్టు 21):కోసిగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో డ్రైనేజీ కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం, ముళ్లకంపను జేసీబీ సహాయంతో శుక్రవారం తొలగించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ముత్తరెడ్డి సమస్యను గుర్తించి వెంటనే స్పందించి, జేసీబీని ఏర్పాటు చేసి శుభ్రత పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. దీంతో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా మారి విద్యార్థులు, స్థానికులకు ఇబ్బందులు తొలగాయి. ప్రజా సమస్యల పరిష్కారంలో ముత్తరెడ్డి ఎప్పుడూ ముందుంటారని ప్రజలు అభినందించారు.

## పోలవరం సర్కిల్ పోలీసులకు నేర పరిశోధన, పరేడ్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం..

### పోలవరం డీఎస్పీ కె. జయకృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ...



పోలవరం ఆగస్టు 21(జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పోలవరం డీఎస్పీ కె. జయకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పోలవరం మండలం కార్మెల్‌పురం సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మైదానంలో పోలవరం సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బందికి ప్రత్యేక పరేడ్ మరియు నేర పరిశోధనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలవరం పోలీస్ స్టేషన్ ఎస్సై పి. అప్పారావు, కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్ ఎస్సై వి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు.శిక్షణలో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేర దర్యాప్తు చేపట్టే విధానం, నేరం జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం, నేరస్థల పరిశీలన నివేదికను పద్ధతి ప్రకారం రూపొందించడం వంటి అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.నేరస్థలాన్ని ఫోటోగ్రఫీ చేసే విధానం, సీన్ ఆఫ్ అఫెన్స్‌ను ముందుగా ఏ విధంగా చిత్రీకరించాలి, నేరస్థలాన్ని భద్రపరిచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అక్కడ లభించే భౌతిక మరియు ఇతర సాక్ష్యాధారాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, భద్రపరిచి, స్వాధీనం చేసుకునే విధానాలపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించారు.అదేవిధంగా, నేరస్థలంలో కచ్చితమైన రఫ్ స్కెచ్ తయారు చేయడం, సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేయడం, సమర్థవంతమైన నేర పరిశోధనలో పాటించాల్సిన విధివిధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం వంటి అంశాలపై చర్చించారు. కోర్టులో నిలిచే విధంగా సాక్ష్యాధారాలను పకడ్బందీగా, శాస్త్రీయ పద్ధతిలో సేకరించాలని అధికారులకు మరియు సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా పోలవరం డీఎస్పీ కె. జయకృష్ణ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది అందరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, సమయపాలన పాటించాలని సూచించారు. ప్రజలతో మమేకమవుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు వ్యవస్థలో కూడా అవసరమైన మార్పులు చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా నేర పరిశోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి, దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పోలీసు సిబ్బంది వృత్తిపరమైన నైపుణ్యాలను, క్రమశిక్షణను మరియు నేర పరిశోధన ప్రమాణాలను పెంపొందించేందుకు ఇటువంటి పరేడ్‌లు, శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని డీఎస్పీ కె. జయకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలవరం ఎస్సై పి. అప్పారావు, కోయిలగూడెం ఎస్సై వి. చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ హెచ్ వీర్రారాజు, కానిస్టేబుళ్లు మురళీ,నరేశ్, స్వామి, సతీష్,రమేష్, కోటి, బుల్లిరాజు, షాజహాన్, గంగరాజు,నాగలక్ష్మి, సుజాత, రామకృష్ణ, మూర్తి మరియు కొయ్యలగూడెం పోలీస్ సిబ్బందిసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గ్రీవెన్స్ లో ప్రతి సమస్యకూ పరిష్కారం..ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

### గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులు స్వీకరించిన బోరగం ..



)పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు శుక్రవారం పోలవరం మండలం ప్రగడపల్లి లో ప్రత్యేక “గ్రీవెన్స్” (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని నిర్వహించారు వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజలు, మహిళలు, రైతులు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను శ్రీనివాసులు దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఆయన, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి.. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.“కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సమస్యకు న్యాయం జరుగుతుంది. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, పోలవరం సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంగిన వెంకట రమణ (కొండ) మాజీ జెడ్పీటీసీ కంజం సుభాషిణి, మాజీ ఎంపిటిసి వెంకటాచలం, ఆకుల రాజా కూటమి నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
www.arunaprabha.com
శనివారం - 22- ఆగష్టు - 2026

# సిమెంటు, ఇటుకలు, ఏఐ.. రియల్ ఎస్టేట్ కొత్త ఫార్ములా ఇదే!

## భారత రియల్ ఎస్టేట్ రంగంలో ఏఐ వినియోగం విస్తృతం




భారత రియల్ ఎస్టేట్ రంగం రూపురేఖలు వేగంగా మారుతున్నాయి. సిమెంట్, ఇటుకల వంటి సంప్రదాయ సామగ్రితో పాటు ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత ఈ రంగంలో కీలక శక్తిగా మారుతోంది. గతంలో కేవలం కస్టమర్లను ఆకట్టుకునే వర్చువల్ టూర్లు, చాట్‌బాట్‌లకు పరిమితమైన ఏఐ, ఇప్పుడు నిర్మాణ రంగం మూలాల్లోకి చొచ్చుకెళ్లి ప్రణాళిక, వ్యయ నియంత్రణ, ప్రాజెక్టుల నిర్వహణలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోంది. ప్రస్తుతం భారతదేశ రియల్ ఎస్టేట్ మార్కెట్ విలువ సుమారు 650 బిలియన్ డాలర్లు కాగా, 2047 నాటికి ఇది 5.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఇండియా బ్రాండ్ ఈక్విటీ ఫౌండేషన్ అంచనా వేసింది. ఈ భారీ వృద్ధిని అందుకోవాలంటే నిర్మాణంలో వేగం, సామర్థ్యం పెరగడం తప్పనిసరి. ఇక్కడే ఏఐ డెవలపర్లకు కొత్త మార్గాన్ని చూపిస్తోంది. రాబోయే ఏడేళ్లలో ఒక్క జనరేటివ్ ఏఐ వాడకం వల్ల రియల్ ఎస్టేట్ స్థూల విలువకు (+వాా) సుమారు ౹14-17 బిలియన్ల అదనంగా జత అవుతాయని జ్-పార్థినాన్, క్రెడాయ్ సంస్థల సంయుక్త నివేదిక పేర్కొంది. గతంలో ఏఐ అంటే డిజిటల్ మార్కెటింగ్, వ్యక్తిగత సిఫార్సులు మాత్రమే. కానీ ఇప్పుడు "ఏఐ ఏం చేయగలదు?" అనే ప్రశ్న స్థానంలో "మన తదుపరి ప్రాజెక్టులో ఏఐని ఎంత వేగంగా అమలు చేయాలి?" అనే చర్చ మొదలైంది. ఏ ప్రాజెక్టు ఎప్పుడు, ఎక్కడ నిర్మించాలి, ఖర్చు ఎంత అవుతుంది, నిర్మాణంలో ఎదురయ్యే రిస్క్‌లను ముందుగానే ఎలా గుర్తించాలి వంటి కీలక నిర్ణయాల్లో ఏఐ ప్రధాన పాత్ర పోషిస్తోంది.

ఏఐతో కలిగే ప్రయోజనాలు:

ఏఐ వాడకం వల్ల అమ్మకాల వేగం 30-50% పెరగడంతో పాటు, ప్రాజెక్టులను మార్కెట్లోకి విడుదల చేసే ప్రక్రియలో 30% వేగం పుంజుకుంటుందని అంచనా. సిబ్బంది ఉత్పాదకత 20-50% మేర మెరుగుపడుతుంది. భూమి కొనుగోలు ఒప్పందాలు 30-35% వేగంగా పూర్తవుతాయి. మాన్యువల్ రిపోర్టింగ్ శ్రమ 30-40% తగ్గుతుంది. రిస్క్‌లను ముందుగానే పసిగట్టడం ద్వారా ప్రాజెక్టుల పూర్తి సమయం 5-10% మెరుగుపడుతుంది. పవర్‌ప్లే, ఇంకర్స్ టెక్నాలజీస్ వంటి సంస్థలు అభివృద్ధి చేసిన ఏఐ టూల్స్.. ఇంజనీర్లు ఇచ్చే డ్రాయింగ్‌లు, సైట్ ఫోటోలు, వాయిస్ నోట్స్ వంటి అసంపూర్ణ డేటాను సైతం విశ్లేషించి కచ్చితమైన అంచనాలు అందిస్తున్నాయి. గతంలో రోజుల తరబడి పట్టే వ్యయ అంచనా పనులు ఇప్పుడు కొన్ని గంటల్లోనే పూర్తవుతున్నాయి. లగ్జరీ ఇళ్లలో ఏఐ ఆధారిత బయోమెట్రిక్ యాక్సెస్, స్మార్ట్ హోమ్ ఆటోమేషన్, నివాసితులను గుర్తించే లిఫ్టులు వంటివి వస్తున్నాయి. కార్పొరేట్ రియల్ ఎస్టేట్‌లోనూ ఏఐ వినియోగం వేగంగా పెరుగుతోంది. 2023లో 5% కంటే తక్కువగా ఉన్న కంపెనీలు, 2025 నాటికి 91% ఏఐని వాడేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయని జేఎల్ఎల్ డేటా చెబుతోంది. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయనే ఆందోళనలు ఉన్నప్పటికీ, ఇది ప్రధానంగా డాక్యుమెంటేషన్, రిపోర్టింగ్, అంచనాలు వేయడం వంటి పునరావృత పనులను మాత్రమే చేస్తుందని, తద్వారా ఇంజనీర్లు, ఇతర నిపుణులు కీలక నిర్ణయాలపై దృష్టి పెట్టేందుకు సమయం దొరుకుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం దేశంలోని సంఘటిత డెవలపర్లలో 15-20% మంది పూర్తిస్థాయిలో ఏఐని వాడుతుండగా, మరో 30-40% పైలట్ ప్రాజెక్టులు నడుపుతున్నారు. మొత్తంగా, భారత రియల్ ఎస్టేట్ రంగం తన భారీ లక్ష్యాలను చేరుకోవడంలో ఏఐ ఒక మార్కెటింగ్ సాధనంగా కాకుండా, ప్రధాన కార్యాచరణ శక్తిగా మారుతోందనడంలో సందేహం లేదు.

# ఉల్లిపాయ కోస్తే కన్నీళ్లు ఎందుకు వస్తాయి? ఈ 3 చిట్కాలతో ఇక ఆ బాధ ఉండదు!



ఉల్లిపాయ కోసినప్పుడు విడుదలయ్యే ఘాటు పదార్థంతో కళ్లలో మంట

ఆ మంటను తగ్గించేందుకు కళ్లు కన్నీళ్లను ఉత్పత్తి చేస్తాయి

ఉల్లిపాయను అరగంట ఫ్రిజ్‌లో ఉంచితే మంట తగ్గొచ్చు

పదునైన కత్తితో కోస్తే కన్నీళ్లు తగ్గే అవకాశం

గాగుల్స్ పెడితే రసాయనాల ఆవిరి కళ్లను చేరదు

ఉల్లిపాయ కోయడం మొదలుపెట్టగానే కళ్లలో నీళ్లు తిరుగుతాయి. ఎంత త్వరగా కోసినా.. అవి మాత్రం ఆగవు. అసలు ఉల్లిపాయకు, మన కన్నీళ్లకు సంబంధమేంటి? దీనంతటికీ ఓ చిన్న కెమిస్ట్రీ కారణం ఉంది. అంతేకాదు.. ఉల్లిపాయ కోసేటప్పుడు కన్నీళ్లు తగ్గించుకునేందుకు మూడు సింపుల్ ట్రిక్స్ కూడా ఉన్నాయి. ఉల్లిపాయను కోసినప్పుడు దాని కణాలు దెబ్బతింటాయి. దీంతో లోపల విడివిడిగా ఉన్న సల్ఫర్ సమ్మేళనాలు, 'అల్లినేస్' అనే ఎంజైమ్ ఒకదానితో ఒకటి చర్య జరుపుతాయి. ఫలితంగా 'ప్రొపానెథియల్-ఎస్-ఆక్సైడ్' అనే కంటికి మంట కలిగించే పదార్థం తయారవుతుంది. అది గాలిలో కలిసి కళ్లను తాకగానే కన్నీళ్లు వస్తాయి.

ఫ్రిజ్‌లో పెట్టి కోయండి

ఉల్లిపాయ కోయడానికి ముందు దాన్ని సుమారు అరగంట ఫ్రిజ్‌లో పెట్టండి. చల్లగా ఉన్న ఉల్లిపాయలో ఈ రసాయన చర్య కొంత నెమ్మదిగా జరుగుతుంది. దాంతో కళ్లకు చేరే ఘాటు ఆవిరి కూడా కొంత తగ్గుతుంది. ఫ్రిజ్ నుంచి తీసిన వెంటనే కోస్తే మంచి ఫలితం ఉండొచ్చు.

కత్తి పదునుగా ఉండాలి

మొద్దుబారిన కత్తితో ఉల్లిపాయను కోస్తే.. అది సరిగ్గా కోయడం కంటే ఎక్కువగా నలిగిపోతుంది. దాంతో ఉల్లిపాయలోని ఎక్కువ కణాలు దెబ్బతింటాయి. ఫలితంగా కళ్లకు మంట పెట్టే పదార్థం ఎక్కువగా బయటకు వస్తుంది. అందుకే పదునైన కత్తితో ఒక్కో ముక్కను వేగంగా, సాఫీగా కోయడం మంచిది. దీనివల్ల కన్నీళ్లు తగ్గడంతో పాటు కత్తి జారే ప్రమాదం కూడా తగ్గుతుంది.

కళ్లకు గాగుల్స్ పెట్టుకోండి

ఇది కాస్త విచిత్రంగా అనిపించినా.. బాగా పనిచేసే చిట్కా ఇదే. కిచెన్ గాగుల్స్ లేదా స్విమ్మింగ్ గాగుల్స్ పెట్టుకుని ఉల్లిపాయ కోస్తే ఆ ఘాటు ఆవిరి కళ్లను చేరదు. దీంతో కన్నీళ్లు వచ్చే అవకాశం బాగా తగ్గుతుంది. గాగుల్స్ లేకపోతే ఎగ్జాస్ట్ ఫ్యాన్ దగ్గర ఉల్లిపాయ కోయడం లేదా కిటికీ తెరిచి ఉంచడం కూడా ఉపయోగపడుతుంది. అయితే అన్ని ఉల్లిపాయలు ఒకేలా ఉండవు. కొన్ని రకాల ఉల్లిపాయలు ఎక్కువ ఘాటుగా ఉంటాయి. వాటిని కోసినప్పుడు కన్నీళ్లు కూడా ఎక్కువగా వస్తాయి. అంటే.. మీరు ఉల్లిపాయపై కోప్పడాల్సిన అవసరం లేదు. అది తనను తాను కాపాడుకునేందుకు చేసే ఓ చిన్న రసాయన ప్రక్రియే. మన

# రోజూ అవే బాయిల్డ్ ఎగ్స్‌తో విసుగొచ్చిందా?..
# ఈ సింపుల్ వెరైటీలు ట్రై చేయండి!

ప్రోటీన్ కోసం తినే ఉడికించిన గుడ్లు బోర్ కొట్టకుండా తినే మార్గాలు

చాట్ మసాలా, మిరియాల పొడితో రుచికరమైన స్నాక్స్‌గా మార్చుకోవచ్చు

ఉల్లిపాయ, టమాటాలతో ఎగ్ చాట్ లేదా బ్రెడ్ టోస్ట్‌పై అల్పాహారంగా తీసుకోవచ్చు

పెరుగు, కూరగాయలతో కలిపి శాండ్‌విచ్‌లు, సలాడ్లు, రోటీ రోల్స్ తయారు చేసుకోవచ్చు

ఈ పద్ధతులకు అదనపు వంట అవసరం లేకుండానే భోజనంలో వైవిధ్యం తీసుకురావచ్చు



ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్నవారు, బరువు తగ్గాలనుకునేవారు ప్రోటీన్ కోసం తరచుగా ఉడికించిన గుడ్లను తమ ఆహారంలో చేర్చుకుంటారు. అయితే, రోజూ ఒకేలా తినడం వల్ల త్వరగా బోర్ కొడుతుంది. కానీ, కొన్ని సింపుల్ చిట్కాలతో అవే బాయిల్డ్ ఎగ్స్‌ను ఎంతో రుచికరమైన స్నాక్స్‌గా, తేలికపాటి భోజనంగా మార్చుకోవచ్చు. దీనికోసం వంటింట్లో ఉండే సాధారణ పదార్థాలే సరిపోతాయి. ఎలాంటి అదనపు వంట అవసరం లేకుండానే వీటిని క్షణాల్లో సిద్ధం చేసుకోవచ్చు.

త్వరిత స్నాక్స్, చాట్‌గా..

ఉడికించిన గుడ్డును రెండు ముక్కలుగా కోసి, దానిపై కొద్దిగా చాట్ మసాలా, మిరియాల పొడి, కారం, నిమ్మరసం చల్లుకుంటే నిమిషాల్లో మసాలా స్నాక్ సిద్ధమవుతుంది. లేదా గుడ్లను చిన్న ముక్కలుగా కట్ చేసి, అందులో సన్నగా తరిగిన ఉల్లిపాయ, టమాటా, కీర దోస, కొత్తిమీర వేసి, నిమ్మరసం, చాట్ మసాలా కలిపితే రుచికరమైన 'ఎగ్ చాట్' రెడీ అవుతుంది. ఇది సాయంత్రం వేళల్లో తినడానికి అద్భుతంగా ఉంటుంది.



అల్పాహారంలో కొత్తగా..

ఉదయం బ్రేక్‌ఫాస్ట్ కోసం, ఉడికించిన గుడ్డును మెత్తగా చేసి, గోధుమ బ్రెడ్ టోస్ట్‌పై స్ప్రెడ్ చేయాలి. దానిపై మిరియాల పొడి, చిల్లీ ఫ్లేక్స్, టమాటా ముక్కలు వేసుకుంటే సరి. మరింత క్రీమీగా కావాలనుకుంటే, గుడ్డుతో పాటు అవకాడోను కలిపి టోస్ట్‌పై పెట్టుకోవచ్చు. ఇది పోషకాలతో కూడిన మంచి అల్పాహారం. అలాగే, నీళ్లు తీసేసిన గట్టి పెరుగులో ఉడికించిన గుడ్లను మెత్తగా చేసి, మిరియాల పొడి, మూలికలు కలిపి శాండ్‌విచ్‌గా కూడా తయారు చేసుకోవచ్చు.

సలాడ్లు, రోల్స్‌గా..

గుడ్లతో స్పైసీ సలాడ్ కూడా చేసుకోవచ్చు. కీర దోస, లెట్యూస్, టమాటా, ఉల్లిపాయ ముక్కలలో ఉడికించిన గుడ్ల ముక్కలు వేసి, నిమ్మరసం, కొత్తిమీర, పుదీనా వంటివి కలిపితే సరి. అదేవిధంగా, ఉడికించిన గుడ్ల ముక్కలను మొలకెత్తిన పెసలు, కీర, టమాటాలతో కలిపి, కొద్దిగా మసాలాలు జోడిస్తే అధిక ప్రోటీన్లు ఉండే బౌల్ సిద్ధమవుతుంది. గుడ్లను ముక్కలుగా కోసి, కూరగాయలు, చట్నీతో కలిపి రోటీ లేదా చపాతీలో రోల్ చేసుకుంటే 'ఎగ్ రోల్'గా తినొచ్చు. ఈ పద్ధతుల వల్ల గుడ్లలోని పోషక విలువలు ఏమాత్రం తగ్గకుండా, రోజూ తినే భోజనంలో వైవిధ్యం తీసుకురావచ్చు. ఇది రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం అందిస్తుంది.

# పేగుల్లో మంచి బ్యాక్టీరియా కేవలం జీర్ణ వ్యవస్థకే కాదు,
# వీటికి కూడా అవసరమే..!



ఇప్పటికే చాలా మందికి ప్రోటీన్ తీసుకోవడం, స్ట్రెంగ్త్ ట్రైనింగ్, ఎక్కువ కాలరీలు తీసుకోవడం కండరాల పెరుగుదలకు ముఖ్యమని తెలుసు. అయితే, ఇటీవల జరిగిన ఒక అధ్యయనం కండరాల శక్తి, శారీరక పనితీరును ప్రభావితం చేసే మరో ముఖ్య అంశాన్ని గుర్తించింది. పేగుల్లో ఉండే ఒక ప్రత్యేకమైన మంచి బ్యాక్టీరియా కండరాల బలం పెంచడంలో నేరుగా సహాయపడుతుందని ఈ పరిశోధన వెల్లడించింది. ఇది గట్-మసిల్ యాక్సిస్ అనే కొత్త భావనకు బలమైన ఆధారాలను అందిస్తోంది. అంటే పేగులలోని సూక్ష్మజీవుల వాతావరణం కండరాల పనితీరును ప్రభావితం చేస్తుంది. గట్-మసిల్ యాక్సిస్ అనేది జీర్ణవ్యవస్థ (గాస్ట్రోఇంటెస్టైనల్ ట్రాక్ట్), కండరాల మధ్య ఉండే ద్విముఖ సంబంధం. పేగుల ఆరోగ్యం కండరాల పరిమాణం, పనితీరును ప్రభావితం చేస్తుంది. అదే సమయంలో శారీరక వ్యాయామం కూడా పేగులలోని మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేందుకు దోహదపడుతుంది.

## పెరిగిన కండరాల పనితీరు..

గట్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం రోసిబ్యూరియా ఇనులినివోరాన్స్ (=శీంవఎబతీఱు ఱఅబశ్రీఱఅఱఙశీ-తీఱఅం) అనే మంచి బ్యాక్టీరియా కండరాల పనితీరుకు సహజ బూస్టర్‌లా పనిచేస్తుందని వెల్లడైంది. ఇది కేవలం ఆహారాన్ని జీర్ణం చేయడమే కాకుండా, కండరాలు నిర్మాణం అయ్యేందుకు, సమర్థవంతంగా పనిచేయడానికి సంకేతాలు పంపుతుంది. ఇక ఈ పరిశోధనల్లో కొన్ని ముఖ్యాంశాలను కూడా పరిశోధకులు గుర్తించారు. వృద్ధుల్లో ఈ బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారికి హ్యాండ్‌గ్రిప్ శక్తి దాదాపు 30 శాతం ఎక్కువగా కనిపించిందని గుర్తించారు. యువతలో ఈ బ్యాక్టీరియా శక్తి మాత్రమే కాకుండా స్టామినా పెరుగుదలతో కూడా సంబంధం కలిగి ఉంది. ఎలుకలపై చేసిన పరీక్షల్లో ఈ బ్యాక్టీరియా ఇచ్చిన గ్రూప్‌లో గ్రిప్ శక్తి 30 శాతం పెరిగింది. మనుషుల్లో కూడా ఈ బ్యాక్టీరియా అధికంగా ఉన్నవారికి లెగ్ ప్రెస్, బెంచ్ ప్రెస్ వంటి వ్యాయామాల్లో మెరుగైన ఫలితాలు కనిపించాయి.

## కండరాలకు శక్తిని ఇస్తుంది..

ఇక ఈ బ్యాక్టీరియా శరీరంలో అమినో ఆమ్లాల వినియోగాన్ని మార్చుతుంది. ఇది కండరాలకు అవసరమైన శక్తి మార్గాలను యాక్టివేట్ చేసి, కండర కణాలు అధిక శక్తిని ఉత్పత్తి చేసుకునేలా సహాయపడుతుంది. సాదారణంగా చెప్పాలంటే ఇది కండరాలకు ఇంధనం అందించే విధానాన్ని మెరుగుపరుస్తుంది. పేగుల్లో లక్షల కోట్ల సూక్ష్మజీవులు (మైక్రోబయోమ్) ఉంటాయి. వీటిలో రోసిబ్యూరియా వంటి మంచి బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారు, వ్యాయామం తక్కువ చేసినా కూడా సహజంగా బలంగా ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

## పేగుల ఆరోగ్యం మెరుగైతే..

పేగుల ఆరోగ్యం మెరుగైతే కండరాల శక్తి కూడా మెరుగవుతుంది. అందుకే కొన్ని అలవాట్లు పాటించడం ద్వారా గట్ మసిల్ యాక్సిస్‌ను మెరుగుపరుచుకోవచ్చు. దీని కోసం ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఇది మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఇది మైక్రోబయోమ్ వైవిధ్యాన్ని పెంచుతుంది. ప్రోబయోటిక్స్, ప్రీబయోటిక్స్ ఆహారంలో చేర్చాలి. ఇవి పేగుల సమతుల్యతను మెరుగుపరుస్తాయి. ఈ పరిశోధన ఒక ముఖ్యమైన విషయాన్ని చెబుతోంది. కండరాల పెరుగుదల కేవలం ప్రోటీన్ షేక్స్ లేదా బరువులు ఎత్తడంపైనే ఆధారపడదు. పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప్రోబయోటిక్స్ కూడా కండరాల బలం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# చికున్‌గున్యా తగ్గినా కీళ్ల నొప్పులు వీడట్లేదా?..
# నిపుణులు ఏం చెబుతున్నారు?

చికున్‌గున్యా తర్వాత వచ్చే కీళ్ల నొప్పులు వ్యాధి తిరగబెట్టడమే కానీ రీఇన్‌ఫెక్షన్ కాదు

శరీరంలో వైరస్ లేకపోయినా కీళ్లలో దాని అవశేషాలు నొప్పిని ప్రేరేపిస్తాయంటున్న నిపుణులు

10-15% మంది రోగులు ఏడాదికి పైగా దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతున్నారని వెల్లడి

45 ఏళ్లు పైబడిన వారు, మహిళల్లో ఈ సమస్య తిరగబెట్టే ముప్పు అధికం

దీర్ఘకాలిక నొప్పులకు వైద్యుల పర్యవేక్షణ, సరైన చికిత్స తప్పనిసరి


చికున్‌గున్యా బారిన పడి కోలుకున్న తర్వాత కూడా నెలలు, ఒక్కోసారి సంవత్సరాల తరబడి కీళ్ల నొప్పులు, వాపులు, కీళ్లు బిగుసుకుపోవడం వంటి సమస్యలు చాలా మందిని వేధిస్తుంటాయి. అయితే, ఇది మళ్లీ చికున్‌గున్యా వైరస్ సోకడం (రీఇన్‌ఫెక్షన్) కాదని, ఇది కేవలం వ్యాధి తిరగబెట్టడం (పోస్ట్-వైరల్ రిలాప్స్) మాత్రమేనని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. చికున్‌గున్యా ఒకసారి వస్తే, శరీరంలో దాన్ని ఎదుర్కొనే యాంటీబాడీలు దీర్ఘకాలం, కొన్నిసార్లు జీవితాంతం రక్షణ కల్పిస్తాయి. అందుకే.. మళ్లీ అదే వైరస్ సోకడం అనేది అత్యంత అరుదుగా జరుగుతుందని చెబుతున్నారు.

అసలు ఎందుకు తిరగబెడుతుంది?

చికున్‌గున్యా సోకినప్పుడు వైరస్ రక్తప్రవాహం నుంచి తొలగిపోయినా, దాని జన్యుపదార్థం (వైరల్ ఆర్ఎన్ఏ) లేదా ప్రోటీన్ల అవశేషాలు కీళ్లలోని సైనోవియల్ కణజాలం, మాక్రోఫేజ్‌ల వంటి భాగాల్లో ఉండిపోతాయి. ఈ అవశేషాలు స్థానికంగా రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపించి, వాపు, నొప్పికి కారణమవుతాయి. దీన్నే "పోస్ట్-చికున్‌గున్యా క్రానిక్ ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్" అని పిలుస్తారు. కొన్ని సందర్భాల్లో రోగనిరోధక వ్యవస్థ పొరబడి శరీరంలోని కీళ్ల కణజాలంపైనే దాడి చేస్తుంది. ఇది ఆటో ఇమ్యూన్ సమస్య తరహాలో ఉండి, నొప్పులను మరింత తీవ్రతరం చేస్తుంది. చాలా మంది రోగులు తమకు మళ్లీ వైరస్ సోకిందని ఆందోళన చెందుతారని, కానీ శరీరంలో వైరస్ చైతన్యవంతంగా ఉండదని నిపుణులు వివరిస్తున్నారు.


గణాంకాలు, ముప్పు ఎవరికి ఎక్కువ?

అధ్యయనాల ప్రకారం, చికున్‌గున్యా సోకిన వారిలో దాదాపు 10 నుంచి 15 శాతం మంది ఒక సంవత్సరానికి పైగా దీర్ఘకాలిక కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. కొందరిలో ఈ నొప్పులు 36 నెలల (3 సంవత్సరాల) వరకు కూడా తిరగబెడుతున్నట్లు నివేదికలు ఉన్నాయి. 45 ఏళ్లు పైబడిన వారు, మహిళలు, ఇప్పటికే కీళ్ల వాతం వంటి సమస్యలు ఉన్నవారిలో ఈ ముప్పు ఎక్కువగా ఉంటుంది. వాతావరణ మార్పులు, అధిక శ్రమ, మానసిక ఒత్తిడి లేదా ఇతర ఇన్‌ఫెక్షన్లు సోకినప్పుడు ఈ నొప్పులు మళ్లీ తీవ్రమయ్యే అవకాశం ఉంది.



నిర్వహణ.. చికిత్స

ఈ దీర్ఘకాలిక నొప్పులు తిరగబెట్టినప్పుడు సొంత వైద్యం చేసుకోకుండా తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలి. వైద్యుల పర్యవేక్షణలో నాన్-స్టిరాయిడల్ యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్ వాడాల్సి ఉంటుంది. సమస్య తీవ్రంగా ఉన్నవారికి డిసీజ్-మాడిఫైయింగ్ ఏజెంట్లు వంటి శక్తివంతమైన మందులను సూచిస్తారు. వీటితో పాటు, కీళ్లపై భారం పడని తేలికపాటి వ్యాయామాలు, ఫిజికల్ రిహాబిలిటేషన్, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ జీవనశైలిని అలవర్చుకోవడం చాలా ముఖ్యం. చికున్‌గున్యా నుంచి కోలుకున్న 4 నుంచి 6 వారాల తర్వాత కూడా నొప్పి తగ్గకపోతే, లేదా కీళ్లలో స్పష్టమైన వాపు, ఎరుపు, ఉదయం పూట కీళ్లు ఎక్కువసేపు బిగుసుకుపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే రుమటాలజిస్ట్‌ను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నొప్పులు తిరగబెట్టడం వల్ల రోగి నుంచి ఇతరులకు వ్యాధి సంక్రమించదని, ఇది అంటువ్యాధి కాదని గుర్తుంచుకోవాలి.




# ఆడ్రి హెప్బర్న్ స్టైల్ రిమైండ్.. తారా సుతారియా లుక్ వైరల్!



యశ్ సరసన నటించిన మోస్ట్ అవేటెడ్ మూవీ 'టాక్సిక్' గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న వేళ, బాలీవుడ్ బ్యూటీ తారా సుతారియా తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో సోషల్ మీడియాను ఊపేస్తోంది. క్లాసిక్ గ్రాండ్ పియానో పక్కన నిలబడి ఆకర్షణీయమైన పోజులిచ్చిన ఈ పిక్స్ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. "1950ల కాలంలోనే చిక్కుకుపోయాను (ఎప్పటికీ బయటకు రాను)" అనే డిఫరెంట్ క్యాప్షన్‌తో ఆమె పోస్ట్ చేసిన ఈ రెట్రో పిక్స్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. చాశ్రీంశీ =ఘుం - దేవిశ్రీ ప్రసాద్ వదిలిన బ్లాక్ షీప్ పార్టీ సాంగ్.. ఎలా ఉందంటే.. పాత హాలీవుడ్ శైలిలో కన్నులవిందు: ఈ సరికొత్త ఫోటోషూట్‌లో తారా సుతారియా నలుపు రంగు లేస్ గౌన్‌లో అత్యంత రాయల్ లుక్‌లో దర్శనమిచ్చారు. ఈ రాయల్ అటైర్‌కు తోడు మెడలో ముత్యాల చోకర్, దానికి సరిపోయే ఇయర్ రింగ్స్ ధరించి మరింత ఎలిగెంట్‌గా మెరిసిపోయారు. ఇక ఆమె హెయిర్ స్టైల్, గ్లామరస్ పోజులు అప్పట్లో హాలీవుడ్ లెజెండరీ నటి 'ఆడ్రి హెప్బర్న్' క్రియేట్ చేసిన ఐకానిక్ రెట్రో వైబ్‌ను, ఓల్డ్ హాలీవుడ్ గ్లామర్‌ను గుర్తుచేస్తున్నాయని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. పియానో పక్కన రాయల్ పోజులు: ఫోటోలలో పియానో పక్కన నిలబడి తారా ఇచ్చిన పోజులు వింటేజ్ క్లాస్ లుక్‌కు పర్ఫెక్ట్ ఉదాహరణగా నిలిచాయి. ఇక పాతకాలపు క్లాసిక్ వాతావరణాన్ని తలపించేలా తీర్చిదిద్దిన ఈ పిక్స్, ఆమెలోని రాయల్ ఫ్యాషన్ సెన్స్‌ను ఎలివేట్ చేస్తున్నాయి. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కొద్ది సమయాలోనే లక్షలాది లైక్స్, కామెంట్లతో ఈ ఫోటోలు వైరల్‌గా మారాయి.

'టాక్సిక్' ప్రాజెక్ట్‌తో బిజీ బిజీగా తారా: ఈ ఏడాది అత్యంత భారీ అంచనాలతో రాబోతున్న సినిమాల్లో 'టాక్సిక్' ఒకటి. ఒకవైపు వెండితెరపై భారీ ప్రాజెక్ట్‌లతో అలరించేందుకు సిద్ధమవుతూనే, మరోవైపు తన ఫ్యాషన్ గేమ్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది ఈ భామ. కేవలం నటిగానే కాకుండా, ఇండస్ట్రీలో ఒక ఐకానిక్ ఫ్యాషన్ దివాగా కూడా తారా సుతారియా తన ప్రత్యేక ముద్రను వేస్తోంది. స్టైల్, ఎలిగెన్స్, గ్లామర్ కలబోతగా నిలిచిన తారా సుతారియా లేటెస్ట్ ఫోటోషూట్ నెటిజన్లకు వింటేజ్ పండగను అందిస్తోంది. ఇక 1950ల నాటి హాలీవుడ్ వైబ్‌ను రీక్రియేట్ చేస్తూ ఆమె ఇచ్చిన పోజులు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. నటనలోనే కాక ఫ్యాషన్ విషయంలోనూ తనకు సాటిలేరని తారా సుతారియా ఈ రాయల్ పోర్ట్రెట్లతో మరోసారి నిరూపించారు.



# వేగం పెంచిన 'ధర్మన్'..




## సెకండ్ షెడ్యూల్‌లో అడుగుపెట్టిన రజనీకాంత్

**సూపర్ స్టార్ రజనీకాంత్ 'ధర్మన్' నేడు రెండో షెడ్యూల్ ప్రారంభం**

**కమల్ హాసన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం**

**సెట్స్ పై రజనీ ఉన్న వీడియో క్లిప్ విడుదల చేసిన మేకర్స్**

**అశ్వత్ మరిముత్తు దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మూవీ**

**నేరస్థులను ఎదుర్కొనే డాక్టర్ పాత్రలో కనిపించనున్న రజనీకాంత్**

సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా, దర్శకుడు అశ్వత్ మరిముత్తు తెరకెక్కిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధర్మన్' సినిమా షూటింగ్ వేగం పుంజుకుంది. ఈ చిత్రం రెండో షెడ్యూల్ చిత్రీకరణ నేడు ప్రారంభమైనట్టు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాను సీనియర్ నటుడు కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. షూటింగ్ ప్రారంభంపై చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రత్యేక వీడియో క్లిప్‌ను పంచుకుంది. "ది డెడ్లీ డాక్టర్.. 'ధర్మన్' షెడ్యూల్ 2 మొదలైంది, ఇది ఒక లెజెండరీ" అంటూ పోస్ట్ చేసింది. విడుదల చేసిన వీడియోలో సూపర్ స్టార్ రజనీకాంత్ సెట్స్‌లో ఉండగా, దర్శకుడు అశ్వత్ మరిముత్తు ఆయనతో చర్చిస్తున్న దృశ్యాలు కనిపించాయి. ఈ అప్‌డేట్‌తో అభిమానుల్లో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి సినిమాపై భారీ ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది జూన్‌లో చిత్ర యూనిట్ ఒక మేకింగ్ వీడియోను విడుదల చేసింది. అందులో సినిమా కోసం రజనీకాంత్ లుక్‌ను ఎలా ఫైనల్ చేశారో చూపించారు. దర్శకుడు అశ్వత్ మరిముత్తు సైతం "ఇదే హెయిర్ స్టైల్, ఇదే లుక్" అంటూ రజనీ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. అంతకుముందు "ది ఓజీ స్వాగ్" పేరుతో విడుదలైన మరో వీడియోలో ఫస్ట్ లుక్ కోసం రజనీకాంత్ కాస్ట్యూమ్స్, యాక్సెసరీస్ ఎంపిక చేసే విధానాన్ని, కమల్ హాసన్ కూడా సెట్స్‌కు వచ్చి రజనీతో ముచ్చటించడం వంటి సన్నివేశాలు చూపించారు. ఈ చిత్రంలో రజనీకాంత్ ఒక డాక్టర్‌గా నటిస్తూ, సమాజంలోని నేరస్థులను ఎదుర్కొనే పాత్రలో కనిపించనున్నారు. గతంలో సినిమా టైటిల్ ప్రకటిస్తూ కమల్ హాసన్ "ధర్మమే వెల్లుమ్!" (ధర్మమే గెలుస్తుంది) అని ట్వీట్ చేశారు. విడుదలైన టైటిల్ పోస్టర్‌లో రజనీకాంత్ ఆపరేషన్ థియేటర్‌లో స్కాల్‌పెల్ పట్టుకుని, ఒక రౌడీ షీటర్ శరీరంపై కాలు వేసి నిలబడినట్టుగా కనిపించడం సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రాఫర్‌గా, ప్రదీప్ ఇ. రాఘవ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీతలు అన్బరివ్ స్టంట్స్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ ఈ సినిమాను నిర్మిస్తుండగా, ఎస్. డిస్నీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.






## నాలుగు నెలల ముందుగానే బరిలోకి మహేష్-రాజమౌళి!



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న -వారణాసి-పై ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ బడ్జెట్‌తో, సరికొత్త అడ్వెంచర్ జోనర్‌లో రూపొందుతున్న సినిమాకు సంబంధించి మేకర్స్ వినూత్నమైన ప్రచార వ్యూహానికి తెరతీశారు. సాధారణంగా సినిమా విడుదలకు కొన్ని వారాల ముందు ప్రచారం ప్రారంభించడం టాలీవుడ్‌లో ఆనవాయితీగా కనిపిస్తుంది. కానీ -వారణాసి- విషయంలో మాత్రం ఏకంగా నాలుగు నెలల ముందే ప్రచార పర్వాన్ని ప్రారంభించాలని చిత్రబృందం నిర్ణయించినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌ను వచ్చే ఏడాది ఏకకాలంలో 120 దేశాల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. గ్లోబల్ మార్కెట్‌ను టార్గెట్ చేస్తూ ప్లాన్ చేస్తున్న చిత్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేకమైన క్రేజ్ తీసుకురావడమే ముందస్తు ప్రణాళిక ప్రధాన ఉద్దేశం. హాలీవుడ్ స్థాయి సినిమాలకు దీటుగా ప్రమోషన్స్ నిర్వహించాలని భావిస్తున్న రాజమౌళి అండ్ టీమ్ ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులను థియేటర్ల వైపు ఆకర్షించేందుకు పక్కా ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నారు. ఈ గ్లోబల్ ప్రచార వ్యూహంలో భాగంగా కొన్ని ప్రత్యేక దేశాలను ఎంపిక చేసి అక్కడ స్పెషల్ ప్రమోషనల్ ఈవెంట్లను ప్లాన్ చేస్తున్నారుట. ఆయా దేశాల్లోని ప్రముఖ మీడియా సంస్థలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు , ఇంటర్నేషనల్ బాక్సాఫీస్ ట్రెండ్స్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ క్యాంపెయిన్ సాగనుంది. మహేష్ ఇమేజ్‌ను గ్లోబల్ స్థాయిలో మరింత ఇనుమడింపజేసేలా సినిమాలోని విజువల్స్ ..మేకింగ్ వీడియోలను దశలవారీగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారుట. ఇప్పటికే సినిమా కోసం మహేష్ జర్మనీలోని బ్లాక్ ఫారెస్ట్ ప్రాంతంలో కఠినమైన ట్రెయినింగ్ తీసుకోవడం, చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ వర్క్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగడం వంటి అంశాలు సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చాయి. రాజమౌళి టేకింగ్, విజయేంద్ర ప్రసాద్ కథా బలంతో వస్తున్న చిత్రం ఇండియన్ సినిమా కీర్తిని విశ్వవ్యాప్తం చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. నాలుగు నెలల ముందే ప్రారంభమయ్యే ఈ ప్రచార జోరుతో సినిమాపై హైప్ అంతకంతకూ పెరుగుతుంది. ఇదే నిజమైతే? ఇంత భారీ స్థాయిలో ఒక సినిమాకు గ్లోబల్ మార్కెటింగ్ చేయడం ఇదే మొదటిసారని చెప్పొచ్చు. కేవలం దేశీయ మార్కెట్ మాత్రమే కాకుండా ఓవర్సీస్ లోనూ భారీ కలెక్షన్లను రాబట్టడమే లక్ష్యంగా ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. సినిమా విడుదలకు ముందే ప్రేక్షకులలో పండుగ వాతావరణాన్ని సృష్టించడమే కాకుండా సినిమా కథా ప్రపంచంలోకి ప్రేక్షకులను మానసికంగా కనెక్ట్ చేసేందుకు సుదీర్ఘ ప్రచార ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఈ అనుకోని విరామంతో భయంగా ఉంది

**: రష్మిక మందన్న**

**తుంటి ఎముక గాయంతో విశ్రాంతి తీసుకుంటున్న నటి రష్మిక**

**ఒకప్పుడు ఆగకుండా పనిచేయడం ఇష్టం, ఇప్పుడు ఆ ఆలోచనే భయమేస్తోందన్న నటి**

**గాయం వల్ల వచ్చిన విరామం తన ఆలోచనా విధానాన్ని మార్చిందని వెల్లడి**

**ప్రస్తుతం కుటుంబం, పెంపుడు కుక్కతో సమయం గడుపుతున్నట్టు పోస్ట్**

**'మైసా' సినిమా షూటింగ్‌లో రష్మికకు గాయం**





ప్రముఖ నటి రష్మిక మందన్న ఇటీవల తుంటి గాయానికి గురై ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ ఊహించని విరామం వృత్తిపరమైన పని, వ్యక్తిగత జీవితంపై తన దృక్పథాన్ని ఎలా మార్చిందో ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఒకప్పుడు విరామం లేకుండా నిరంతరం పనిచేయడాన్ని ఇష్టపడిన తనకు, ప్రస్తుతం ఆ ఆలోచనే ఆందోళన కలిగిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రష్మిక ఒక ఆసక్తికర పోస్ట్‌ను పంచుకున్నారు. "క్షణం తీరిక లేకుండా ని ం ం త ం ం ం పనిచేస్తున్నప్పుడు, అకస్మాత్తుగా వేగాన్ని తగ్గించడం భయంగా అనిపిస్తుంది. కానీ, అనుకోని పరిస్థితుల వల్ల నెమ్మదించాల్సి వచ్చినప్పుడు, గతంలో చేసిన ఆ తీవ్రమైన శ్రమ (హస్లింగ్) ఇప్పుడు భయాన్ని కలిగిస్తోంది. బహుశా ఇదే జీవితం కావచ్చు" అని రష్మిక రాసుకొచ్చారు. తన కుటుంబ సభ్యులతో గడుపుతున్న కొన్ని ఫోటోలను కూడా ఆమె షేర్ చేశారు. తాను ప్రస్తుతం ప్రేమ, సానుకూలత, ప్రార్థనల మధ్య ఉన్నానని చెబుతూ, అభిమానుల ఆదరాభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. తన ఆరోగ్య పరిస్థితి గురించి కొద్ది రోజుల క్రితమే స్పందించిన రష్మిక, ప్రస్తుతం తగినంత విశ్రాంతి తీసుకోవడం, పుస్తకాలు చదవడం, పజిల్స్ ఆడటం, తన పెంపుడు కుక్క 'ఆరా'తో సమయం గడపడమే తన దినచర్యగా మారిందని తెలిపారు. అలారం అవసరం లేకుండా నిద్రలేవడం తన శరీరానికి ఎంతో మేలు చేస్తోందని, అప్పుడప్పుడు పని వేగాన్ని తగ్గించడం అంత చెడ్డదేమీ కాదని తాను గ్రహించినట్టు ఆమె పేర్కొన్నారు. 'పుష్ప', 'యానిమల్' చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రష్మిక, తన తదుపరి చిత్రం 'మైసా' షూటింగ్ సమయంలో గాయపడ్డారు.






## సినిమా రంగంలో అతి పెద్ద వయసు

## 'జెన్ జీ' నేనే: కమల్ హాసన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**సినిమా రంగంలో 67 ఏళ్లు పూర్తి చేసుకున్న కమల్ హాసన్**

**ఈ ప్రయాణంలో నేర్చుకుంది కేవలం 20 ఏళ్లేనని వ్యాఖ్య**

**సినిమాలో తానే అత్యంత వయసున్న జెన్ గ్ అని పోస్ట్**

**సినీ చరిత్రలో సగానికి పైగా తన ప్రస్థానం కొనసాగిందని వెల్లడి**

**తన సినీ ప్రయాణంపై సోషల్ మీడియాలో ఆసక్తికర విశ్లేషణ**



విలక్షణ నటుడు కమల్ హాసన్ సినీ రంగ ప్రవేశం చేసి 67 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సుదీర్ఘ ప్రయాణంపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. దశాబ్దాల అనుభవం ఉన్నప్పటికీ, మారుతున్న చిత్ర పరిశ్రమకు అనుగుణంగా నిరంతరం నేర్చుకుంటూనే ఉంటానని చెబుతూ.. తనను తాను సినిమా రంగంలోని "అత్యంత పెద్ద వయసు జెన్ గ్" గా అభివర్ణించుకున్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా కమల్ హాసన్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. "నా 67 ఏళ్ల సినీ ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఈ 67 ఏళ్లలో నేను నిజంగా నేర్చుకున్నది కేవలం 20 సంవత్సరాలే అని భావిస్తున్నాను. మిగిలిన సమయం మురుగునీటి ప్రవాహంలో కొట్టుకుపోవడమే. కళాకారులు, ప్రేక్షకులు అందరం కలిసికట్టుగా సినిమా అనే సముద్రంలో కలిసేందుకు ప్రవహిస్తున్నాం. అదొక గొప్ప ఆశ" అని తనదైన తాత్విక ధోరణిలో పేర్కొన్నారు. అంతేకాదు, సినిమా చరిత్రను కూడా ఆయన గుర్తుచేశారు. "1895 డిసెంబర్‌లో లూమియర్ బ్రదర్స్ తొలిసారిగా చిత్రాన్ని ప్రదర్శించారు. అప్పటి నుంచి సినిమా పరిశ్రమకు సుమారు 130 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ మొత్తం సినీ చరిత్రలో సగానికి పైగా, అంటే 67 ఏళ్లుగా నేను ఈ రంగంలోనే ఉన్నానని నా బృందం గుర్తు చేసింది. ఇది నమ్మశక్యం కాని ఆలోచన. అయినా నేను నేర్చుకున్నది 20 ఏళ్లే" అని ఆయన తన పోస్టులో వివరించారు.

కమల్ హాసన్ కేవలం ఆరేళ్ల వయసులో "కళత్తూర్ కన్నమ్మ" చిత్రంతో బాలనటుడిగా వెండితెర అరంగేట్రం చేశారు. తొలి చిత్రానికే రాష్ట్రపతి స్వర్ణ పతకాన్ని గెలుచుకుని చరిత్ర సృష్టించారు. అప్పటి నుంచి నేటి వరకు తమిళ, తెలుగు, మలయాళ, హిందీ, కన్నడ, బెంగాలీ భాషల్లో 230కి పైగా చిత్రాల్లో నటించి భారతీయ సినిమా గర్వించదగ్గ నటులలో ఒకరిగా నిలిచారు. 67 ఏళ్ల తర్వాత కూడా నేర్చుకోవాలనే తన తపనను ఈ పోస్ట్ ద్వారా ఆయన చాటుకున్నారు.



## నన్ను ఆమెతో పోల్చడం బాధ్యతను పెంచింది




కంటెంట్ ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న నటి కామాక్షి భాస్కర్ల. 'పొలిమేర' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఆమె, తాజాగా 'అగధ' అనే మరో ఆసక్తికరమైన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రముఖ దర్శకుడు ఎం.ఎస్. రాజు తెరకెక్కించిన ఈ చిత్రం రేపు (ఆగస్ట్ 14) విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కామాక్షి మీడియాతో ముచ్చటించి సినిమా విశేషాలను, తన వ్యక్తిగత ప్రయాణాన్ని పంచుకున్నారు. ఈ సినిమాలోని 'మహాదేవి' పాత్ర కోసం తాను బౌద్ధ మతానికి సంబంధించిన పుస్తకాలు చదవడమే కాకుండా, బ్లాక్ మ్యాజిక్ గురించి కూడా తెలుసుకున్నానని ఆమె చెప్పిన విషయాలు ఆసక్తికరంగా మారాయి. మహాదేవి పాత్ర కోసం సిద్ధమవ్వడం ఒక పెద్ద సవాల్ అని కామాక్షి తెలిపారు. "ఆ పాత్ర కోసం నేను కామాక్షిని పూర్తిగా పక్కన పెట్టాల్సి వచ్చింది. నా సొంత వ్యక్తిత్వాన్ని, సిద్ధాంతాలను వదిలి ఆ పాత్రలోకి మారడానికి కాస్త ఇబ్బంది పడ్డాను. ప్రతి ముద్ర, ఆ పాత్ర నడవడిక గురించి లోతుగా అర్థం చేసుకుని నటించాను. సినిమాలో ఎక్కడా కామాక్షి కనిపించకూడదని జాగ్రత్త పడ్డాను" అని ఆమె వివరించారు. తన అభిమాన దర్శకుడు ఎం.ఎస్. రాజు నుంచి ఫోన్ రావడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, ఆయన తీసిన 'మనసంతా నువ్వే' తన ఆల్ టైం ఫేవరేట్ అని తెలిపారు. సీనియర్ నిర్మాత శ్యాం ప్రసాద్ రెడ్డి తనను అనుష్కతో పోల్చడంపై స్పందిస్తూ, "అంత పెద్ద నిర్మాత అలా అనడం ఆనందంగా ఉంది. ఆయన అనుష్క గారితో పోల్చడం నా బాధ్యతను మరింత పెంచింది" అని నవ్వుతూ చెప్పారు. తన తొమ్మిదేళ్ల సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ కామాక్షి భావోద్వేగానికి గురయ్యారు. "మగవాళ్లు చేస్తే మేల్ సెంట్రిక్ అనరు, కానీ మహిళలు చేస్తే ఫిమేల్ సెంట్రిక్ అంటారు. నేను సినిమాల కోసం ఎంతో కష్టపడ్డాను. ఇప్పటికీ నాకు కారు లేదు, బైక్ మీదే వస్తాను. ప్రొడక్షన్ వాళ్లు ఇచ్చే వాహనం కూడా నాకు కొత్తగా అనిపిస్తుంది. మాది మధ్యతరగతి కుటుంబం కావడంతో కారు మాకు పెద్ద విషయం" అని ఆమె తన సాధారణ జీవనశైలి గురించి పంచుకున్నారు. తన కెరీర్‌లో ఎదురైన కొన్ని చేదు అనుభవాలను కూడా ఆమె గుర్తుచేసుకున్నారు. "'సత్యం రాజేష్ పక్కన చేసిందా? అయితే వద్దు' అని నా ముందే చాలా మంది అన్నారు. ఎవరి పక్కన నటిస్తున్నామనేది చూడటం చాలా తప్పు" అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్లామర్ పాత్రల కన్నా మన ఇంట్లోని మహిళలను ప్రతిబింబించే సాధారణ పాత్రలు చేయడానికే తాను ఇష్టపడతానని స్పష్టం చేశారు. "ఓ తెలుగమ్మాయిగా మన తెలుగు అమ్మాయిల పాత్రల్ని నేను తెరపై చూపించకపోతే ఇంకెవరు చేస్తారు" అని ఆమె ప్రశ్నించారు. కేవలం థ్రిల్లర్ చిత్రాలకే పరిమితం కాకుండా, త్వరలో ఓ ప్రేమకథా చిత్రంలో కూడా నటించనున్నట్లు వెల్లడించారు. నటనపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేందుకు డాక్టర్ వృత్తికి తాత్కాలికంగా విరామం ఇచ్చానని, భవిష్యత్తులో దర్శకత్వం చేయాలనే ఆలోచన కూడా ఉందని తెలిపారు. "'అగధ' చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్ముతున్నాను. ముఖ్యంగా ఎం.ఎస్. రాజు గారి కంబ్యాక్ కోసం అయినా ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను" అని కామాక్షి తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.




# దేశ విభజన గాయాలు.. మరువలేని మహా విషాదాలు!

**దేశ విభజన సమయంలో జరిగిన అతిపెద్ద మానవ విషాదాల్లో కొన్నింటికి గుర్తుగా స్మారక దినం**

**షేఖ్‌పురాలో 10,000 మందిని చంపి, మహిళలను అపహరించిన వైనం**

**ముజఫరాబాద్‌లో వెయ్యి మందికి పైగా హిందూ, సిక్కు పురుషులను కాల్చి చంపిన నరమేధం**

**థోహా ఖల్సాలో మానం కాపాడుకునేందుకు బావిలోకి దూకి 90 మంది మహిళల ఆత్మార్పణం**

**గతాన్ని మరువకుండా బాధితులను స్మరించుకోవడమే ఈ దినం ఉద్దేశం**

1947లో జరిగిన భారత విభజన ఆధునిక చరిత్రలోనే ఒక మహా విషాదం. ఈ ఘోరకలిలో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోగా, కోట్లాది మంది నిరాశ్రయులయ్యారు. ఇళ్లు, కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి. దోపిడీలు, బలవంతపు మతమార్పిడులు, వర్ణనాతీతమైన హింసకు లెక్కేలేదు. 'విభజన భయానక స్మారక దినం' సందర్భంగా చరిత్ర పుటల్లో మరుగునపడిన కొన్ని అత్యంత దారుణమైన సంఘటనలను గుర్తుచేసుకోవడం అవసరం. ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో (ప్రస్తుత పాకిస్థాన్) జరిగిన మారణకాండలకు సంబంధించిన ప్రత్యక్ష సాక్షుల కథనాలు మనల్ని కలచివేస్తాయి.

షేఖ్‌పురా నరమేధం

విభజనకు ముందు షేఖ్‌పురాలో ఎలాంటి మత ఘర్షణలు జరగలేదని, అది ముస్లిమేతరులకు బలమైన కోటగా ఉండేదని నాటి న్యాయవాది రామ్ నాథ్ తన కథనంలో పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో 68% ముస్లింలు, 20% సిక్కులు, 12% హిందువులు ఉండేవారు. 1947 ఆగస్టు 15న ముస్లిమేతరుల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పిస్తామని అక్కడి ముస్లిం అధికారులు హామీ ఇచ్చారు. కానీ, విభజన తర్వాత ముస్లిమేతర అధికారులను తొలగించడంతో పరిస్థితి మారిపోయింది.

ఆగస్టు 24 సాయంత్రం కర్ఫ్యూ విధించి, ముస్లిం సైనికులు ఒక ఇంటికి నిప్పుపెట్టారని రామ్ నాథ్ తెలిపారు. ఆ మరుసటి రోజు నుంచి హింస ఒక ప్రణాళిక ప్రకారం జరిగిందని ఆయన వివరించారు. సైనిక సిబ్బంది ఇళ్లలోకి చొరబడి ప్రజలను చంపుతుండగా, మరో బృందం దోపిడీలకు, దహనాలకు పాల్పడింది.



న్యూ ఇహతాస్ అనే ప్రాంతంలో హిందూ, సిక్కు కుటుంబాలను ఒకచోట చేర్చి, పురుషుల నుంచి మహిళలను వేరు చేశారు. యువతులను వారి కుటుంబ సభ్యుల ముందే వేధించారు. ఎదురుతిరిగిన ఒక యువకుడితో పాటు అక్కడున్న పురుషులందరినీ కాల్చి చంపారని ఆయన తన కథనంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఒక సిక్కు రైస్ ఫ్యాక్టరీలో జరిగిన మారణహోమం అత్యంత దారుణమని, అక్కడ పురుషులను వేరు చేసి కాల్చి చంపారని తెలిపారు. ఆగస్టు 26 నాటికి సుమారు 10,000 మంది పురుషులను చంపి, ట్రక్కుల కొద్దీ యువతులను అపహరించుకుపోయారని ఆయన పేర్కొన్నారు.

ముజఫరాబాద్ మారణకాండ

1947 అక్టోబర్‌లో పఠాన్ దుండగులు తమ గ్రామంపై దాడి చేశారని ముజఫరాబాద్‌కు చెందిన ఖజాన్ సింగ్ తన సాక్ష్యంలో తెలిపారు. ఈ దాడిలో 20 మంది చనిపోగా, మిగిలిన వారు ప్రాణభయంతో పారిపోయారు. అలా పారిపోతున్న హిందూ, సిక్కు కుటుంబాలను దుండగులు చుట్టుముట్టి డోమెల్ అనే ప్రాంతానికి తరలించారు.

అక్కడ పురుషులను, మహిళలు-పిల్లలను వేరు చేసి, పురుషులందరినీ వరుసలో నిలబెట్టి కాల్చి చంపారని ఖజాన్ సింగ్ వివరించారు. వారి మృతదేహాలను నదిలో పడేశారని, ఆ రోజు వెయ్యి మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని అంచనా వేశారు. పిల్లలను కూడా వదలకుండా చంపేశారని ఆయన కన్నీటిపర్యంతమయ్యారు. తనను బంధించి బలవంతంగా ఇస్లాంలోకి మార్చారని, తర్వాత పాకిస్థాన్ సైనికుల సహాయంతో తప్పించుకున్నానని ఆయన తెలిపారు.

థోహా ఖల్సా విషాదం

రావల్పిండి జిల్లాలోని థోహా ఖల్సా గ్రామంలో జరిగిన విషాదం అత్యంత హృదయవిదారకమైనది. ఒక పెద్ద సాయుధ గుంపు గ్రామాన్ని చుట్టుముట్టడంతో గ్రామస్థులు ప్రతిఘటించారు. చర్చల తర్వాత రూ.10,000 ఇస్తే వదిలేస్తామని దుండగులు చెప్పడంతో గ్రామస్థులు ఆ మొత్తం చెల్లించారు.

కానీ, మరుసటి రోజు దుండగులు మళ్లీ వచ్చి దాడి చేసి 40 మంది గ్రామ రక్షకులను చంపేశారు. ఇక తమను తాము రక్షించుకోలేమని, శత్రువుల చేతిలో చిక్కితే తమ మానం దక్కదని భావించిన ఆ గ్రామ మహిళలు అత్యంత కఠినమైన నిర్ణయం తీసుకున్నారు. సుమారు 90 మంది మహిళలు తమను తాము కాపాడుకోవడానికి అక్కడున్న ఒక బావిలోకి దూకి ఆత్మార్పణం చేసుకున్నారు. వారిలో కేవలం ముగ్గురు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు.

విభజన కేవలం భౌగోళిక మార్పు కాదు, అది తరతరాలుగా కలిసి బతుకుతున్న లక్షలాది మంది జీవితాలను ఛిద్రం చేసిన పెను విషాదం. ఈ దినం ఉద్దేశం విద్వేషం పెంచడం కాదు, బాధితులను స్మరించుకోవడం, వారి కథలను సజీవంగా ఉంచడం, చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవడం. గతాన్ని నిజాయతీగా గుర్తుంచుకోవాలి. గతాన్ని మరచిన వారు అలాంటి తప్పులను పునరావృతం చేసే ప్రమాదం ఉంది.




# సైన్యం కన్నా రైల్వేలపైనే కన్ను..
# ఐఎస్ఐ వ్యూహం మార్చిందా?

**భారత రైల్వే నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని ఐఎస్ఐ భారీ కుట్ర**

**దాడులే కాకుండా, తప్పుడు సమాచారంతో భయాందోళనలు సృష్టించే పన్నాగం**

**సైనిక స్థావరాల కంటే ఎక్కువగా రైల్వేలపై సమాచారం సేకరణ**

**స్వాతంత్ర్య దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకుని ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో దాడులకు ఆస్కారం**

**రూ.3,000 వంటి స్వల్ప మొత్తానికే ఏజెంట్ల నియామకం**

**భారత రైల్వే స్టేషన్లలో నిఘా**



దేశానికి జీవనాడి అయిన భారతీయ రైల్వే వ్యవస్థపై పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ (ఐఎస్ఐ) భారీ కుట్రకు తెరలేపినట్లు భారత నిఘా వర్గాలు సంచలన విషయాలు వెల్లడించాయి. రైల్వేలు ఇటీవల కాలంలో ఉగ్రవాదుల ప్రధాన లక్ష్యంగా మారాయని, దేశవ్యాప్తంగా భయాందోళనలు సృష్టించేందుకు ఐఎస్ఐ ఒక పక్కా వ్యూహంతో ముందుకెళుతోందని ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) తన నివేదికలో హెచ్చరించింది. స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ఈ హెచ్చరికలు తీవ్ర ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఐబీ అధికారుల ప్రకారం.. ఐఎస్ఐ తన గూఢచర్య కార్యకలాపాలను ప్రధానంగా భారత సైన్యం, రైల్వేలపైనే కేంద్రీకరించింది. అయితే, ఇటీవలి కాలంలో ఈ వ్యూహంలో స్పష్టమైన మార్పు కనబడుతోంది. సైనిక స్థావరాలపై సమాచారం సేకరణ దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగా ఉండగా, రైల్వేలపై మాత్రం తక్షణ దాడులు చేయాలనే ఉద్దేశంతో సమాచారాన్ని సేకరిస్తున్నారు. దేశ రవాణా వ్యవస్థకు రైల్వేలు వెన్నెముక అని, వాటిని దెబ్బతీస్తే ప్రజల్లో తీవ్ర భయాందోళనలు సృష్టించవచ్చని ఐఎస్ఐ భావిస్తోంది. ఈ కుట్రలో భాగంగా ఐఎస్ఐ రెండు రకాల వ్యూహాలను అమలు చేస్తోంది. ఒకటి, రైల్వే స్టేషన్లు, ట్రాక్‌లపై నేరుగా దాడులు చేయడం. రెండోది, ప్రజలను మానసికంగా దెబ్బతీసేందుకు 'మైండ్ గేమ్స్' ఆడటం. ఇందుకోసం ప్రత్యేకంగా కొందరిని నియమించుకుని, రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో బాంబు బెదిరింపుల వంటి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయిస్తున్నారు. ఇలాంటి పుకార్లతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగి, ఎలాంటి దాడి లేకుండానే భారీ ప్రాణనష్టం కలిగించవచ్చని అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ కుట్ర కోసం గత ఏడాది కాలంగా ఐఎస్ఐ నిఘాను పది రెట్లు పెంచింది. కేవలం రూ.3,000 వంటి స్వల్ప మొత్తానికే కొందరు యువకులను ఏజెంట్లుగా నియమించుకుని, వారి ద్వారా రైల్వే స్టేషన్లలోని కీలక ప్రదేశాలను ఫొటోలు తీయించడం, భద్రతా ఏర్పాట్లను అంచనా వేయించడం వంటివి చేస్తోంది. మరింత పక్కాగా సమాచారం కోసం కొన్ని రైల్వే స్టేషన్లలో సోలార్ పవర్ ఆధారిత సీసీటీవీ కెమెరాలను కూడా రహస్యంగా ఏర్పాటు చేయించినట్లు దర్యాప్తులో తేలింది. ఒక్కో కెమెరా అమర్చినందుకు రూ.5,000 నుంచి రూ.10,000 వరకు చెల్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ దాడులకు ఇస్లామిస్ట్ గ్రూపులతో పాటు పంజాబ్, హర్యానాల్లో రైల్వేలను లక్ష్యం చేసుకునేందుకు 'బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్' (బీకేఐ) వంటి సంస్థలను కూడా ఐఎస్ఐ వాడుకుంటోందని తెలిసింది. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సమయంలో భద్రతా బలగాలు ఢిల్లీపై ఎక్కువగా దృష్టి సారిస్తాయని, ఇదే అదనుగా రైల్వే వ్యవస్థపై దాడికి ఉగ్రమూకలు ప్రయత్నించవచ్చని ఐబీ హెచ్చరించింది. దీంతో ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లోని రైల్వే స్టేషన్లలో హై అలర్ట్ ప్రకటించి భద్రతను కట్టుదిట్టం చేశారు.




## వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహాలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు



అల్వాల్(అరుణ ప్రభ): వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని అల్వాల్ పట్టణంలోని భారతి నగర్ మహాలక్ష్మి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులతో కలిసి వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



అల్వాల్(అరుణ ప్రభ): వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో వ్రతంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, వరలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అందరూ బాగుండాలి.. అందులో మనం ఉండాలి అనే ఆకాంక్షతో ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రార్థించారు.

CORPORATE OFFICE:SNEHALA MEDIA PUBLICATIONS LLP, PLOT NO. 267,HUDA SAI NAGAR COLONY, BESIDE COMMUNITY HALL, VANASTHALIPURAM, RR DIST, HYDERABAD 500070.TG. CELL. 9348313999/8885727777.

Edited, Printed, Published & Owned By GURRAM PAPI REDDY,# H.No.4-57, Thorrur Village, Abdullapurmet Mandal, Turkayamal Municipality, Ranga reddy District.501511. Telangana. Printedat:GARUDA PRINT- ERS,# H.No.2-86/1, PlotNo.23-SP, SyNo.417, Sagar Highway, Rangannaguda Village, Abdullapurmet Mandal, Turkayamjal Municipality, Ranga reddy District.501510.Telangana.Published at: # H.No.4-57, Thorrur Village,Abdullapurmet Mandal, TurkayamalMunicipality, Ranga reddy District. 501511. Telangana...www.arunaprabha.com..email.arunaprabhadaily@gmail.com, RNI NO. TELTEL/2023/89778, Cell No. 9700127889